# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## బైబిల్ అవలోకనం

విషయ సూచిక

మీకు బోధించడంలో సహాయపడే విషయాలు ................................................................. i

బోధించడంలో సహాయపడే విషయాలు .................................................................1

పాత నిబంధన పుస్తకాల పరిచయం ..................................................................... 2

సృష్టి ................................................................. 5

దేశం ................................................................. 10

ఆక్రమన ................................................................. 17

రాజులు ................................................................. 22

చెర ................................................................. 27

తిరిగి రాక ................................................................. 32

కొత్త నిబంధన పుస్తకాల పరిచయం ..................................... 36

యేసు ప్రభువు యొక్క ప్రారంభ సంవత్సరాలు .................................. 40

యేసు ప్రభువు సేవ పరిచర్య ................................................................. 45

యేసు ప్రభువు విజయోత్సాహ ప్రవేశం ........................................................... 51

సంఘం ........................................................... 58

సువార్త వ్యాపకం ........................................................... 63

ప్రస్తుత & రాబోవు సంఘటనలు ............................................. 69

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## బైబిల్ అవలోకనం

### మీకు బోధించడంలో సహాయపడే విషయాలు

1. కొన్ని విషయాలు రచయిత వ్యక్తిగత నేపథ్యాన్ని తెలియజేస్తాయి. అనుసరించడానికి తేలికగా ఉండటానికి వీడియోలతో పాటు వీటిని స్క్రిప్ట్‌లోను వ్రాసాము. మీ స్వంత వ్యక్తిగత కథనాలు లేదా వ్యాఖ్యలు వర్తిస్తాయి అన్నప్పుడు సంకోచించక ఉపయోగించుకొనుడి.

2. **బండ అక్షరాలు** మీ కోసం చర్య పదాలు. ఉదాహరణకు, బండ అక్షరాలు "**ప్రార్థన**" అని వుంటే అది ప్రార్థించమని మీకు సంకేతం ఇచ్చింట్లు అర్థంచేసుకోవాలి. బండ అక్షరాలు "**స్లయిడ్**" అని చెబితే, అది PowerPoint స్లయిడ్ చెయ్యమని సంకేతం ఇచ్చింట్లు అర్థంచేసుకోవాలి.

3. ఆకుపచ్చ రంగు హైలైట్ చేయబడిన వాక్యాలు మరియు పదాలు పాల్గొనేవారి గైడ్‌లో చేర్చబడిన భాగాలను సూచిస్తాయి.

4. అండర్‌లైన్ చేయబడిన, ఆకుపచ్చని హైలైట్ చేసిన పదాలు ఖాళీలను పూరించడానికి సమాధానాలు.

5. అవలోకనం స్క్రిప్టులోని ఆకుపచ్చ వాక్యాలను ఉన్న విధంగానే చదవండి, తద్వారా పాల్గొనేవారు ఖాళీలను పూరించగలరు. ఈ ప్రధాన వాక్యాలు కథాంశాన్ని ఒకదానితో ఒకటి కలపడానికి సహాయపడతాయి..

6. సువార్తను అనుసందానించు పాయింట్లు నీలం రంగులో హైలైట్ చేయబడ్డాయి. ఆదికాండము నుండి ప్రకటన వరకు బైబిలు అంతటా యేసు ఎలా ముందుగా సూచించబడ్డాడు, ప్రవచించబడ్డాడు, ప్రతిబింబించబడ్డాడు మరియు ధృవీకరించబడ్డాడు అని చూపించడానికి ఇవి ముఖ్యమైన అనుసందనాలు. ప్రతి సువార్త అనుసందాన విభాగాన్ని సంగ్రహించడానికి ఒక కీలక పదం లేదా పదబంధాన్ని జోడించాము. కీలక పదం మరియు బైబిలు రేఫెరెన్సులు పార్టిసిపెంట్ గైడ్‌లో పాల్గొనేవారి గైడ్‌లో ఇవ్వబడినాయి, మీరు ఈ అంశాలను క్లుప్తంగా తెలుసుకోవాలి.

7. మీ స్వంతంగా అనేక సువార్త అనుసందానాలను కనుగొంటారనే ఆశతో ప్రతి విభాగంలో మీ కోసం కనీసం ఒక సువార్త అనుసందానం ఇవ్వబడింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## బైబిల్ అవలోకనం

### ఇక ప్రారంభించుదము

స్వాగతం, బైబిల్ యొక్క అవలోకనం ద్వారా మీరు ఈ అద్భుతమైన ప్రయాణంలో మాతో చేరుతున్నందుకు నేను చాలా సంతోషిస్తున్నాను. రాబోయే 6 వారాలలో మనం దేవుని యొక్క చక్కని కథ మరియు మనపట్ల ఆయనకున్న గొప్ప ప్రేమ గురించి నేర్చుకుంటాము మరియు మంచిగా అవగాహనం చేసికొంటాము.

బైబిల్‌తో మీ అనుభవం ఏమిటో నాకు తెలియదు, కానీ నేను బైబిల్లోని అనేక వ్యక్తిగత కథలను తెలుసుకుంటూ పెరిగాను. ఉదాహరణకు, నాకు దావీదు మరియు గోలియాతు మరియు యోనా, తిమింగలం కథలు ఒకొక్కటిగా తెలుసు, కానీ ఈ కథల సారాంశం బైబిలు అంతటి వెలుగులో ఎలా చూడలో అర్థమైయేదికాదు. ఈ కథ ద్వారా నేను దేవుణ్ణి ఎక్కువుగా ఎలా తెలుసుకోవలో అర్థమైయేదికాదు?

బైబిల్ కథలు నాకు ఉతికి కుప్పలా పోసిన బట్టలుగా అనిపించాయి. శుభ్రంగా వున్నాయి కానీ గజిబిజిగా పడి ఉన్నాయి, మీరు వెతుకుతున్న దాన్ని కనుగొనడం కష్టం. ఉతికిన బట్టలు క్రమ పద్ధతిలో వేలాడదీయాలి, తద్వారా మీరు వెతుకుతున్న దాన్ని స్పష్టంగా చూడవచ్చు. ఉతికిన బట్టలు క్రమ పద్ధతి పెట్టడం అవసరమైనట్లే, బైబిల్ పుస్తకాలు అర్థం చేసుకోవడానికి క్రమ పద్ధతిలో పెట్టుట అవసరం.

బైబిల్ అవలోకనాన్ని నేర్చుకోవడం ద్వారా నాకు అవసరమైన బైబిలు ఫ్రేమ్ వర్కు తెలిసింది. ఇప్పుడు బైబిల్ కథలోని ప్రధాన అంశాలను వేలాడదీయడానికి క్లిప్పు వున్న మంచి పొడవాటి తాడు కలిగి ఉన్నట్లు అనిపించింది. ఈ ఫ్రేమ్ వర్కు నన్ను సరైన క్రమంలో ప్రధాన విషయాలు, వ్యక్తులు మరియు కథనాలతో తెలిసికోనేటట్లు చేసింది, అవసరమైనప్పుడు నేను సులభంగా తిరిగి చూడగలను ఇంక వివరాలను జోడించగలను. ఆదికాండము నుండి ప్రకటన వరకు దేవుని యొక్క ఈ చక్కని, కొనసాగే కథను పూర్తిగా కొత్త వెలుగులో చూడటం ప్రారంభించాను.

బైబిల్ కథాంశం మొత్తం నేర్చుకోవడం చాలా కష్టమని నాకు తెలుసు.

కానీ, మనము ఈ ప్రయాణాన్ని ఒక అడుగులో అడుగు వేస్తూ కలిసి ప్రారంభించబోతున్నాము. కష్టం అనిపించినపుడు, మనము కొద్దిగా నెమ్మదిగా వెలదాము. మరియు మనం కలిసి ఏమి చేయాలని దేవుడు సెలవిచ్చాడో వాటిని తిరిగి చూడగలం.

మనము బైబిలు అంతటిని ఒక చిన్న పరిచయంతో బైబిల్ అవలోకనాన్ని ప్రారంభించబోతున్నాము. మనము మూడు వారాల పాటు పాత నిబంధన యొక్క కథాంశంను తెలుసుకుందాము, ఆ తర్వాత మూడు వారాలు కొత్త నిబంధన కథాంశను తెలుసుకుందాము. (ఈ షెడ్యూల్ మారవచ్చు)

## పాత నిబంధన పుస్తకాల పరిచయం

మనం దేవునితో మరియు ఆయన వాక్యంలో సమయాన్ని వెచ్చిస్తున్నప్పుడు, బైబిల్ ద్వారా దేవుణ్ణి ఎలా  అర్థంచేసుకోవాలో తెలుసుకునే విధానాన్ని పరిశుద్ధాత్ముడు మారుస్తాడని నేను పూర్తిగా నమ్ముతున్నాను.

కలిసి మన సమయం కోసం ప్రార్థిద్దాం.

మనం ఏమి నేర్చుకుంటున్నామో అర్థం చేసుకోవడంలో పరిశుద్ధాత్మ యొక్క సహాయం కొరకు **ప్రార్థించండి**. ఉదాహరణకి: “యేసు ప్రభువా, మీ లేఖనాలను అర్థం చేసుకోవడానికి మా హృదయాలను మరియు మనస్సులను తెరువుము. ఆదరణకర్త, అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయునని” యోహాను 14:26లో మీరు మాకు వాగ్దానం చేసినట్లుగా, మాకు సహాయం చేయుము.

### పాత నిబంధన పుస్తకాల పరిచయం కోసం స్క్రిప్టు

మీ పుస్తక పరిచయ బాగం తెరిస్తే మనం ప్రారంభించుకొందాము. ఈ విభాగం మిగతా వాటి కంటే కొంచెం పొడవు, ఇక్కడ దాటివేయకూడని గొప్ప విషయాలు వున్నాయి, కాబట్టి దయచేసి నాతో సహకారించండి.

నేను ఒక దృక్కోణం నుండి బోధిస్తాను:

**స్లయిడ్:** బైబిల్ దేవునిచే దైవావేశమువలన కలిగినది ప్రతిలేఖనము ప్రేరేపించబడింది. (ఇది దేవుడు ఊపిరి, ఆత్మ దానిని జీవింపజేస్తాడు) (2 తిమో 3:16)

**స్లయిడ్:** బైబిల్లో తప్పులు లేవు.

**స్లయిడ్:** బైబిల్ దైవాధికారాన్ని కలిగి ఉంది. (ఇది శక్తిగలది మరియు దేవుని గురించి మరియు జీవితం గురించి మనం అర్థం చేసుకోవలసిన ప్రతిదానికి బైబిలు బోధనలు సరిపోతాయి.) ఇప్పుడు, బైబిల్ గురించి కొన్ని వాస్తవాలు:

**స్లయిడ్:** బైబిల్ 1500 సంవత్సరాల కాల వ్యవదిలో వ్రాయబడింది.

స్లయిడ్: 40 మంది విభిన్న రచయితలచే వ్రాయబడింది.

**స్లయిడ్:** మూడు భాషలలో వ్రాయబడింది: పాత నిబంధన అరామిక్ మరియు హీబ్రూ భాషలలో వ్రాయబడింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## పాత నిబంధన పుస్తకాల పరిచయం

కొత్త నిబంధన గ్రీకు భాషలో వ్రాయబడింది.

**స్లయిడ్:** ఇది ఆసియా, ఆఫ్రికా మరియు యూరప్ అనే మూడు విభిన్న ఖండాలలో వ్రాయబడింది.

బైబిల్ రచయితలు విభిన్న వృత్తులను కలిగివారు మత్స్యకారులు, గొర్రెల కాపరులు, రాజులు.

కొంతమంది రచయితలు ఆపదలో జైలులో నుండి రాశారు, మరికొందరు సమాదనంగా రాజు కోట నుండి రాశారు.

స్లయిడ్: స్లయిడ్: ఇన్ని వైవిధ్యాలలో, బైబిలు ప్రారంభం కలిగి, మధ్యంతము కలిగి మరియు ముగింపు కలిగిన ఒక కథ. ఇది ఒక పుస్తకం, దీని రచయిత దేవుడే సూచిస్తుంది. దేవుడు తాను కోరుకున్న దానిని సరిగ్గా రాయడానికి మానవ రచయితలను ప్రేరేపించాడు.

**స్లయిడ్:** స్లయిడ్: మొత్తం బైబిల్ 66 పుస్తకాలు.

**స్లయిడ్:** బైబిల్ రెండు భాగాలుగా విభజించబడింది: పాత నిబంధన మరియు కొత్త నిబంధన.

ఈరోజు, మనం పాత నిబంధనతో ప్రారంభించబోతున్నాం.

**స్లయిడ్:** పాత నిబంధన యేసుక్రీస్తు జననానికి ముందు వ్రాసిన 39 పుస్తకాలు.

క్రీ.పూ అంటే “క్రీస్తు పూర్వం” లేదా క్రీస్తు జననానికి పూర్వం.

**స్లయిడ్:** 39 పుస్తకాలు 17 చారిత్రక పుస్తకాలుగా, 5 కవితా పుస్తకాలుగా మరియు 17 ప్రవచనాత్మక పుస్తకాలుగా విభజించబడ్డాయి.

మీ దగ్గర మీ బైబిల్ ఉంటే, విషయ పట్టికను తెరవండి. రాబోయే రిఫెర్నున్సల కోసం బైబిల్లో ఈ విభజనలు మీకు సహాయపడతాయి.

మొదటి 17 చారిత్రక పుస్తకాలు. ఎస్తేర్ గ్రంధం కింద ఒక గీతను గీయండి.

తదుపరి ఐదు కవితా పుస్తకాలు: అవి యోబు గ్రంధంతో ప్రారంభమై పరమ గీతాలతో ముగుస్తాయి.

చివరగా, మిగిలిన 17 ప్రవచనాత్మక పుస్తకాలు.

A portion of the Introduction is adapted with permission from Mitch Maher's “Clarifying the Bible: A DVD Presentation to Help Make Sense of it All.” www.clarifyingthebible.com. Downline Ministries was also an instrumental resource. www.downlinelittlerock.com

## పాత నిబంధన పుస్తకాల పరిచయం

స్లయిడ్: పాత నిబంధనను అర్థం చేసుకోలంటే, 17 చారిత్రాత్మక పుస్తకాలు పాత నిబంధన యొక్క పూర్తి కథాంశాన్ని కలిగి ఉన్నాయని గ్రహించాలి.

స్లయిడ్: మిగిలిన పుస్తకాలు (కవిత్వ పుస్తకాలు మరియు ప్రవచన పుస్తకాలు) టైమ్‌లైన్‌లో సరైన సమయంలోనికి సరిపోతాయి. దీనికి ఉదాహరణ ఆదికాండము కాలంలో జరిగిన యోబు పుస్తకం.

సారాంశాన్ని వీలైనంత సరళంగా తెలుసుకోవడానికి, పాత నిబంధనను ఆరు వేర్వేరు యుగాలుగా లేదా కాలవ్యవధులుగా విభజించి పాత నిబంధన కథాంశాన్ని అధ్యయనం చేయబోతున్నాం.

స్లయిడ్: ఆరు యుగాలు: సృష్టి, దేశం, విజయం, రాజులు, చెర, తిరిగి రాక.

నేను ఈ పుస్తక ఆకృతిని మ్యాప్‌తో ప్రారంభించి వివరిస్తాను. పరిచయం పేజీ తర్వాత, మనకు సూచన తెలియజేయడానికి చుట్టగలిగే మ్యాప్ కనిపిస్తుంది. మీరు ఫ్లాప్‌ను తెరిచిన తర్వాత, మనం చదువుతున్న మొదటి యుగాన్ని చూస్తారు. ఇది మనము అధ్యయనం అంతటా ఉపయోగించే ఆకృతి.

ప్రతి యుగానికి సంబంధించిన వివరణ కొరకు దాని కుడి వైపు పేజీలో ఆ యుగం అంతటిని సంగ్రహించే కీలక వాక్యం ఉంటుంది.

దాని తరువాత ఆ యుగానికి సంబంధించిన పేజీలలో నాలుగు కీలకాంశాలు ఉంటాయి. కథనం ద్వారా మార్గనిర్దేశం కొరకు సహాయపడటానికి ఇవి మరిన్ని వివరాలను తెలియజేస్తుంది.

పేజీల మధ్యలో, మీరు సువార్త అనుసందానం అనే ప్రదేశం వుంటుంది. ఈ ప్రాంతాన్ని ఎలా ఉపయోగించాలో తెలియజేయడానికి ఒక్క నిమిషం తీసుకుంటాను.

సువార్త అనే పదానికి శుభవార్త అని అర్థం.ఇది యేసుక్రీస్తు జీవితం, మరణం, పునరుత్థానం మరియు ఆరోహణను సూచిస్తుంది మరియు యేసును రక్షకునిగా అంగీకరించు వారి జీవితం మరియు వారికి ఉన్న నిత్యత్వాన్ని సూచిస్తుంది. పాత నిబంధనలో, రాబోయే మెస్సీయ గురించి ప్రవచించే ప్రవచనాలు మరియు రాబోయే క్రీస్తును ముందుగా సూచించే కథలను మరియు వ్యక్తులను గుర్తిస్తాము.

యేసు ప్రభువు జన్మించడానికి వందల సంవత్సరాల ముందు పాత నిబంధన వ్రాయబడినప్పటికీ, రాబోయే మెస్సీయ, యేసు ప్రభువు నిరూపణ దాని అంతటా చూస్తాము. యేసును ముందుగా సూచించే బాగాలు లేదా ఆయన గురించిన ప్రవచనాలను చూసినప్పుడు, దానిని సువార్త అనుసందాన విభాగంలో వ్రాస్తాము. పాత నిబంధన యేసు వైపు చూపుతుంది. పాత నిబంధనలో ప్రవచించిన ప్రవచనాలను కొత్త నిబంధన ధృవీకరిస్తుంది.

## పాత నిబంధన పుస్తకాల పరిచయం

కాబట్టి ఈ యుగాల ద్వారా చేసే ఈ ప్రయాణంలో మనకు కీలక వాక్యాలు, ముఖ్య అంశాలు మరియు సువార్త అనుసందనాలు, అలాగే మ్యాప్‌లు మనకు మార్గనిర్దేశం చేస్తాయి.

ప్రతి యుగం చివరిలో మీరు నేర్చుకున్న వాటిని ఇద్దరు ముగ్గురుగా విడిపోయి క్లుప్తంగా సర్చించుకొడానికి సమయం ఇస్తాము. మీరు నోటు తీసుకొని ఒకరికొకరు సహాయం చేయగలరు, అయితే మాకు అర్ధమైంది ఏంటంటే సమాచారాన్ని దాచుకోవడానికి ఇంక ఇతరులతో పంచుకోవడానికి మీమీద మీకు నమ్మకం కల్గిస్తుందని కాబట్టి తిరిగి చెప్పి గుర్తుచేయడం కీలకమని మేము అనుకొనుచున్నాము.

భౌగోళిక శాస్త్రం: ఈ సారాంశాన్ని తెలియజేయడానికి మాకు అనేక మార్గాలు వున్నప్పటికి ఈ అధ్యయనం కోసం చాలా వరకు మ్యాప్‌లు ఉపయోగించాము. మీరు టైమ్‌లైన్‌లు మరియు గ్రాఫ్‌లను ఇష్టపడే సరళమైన ఆలోచన గలవారైతే, మీ స్వంతంగా తదుపరి పరిశోధన చేయడానికి అవసరమైన సమాచారాన్ని మీకు అందించాలని మేము ఆశిస్తున్నాము.

స్లయిడ్**:** మ్యాప్‌ని చూసి నీటి భాగాలను అధ్యయనం ద్వారా విషయాన్ని గ్రహించండి.

భౌగోళిక శాస్త్రానికి సంబందించి మూల విషయాలుగా నీటి భాగాల అధ్యయనం ద్వారా ఈ పాఠం ప్రారంభించుదాము, ఎందుకంటే వీటిలో మార్పు రాదు: మధ్యధరా సముద్రం, గలిలీ సముద్రం (మ్యాపులోని ఉత్తర చివరి బాగంలో పెద్ద నీటి భాగం), యొర్దను నది మరియు మృత సముద్రం మ్యాపులోని దక్షిణ చివరలో పెద్ద నీటి భాగంగా ఉంది. మీరు తూర్పు వైపు చూస్తే, యూఫ్రటీస్ నది మరియు టైగ్రిస్ నది పర్షియన్ గల్ఫ కనిపిస్తాయి.

పాత నిబంధనలో మనం చదువుతున్న ప్రతీదీ ఈ ప్రాంతంలో జరిగిన విషయాలే.

స్లయిడ్**:** మనము దృష్టించిన ప్రాంతంతో సుపరిచితం కావడానికి ఆధునిక మ్యాప్ ఇవ్వబడింది.

ఇది మనకు కావాల్సిన అన్నీ అంశాలను పొందేందుకు సహాయం చేస్తుంది- కాబట్టి ఇక ప్రారంబిద్దామా!

A portion of the Introduction is adapted with permission from Mitch Maher's "Clarifying the Bible: A DVD Presentation to Help Make Sense of it All."
www.clarifyingthebible.com. Downline Ministries was also an instrumental resource. www.downlinelittlerock.com

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సృష్టి

సృష్టికి సంబంధించిన స్క్రిప్టు

**స్వాగతం / ప్రార్థన:**

మనం ఏమి నేర్చుకుంటున్నామో అర్థం చేసుకోవడానికి పరిశుద్ధాత్మ సహాయం కోసం **ప్రార్థన** చేయుదము. ఉదాహరణకి: **"**యేసు ప్రభువా**,** మీ లేఖనాలను అర్థం చేసుకోవడానికి మా హృదయాలను మరియు మనస్సులను తెరువుము. ఆదరణకర్త**,** అనగా తండ్రి నా నామమున పంపబోవు పరిశుద్ధాత్మ సమస్తమును మీకు బోధించి నేను మీతో చెప్పిన సంగతులన్నిటిని మీకు జ్ఞాపకము చేయునని యోహాను **14:26**లో మీరు మాకు వాగ్దానం చేసినట్లుగా**,** మాకు సహాయం చేయుము.''

**స్లయిడ్:** సృష్టి

**స్లయిడ్:** ముఖ్య వాక్యం**:** దేవుడు తన స్వరూపంలో ఆదాము, అవ్వను సృష్టించాడు, కానీ వారు తమ స్వంత మార్గంలో నడవాలని ఎంచుకున్నారు మరియు పాపం లోకంలోనికి ప్రవేశించింది అప్పటి నుండి దేవుడు తన ప్రజలను విమోచించడానికి పూనుకొన్నాడు.

నాలుగు కీలక అంశాలు:

1. సృష్టి
2. పతనం
3. జల ప్రళయం
4. బాబేలు గోపురం

మొదటి అంశం- సృష్టి

దేవుడు సృష్టికి ముందు ఉన్నాడు. ఆయన శూన్యం నుండి సృష్టిని దాని క్రమాన్ని తీసుకురావడం చూస్తాము. ఆదియందు దేవుడు భూమ్యాకాశాలను, అందులోని సమస్తాన్ని సృష్టించాడు. (ఆది 1:1)

ఆయన మొదటి మానవులు అనగా పురుషుడైన ఆదామును మరియు మొదటి స్త్రీయైన హవ్వను తనతో సంబంధము కలిగి ఉండుటకు అంతేకాక వారు తన సన్నిధిలో నివసించుటకు వారిని సృష్టించెను. దేవుడు తన స్వరూపమందు ప్రత్యేకంగా సృష్టించుకొన్నట్లుగా వారిని ఇతర సృష్టి అంతటికి వేరుగా ఉంచాడు.

1.) మానసికంగా (కారణం మరియు నిర్ణయించుకొనే సామర్థ్యం)

2.) నైతికంగా (మంచి మరియు తప్పుల జ్ఞానం)

3.) సామాజికంగా (సంబంధం మరియు సహవాసం కోసం)

మానవ మొదటి ఇల్లు ప్రత్యేకమైన ఏదేను తోటలో ఉండేది. మనిషి యొక్క ప్రత్యేక పాత్ర ఏంటంటే భూమిని నింపుతూ దానిని లోపరచుకొనుచూ దేవునితో భాగస్వామ్యం ద్వారా ఆయన ప్రతిరూపాన్ని ప్రతిబింబించడం.

**స్లయిడ్:** ఈ మ్యాప్‌ను చూసి ఏదేను తోట ఎక్కడ ఉందో ఖచ్చితంగా చెప్పలేము, అయితే అది యూఫ్రటీసు, టైగ్రిసు నదుల మధ్య సారవంతమైన భూమిలో ఉండవచ్చని కొంతమంది పండితులు నమ్ముతారు.

ఏదేను తోటలో, ప్రతిదీ స్వచ్ఛంగా ఎలా ఉండాలో అలా సంపూర్ణంగా ఉంది. సామరశ్యాత అనేది విశ్వవ్యాప్తంగా వుంది. ఆదాము, అవ్వమ్మల మధ్య సామరస్యాత ఉంది; వారు దిగంబరులుగా సిగ్గు తెలియకుండా ఉన్నారు. తోటలోని జంతువులన్ని శాంతియుతంగా వున్నాయి అంతేకాక భూమి సంపూర్ణ సమతుల్యతతో ఉంది. తుఫానులు లేదా భూకంపాలు లేదా గాలివానలు లేవు. అనారోగ్యం లేదా విచారం, పేదరికం లేదా మరణం లేదు. మరియు, దేవుడు ఆదాము, అవ్వమ్మలతో పరిపూర్ణ సంబంధంతో వుండి వారితో నడిచేవాడు. వారు అక్షరాలా దేవుని సన్నిధిలో నివసించేవారు.

తోటలో చాలా చెట్లు వునప్పటికి రెండు చేట్ల పేరు మాత్రమే తెలియజేయబడ్డాయి. మొదటిది జీవ వృక్షము, ఇది ఒక వ్యక్తిని నిత్యం జీవింపగల వృక్షం. రెండవది మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షం, ఇది మంచి, చెడు తరతమ్యాలను అర్థం చేసుకోనుటకైనా వృక్షం.
ఒకే ఒక షరతుతో ఆదాము, అవ్వమ్మలకు తోట అంతటిపై ఆధిపత్యం ఇవ్వబడింది అంతేకాక వారు పూర్తి స్వేచ్ఛను కలిగి ఉన్నారు. వారు మంచి చెడ్డల తెలివినిచ్చు వృక్షం ఫలం తప్ప తోటలోని ఏ వృక్షం ఫలమునైనా తినవచ్చు. దేవుడు మనిషికి స్వేచ్ఛా సంకల్ప నిర్ణయ శక్తిని ఇచ్చాడు, అనగా వారు దేవునికి విధేయతగా లేదా అవిధేయతగా వుండుటకు ఎంచుకోవచ్చు

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – వెలుగు

ఈ లేఖన బాగలను మీ సువార్త అనుసందాన పెట్టెలో చూడండి. ఇప్పుడు వాటిని క్లుప్తంగా తెలుసుకొందాము అయితే మీరు వాటిని తర్వాత మళ్లీ చదవండి. ఇక్కడ కీలక పదం వెలుగు. దేవుడు చీకటి వుండగా వెలుగును కలుగచేసెను. లేఖనాలలో దీనిని మనం పదే పదే చూడగలం.

1. ఆదికాండము 1:3 - దేవుడు వెలుగు కమ్మని పలకగా అంధకార లోకమంత భౌతిక వెలుగు కలిగెనని తెలియచేయబడింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సృష్టి

2. యోహాను 1:1-14 – ఈ అంధకార లోకమంత నిజమైన వెలుగు ప్రకాశింప చేయడానికి యేసు ప్రభువు ఈ చీకటి లోకానికి పంపబడినట్లు తెలియచేయబడింది.

3. 2 కొరింథీయులకు 4:5 – పాపంతో నిండిన అంధకార హృదయాలపై ప్రకాశించేలా క్రీస్తు యేసు నందు దేవుని మహిమ వెల్లడింపబడుతుందని తెలియచేయబడింది.

రెండవ అంశం- పతనం

ముందుగా చెప్పినట్లుగా, దేవునికి విధేయత లేదా అవిధేయత చూపడానికి మనిషికి స్వేచ్ఛ ఇవ్వబడింది. భయంకర మోసగాడైన సాతానుడు పాములా ధరించి పరదేశంలాంటి తోటలోనికి ప్రవేశించాడని బైబిలు తెలియజేస్తుంది. వీడు అబద్ధాలతోను మోసంతోను హవ్వను లక్ష్యంగా పెట్టుకొని, ఆమెకు చెందాల్సిన మంచి అంతటిని దేవుడు తన చేతిలో వుంచుకున్నాడని  ఆమెను నమ్మేలా చేశాడు. హవ్వ దేవుని హృదయాన్ని ప్రశ్నించడం ప్రారంభించింది.

హవ్వ, దేవుడు ఇచ్చిన స్వేచ్ఛా సంకల్పంతో దైవాధికారాన్ని తిరస్కరించాలని ఎంచుకొని, నిషేధించబడిన పండును తిన్నది అంతేకాక తన భర్త ఆదాముకి కూడా ఆ పండు ఇస్తే ఆయన కూడా అది తినెను.

ఆదాము, హవ్వలు దేవుని మార్గం కాక వారి స్వంత మార్గాన్ని ఎంచుకున్నారు. కాగా పాపం లోకంలోనికి ప్రవేశించింది.

ఇది మానవ చరిత్ర అంతటిలో వినాశకరమైన ఘట్టం, అంతేకాక ఆ పాప పర్యవసానం ఆదాము హవ్వలు అనుభవించుట మాత్రమే కాక తన తరువాత సంతానము కూడా సంప్రాప్తమైనది. (రోమా 5:12)

ఆదాము, హవ్వ ఎప్పుడైతే దేవునికి అవిధేయత చూపాలని నిర్ణయించుకున్న వెంటనే పాపం లోకంలోనికి ప్రవేశించింది. అప్పటి నుండి ఇప్పటి వరకు అనుభవించిన ప్రతి భయంకరమైన లేదా విషాదకరమైన వన్నియు ఉద్భవించాయి.

వారి కళ్ళు తెరవబడి వారు దిగంబరులని గ్రహించినట్లు బైబిలు తెలియచేస్తుంది. వారికి సిగ్గు తెలిసింది కాబట్టి వారు అంజూరపు ఆకులను కుట్టుకొని వారి స్వంత పాపాన్ని, అవమానాన్ని కప్పిపుచ్చుకోవడానికి ప్రయత్నించారు.

అప్పుడు, ఆదాము, హవ్వ దేవుడు తోటలో నడవడం విని వారు ఆయన నుండి దాక్కున్నారు. నేను మీకు తినకూడదని ఆజ్ఞాపించిన వృక్ష ఫలం తిన్నారాని అడిగెను అప్పుడు వారు ఒకనికొకరు నిందించుకొనుట ప్రారంభించారు.

అందుకు ఆదాము “నాతో నుండుటకు నీవు నాకిచ్చిన ఈ స్త్రీయే ఆ వృక్షఫలములు కొన్ని నా కిచ్చెను.” ఆదాము తనకు స్త్రీని ఇచ్చినందుకు దేవుణ్ణి నిందిస్తున్నాడు. మరియు పండు ఇచ్చినందుకు స్త్రీని నిందిస్తున్నాడు. హవ్వ తనను కుయుక్తి పన్నిన సర్పాన్ని పెద్ద మోసగాడిగా చూపింది. (ఆదికాండము 3:12-13)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సృష్టి

ఆ మొదటి పాప పరిణామాలు; తక్షణమే ఆధ్యాత్మిక మరణం (దేవునికి మానవునికి మధ్య వున్న తెగిపోయిన సంబంధం) ఇంక అంతిమంగా భౌతిక మరణం.

ఇతర పరిణామాలు కూడా వచ్చాయి. నేల శపింపబడినది, ఆదాముకు ప్రయాస, కష్టాలు మరియు శ్రమ, హవ్వకు పిల్లలను కనడంలో ప్రసవ వేదన కలుగును. సర్పం అప్పటి నుండి నేలపై ప్రాకును. చివరికి, దేవుడు ఆదాము హవ్వాలను వారి పరిపూర్ణ నివాసమైన తోట నుండి మరియు ఆయన సన్నిది నుండి బహిష్కరించేను. (ఆదికాండము 3:14-18)

వారు తోట నుండి బయలుదేరినప్పుడు, పాపం యొక్క వేల మరికొంత చూస్తాము. ఆదాము హవ్వలు తమను తాము అంజూరపు ఆకులతో కప్పుకున్నారు, కాని తోట నుండి బయలుదేరినప్పుడు జంతువుల చర్మంతో కప్పబడి ఉన్నారని మనము చదువుతాము. (ఆదికాండము 3:20)

ఆదాము హవ్వలు పాపం చేశారు. పాపనికి వచ్చు జీతం మరణం (రోమా 6:23), పాపం కొరకు రక్తం చిందించి వెల చెల్లించవలేను. వారి కొరకు వారికి బదులుగా ఒక అమాయక జంతువు యొక్క మరణం ఒక మార్గాన్ని దేవుడు అనుగ్రహించేను. వారి పాపానికి జంతువు యొక్క రక్తం అనేది తాత్కాలిక వేల చెల్లింపైతే జంతువు యొక్క చర్మం వారి అవమానానికి తాత్కాలికంగా కప్పబడెను.

ఆ రోజు ఏ సమయనైతే పాపం లోకంలోనికి ప్రవేశించిందో అప్పటి నుండి మనిషి, దేవుని మధ్య వున్న దూరం పెరుగుతువచ్చింది. అయితే, దేవుడు మన పాపం నుండి మనల్ని పరక్షించడానికి ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడు, తద్వారా మనకు మళ్లీ ఆయనతో సంబంధం కలిగియుండగలం. దేవుడు ఆదాము హవ్వలు పాపం చేసినప్పటికీ వారిని కప్పడానికి / రక్షించడానికి చొరవ తీసుకున్నాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - బలి/కృప

ఇక్కడ మూడు సువార్త కనెక్షనలు ఉన్నాయి:

1. హెబ్రీయులకు 13:11-12 - దేవుడు ఈ జంతుబలిని ఇచ్చాడు, అది భవిష్యత్తులో అర్పించబడే యేసు ప్రభువు బలిని సూచిస్తుంది, అది వారి పాపాన్ని శాశ్వతంగా కప్పివేస్తుంది. పాత నిబంధన బలులన్ని యేసు ప్రభువు యొక్క శిలువ బలియాగమైన రక్తం నందు వాటి నెరవేర్పుండెను.
2. ఆదికాండము 3:15 - ఈ విషాద సన్నివేశంలో కూడా, దేవుడు నిరీక్షణతో కూడిన వాగ్దానాన్ని ఇవ్వడం మనం చూస్తాము.

3. రోమీయులకు 16:20 - అప్పుడు దేవుడు హవ్వతో సెలవిచిందేమనగా స్త్రీ సంతానంలో ఒకరు ఒకరోజు సర్పము యొక్క తలను చితుకత్రొక్కును. ఇది సాతానును వాడి క్రియలను నాశనం చేసే మెస్సీయ అనగా యేసు ప్రభువును గురించిన వాగ్దానం. ఆదికాండము 3:15 లోనే రక్షకుడైన యేసుక్రీస్తు సువార్త యొక్క మొదటి ప్రస్తావన ఇది.

వారు తోటను విడిచిపెట్టినప్పుడు, దేవుడు వారిని ఫలించి, అభివృద్ధిచెంది, భూమిని నింపమని చెప్పెను, వారు అదే విధంగా చేసెను.

మూడవ అంశం – జలప్రళయం

ప్రజలు భూమిపై విస్తరించేకొద్దీ పాపం కూడా పెరిగింది అప్పుడు దేవుడు మానవున్ని చేసినందుకు సంతాపమొందెను.

దేవుడు భూమి మీద నుండి జీవులన్నింటిని తుడిచిపెట్టాలని నిర్ణయించుకున్నంతగా పాపం బహుగా ప్రబలమైంది.

అయితే నోవహు నీతిమంతుడుగా ఉన్నాడు, ఆయన దేవుని దృష్టిలో కృపపొందెను. దేవుడు నోవహుతో నేను భూమిపై జల ప్రళయం రప్పించ బోవుచున్నాను కావున నీవు ఒక ఓడను (పెద్ద పడవ) నిర్మించమని చెప్పెను. నీ భార్యను, నీ ముగ్గురు కుమారులను వారి భార్యలను ఇంక ప్రతి సమస్త జీవరసులలో మగదియు ఆడుదియు రెండేసి చొప్పున ఓడలోకి తీసుకువెళ్లమని అతనికి చెప్పెను (తర్వాత ప్రభువుకు బలి ఇవ్వడానికి జంతువులు). ప్రభువు ఆజ్ఞాపించినట్లు నోవహు ప్రతిదీ చేశాడు. నోవహు అతని కుటుంబం మరియు జంతువులు ఓడలోకి ప్రవేశించెను; అప్పుడు యెహోవా ఓడ తలుపు మూసివేసెను. (ఆది 7:16)

అప్పుడు యెహోవా సెలవిచ్చినట్లుగా, నీళ్ళు ప్రవహించుట ప్రారంభించెను. భూమి నుండి మరియు ఆకాశం నుండి నీరు చేరెను. "మహాగాధజలముల ఊటలన్నియు ఆ దినమందే విడబడెను, ఆకాశపు తూములు విప్పబడెను" (ఆదికాండము 7:11) 40 పగళ్లు 40 రాత్రులు వర్షం కురిసెను గనుక భూమియందున్న సమస్త జీవులు నాశనమయ్యాయి, కాని నోవహు అతని కుటుంబం ఓడ లోపల సురక్షితంగా ఉన్నారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – తీర్పు/ కాపాడుట

I పేతురు 3:21 – జలప్రళయము పాపాత్ముల మీద తీర్పుగాను, ఓడ నీతిమంతులకు రక్షణగాను ఉన్నది. అదే విధంగా, సిలువ (మరణం) పాపాత్ముల మీద తీర్పుగాను, క్రీస్తు యేసు నీతిమంతులకు రక్షణగాను వున్నాడు.

నీళ్ళు తగ్గుముఖం పట్టడంతో, తీర్పు నుండి రక్షించబడిన నోవహు అతని కుటుంబం గొప్ప నిరీక్షణతో నూతన ఆరంభాన్ని కలిగియున్నారు.

వారు ఓడ నుంచి బయటకు వచ్చి ఒక బలిపీఠాన్ని కట్టి యెహోవాకు బలి అర్పించారు. (ఆదికాండము 9:13) ఇది దేవునికి సంతోషమాయ్యేను. ఇంక ఎప్పుడు భూమిని జల ప్రళయంతో నాశనం చేయనని దేవుడు నిబంధన లేదా వాగ్దానం చేశాడు.

ఈ వాగ్దానానికి సంకేతంగా మేఘాలలో ధనస్సును వుంచేను. దేవుడు మరలా వారికి ఫలించి, అభివృద్ధి చెంది భూమిని నింపమని సెలవిచ్చేను. వారు అభివృద్ధి చెందారు కానీ విస్తరించలేదు.

నాల్గవ అంశం– బాబేలు గోపురం

ప్రజలందరూ కలిసి ఒకే చోట నివసిస్తున్నారు. ఆ దినాలలో భూమియందంతట ఒకే భాష వుంది. ఒక పట్టణమును ఆకాశమునంటు శిఖరము గల ఒక గోపురమును తమ కోసం నిర్మించుకోవాలని ఆ ప్రజలు నిర్ణయించుకున్నారు. అయితే వారు దేవుని మహిమ కొరకు కాక తమకు పేరు సంపాదించుకోవాలని తమ స్వంత ప్రయత్నాలతో చేస్తున్నారు. దేవుడు వారి తిరుగుబాటు హృదయాలను చూసి వారి భాషను తారుమారు చేసెను. ఒకే ఉమ్మడి భాష ఉండటం వలన వారు ఒకరితో ఒకరు సంభాషించుకోగలిగెను. దేవుడు వారి భాషను గందరగోళపరిచాడు గనుక ఇకపై తిరుగుబాటు చేయాలనుకున్న ఒకరితో ఒకరు సహకరించలేరు. అందుకే దీనిని బాబెలు అన్నారు దీని అర్థం “గందరగోళం.”

యెహోవా కొత్త తరం ప్రజలను వారి వారి బాష ప్రకారం భూమిపై చెదరగొట్టెను కావున ఈవిధంగా దేశాలు ఆవిర్భవించాయి.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - దేవుడు పోషించును

యోహాను 14:6 – తన సొంత క్రియల ద్వారా మానవుడు పరలోకం చేరుకోలేడని ఈ బాబేలు గోపురం గుర్తు చేస్తుంది. యేసు ప్రభువు యొక్క కృప వరం ద్వారా దేవుని తనతో నివసించడానికి ఆయనే ఒక మార్గాన్ని సిద్ధం చేసెను. యేసు తనకు తానుగా తండ్రి యొద్దకు ఏకైక మార్గం అని చెప్పాడు. “యేసు నేనే మార్గమును, సత్యమును, జీవమును; నా ద్వారానే తప్ప యెవడును తండ్రియొద్దకు రాడు.”

దీనితో సృష్టి యుగాన్ని ముగించవచ్చు. జ్ఞాపకం చేసికోవాల్సిన ప్రధాన వాక్యం ఏమిటంటే: దేవుడు తన స్వరూపంలో ఆదాము మరియు హవ్వలను సృష్టించాడు, కానీ వారు తమ స్వంత మార్గంలో నడవాలని ఎంచుకున్నారు కాగా పాపం లోకంలోకి ప్రవేశించింది దానితో దేవుడు తన ప్రజలను విమోచించటు ప్రారంభించెను.

నాలుగు కీలక పాయింట్లు:

1. సృష్టి
2. పతనం
3. జల ప్రళయం
4. బాబేలు గోపురం

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సృష్టి

తిరిగి చెప్పు

మీ సమూహమంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు కలిగిన చిన్న గ్రూపులుగా విడిపోయి, వారు నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని **అడగండి**. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి.

ఉపాధ్యాయునిగా, మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

దేశానికి సంబంధించిన స్క్రిప్టు

ఆహ్వానం/ ప్రార్థన:

ప్రార్థన

స్లయిడ్: దేశం

స్లయిడ్: ముఖ్య వాక్యం: దేవుడు తన రక్షణ ప్రణాళికను ప్రజలందరితో పంచుకోవడానికి ఇశ్రాయేలు దేశాన్ని సృష్టించాడు.

నాలుగు కీలక పాయింట్లు:

1. అబ్రహాము, ఇస్సాకు, యాకోబు
2. యోసేపు
3. మోషే
4. నిర్గమం

మొదటి అంశం - అబ్రహాము, ఇస్సాకు, యాకోబు

మనము బైబిలులో కొనసాగే ఒక చక్రాన్ని ఇప్పటికే చూశాము: ప్రజలు పాపం చేస్తారు,ఆ పాప పర్యవసానాలు అనుసరిస్తాయి, ఆపై దేవుడు రక్షిస్తాడు/ విమోచిస్తాడు.

దేవుడు తన జనులను విమోచించుటకు అబ్రహాము అనే వ్యక్తి ద్వారా తన ప్రణాళికను కొనసాగించాడు.

అబ్రాహాము కుటుంబం చివరికి ఒక దేశంగా ఎదుగుతుంది. ఈ దేశ జనుల ద్వారా ప్రపంచం ఆశీర్వదించబడుతుంది. (ఆదికాండము 12:1-3)

స్లయిడ్: ఒకప్పుడు అబ్రాము, తరువాత అబ్రహాము అని పిలువబడ్డాడు, ఉరు (ఆధునిక ఇరాక్)లో నివసించేవాడు. దేవుడు తన ఇంటిని విడిచిపెట్టి ఆయన చూపించు దేశానికి వెళ్లమని చెప్పెను. దేవుని యందు మరియు ఆయన వాగ్దానాల యందు అబ్రహాము విశ్వాసముంచాడు; ఆవిదముగా దేవినికి విదేయుడై, తన విశ్వాసాన్ని బట్టి తాను నీతిమంతునిగా పరిగణించబడేను.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

**స్లయిడ్:** అబ్రాహాము అతని కుటుంబంతో ఊరు ప్రాంతాన్ని వదిలి ఉత్తరాన ప్రయాణించారు. అబ్రాహాము హారానులో కొంతకాలం గడిపిన తర్వాత కనాను దేశానికి వెళ్లాడు.

చారిత్రాత్మకంగా, ఈ భూమిని వివిధ పేర్లతో పిలుస్తారు. అబ్రహాము వెళ్ళే నాటికి ఆ దేశం పేరు కనాను అని పిలువబడింది. నిర్గమము తరువాత, ఇది వాగ్దాన భూమిగా సూచించబడింది. ఇది తరువాత ఇశ్రాయేలుగా, ఆ తరువాత పాలస్తీనా అని పిలువబడింది. చివరకు 1948లో, అది తిరిగి ఇశ్రాయేలుగా పిలువబడింది. ఈ పేర్లలో ప్రతి ఒక్కటి ఒకే భూభాగాన్ని సూచించినప్పటికి చరిత్రలో రాజకీయ మార్పుల కారణంగా, సరిహద్దులు మారాయి.

కాగా అబ్రాహాము అతని కుటుంబంతో కనాను దేశంలో స్థిరపడ్డాడు. దేవుడు అబ్రాహాముతో మూడు విషయాలు వాగ్దానం చేసాడు:

1. భూమి
2. సంతానం లేదా వారసులు
3. ఆశీర్వాదం

అబ్రాహాము శారాను వివాహం చేసుకున్నాడు అయితే ఆమె గొడ్రాలు. అయినప్పటికీ, దేవుడు అబ్రాహాముకు నీ గర్భవాసమున పుట్టబోవుచున్నవాడు నీకు వారసుడగునని, నక్షత్రముల సంఖ్యావలే నీ సంతానము వుండునని వాగ్దానం చేసెను. అబ్రాహాము దేవుని వాగ్దానం నమ్మెను అది అతనికి నీతిగా ఎంచబడేను. వారు ఈ బిడ్డ కోసం ఎదురుచూచు చుండెను. (ఆదికాండము 15:4-6)

కాలం గడిచేకొద్దీ, శారా తనకు బిడ్డ కలుగుతుందాని, అసహానానికి గురై, విషయాలను తన చేతుల్లోకి తీసుకుంది. ఆమె తన ఐగుప్తు దాసి అయిన హాగరును తన భర్తకు ఇచ్చింది.  ఈ ఇద్దరు హాగరు ద్వారా కుటుంబాన్ని నిర్మించాలనేది ఆమె ప్రణాళిక.

హాగరుకు ఒక కుమారుడు కలిగెను అతని పేరు ఇష్మాయేలు. అయితే, ఇష్మాయేలు దేవుడు వాగ్దానం చేసిన కుమారుడు కాదు. దేవుడు మరోసారి అబ్రాహాముకు, అతను శారాతో కలిసి కుమారున్ని కంటాడని ఆ కుమారుడు వాగ్దాన కుమారుడని నిర్ధారించాడు. (నేను "వాగ్దానపు కుమారుడు" అని చెప్పినప్పుడు ప్రత్యక్ష వంశంలో లేదా యేసు కుటుంబ వంశంలో ఉన్న వ్యక్తిని సూచిస్తున్నాను.)

చివరికి అబ్రాహాము శారాకు ఒక కుమారుడు కలిగెను వారు అతనికి ఇస్సాకు అని పేరు పెట్టారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం- ప్రొవిజన్ (అనుగ్రహించును)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

ఆదికాండము 22:14 – అబ్రాహాము ఇస్సాకును ఎంతో ప్రేమించెనని మనకు తెలుసు. ఒకరోజు, దేవుడు అబ్రాహాముకు తన కుమారుడ్ని, తాను ప్రేమించిన తన ఏకైక కుమారుడైన వాగ్దాన పుత్రుడను తీసుకుని, యెహోవాకు దహనబలిగా అర్పించమని చెప్పెను. అబ్రాహాము దేవునికి విధేయత చూపి, తన ప్రియమైన కుమారుడిని పట్టుకొని కట్టెలపై కట్టివేసి బంధించేను. ఆయన తన కుమారుడిని బలి ఇవ్వడానికి సిద్ధమైనప్పుడు, యెహోవా దూత అతన్ని అడ్డుకొనేను. అబ్రాహాము పైకి చూడగా పొదలో తన కొమ్ములకు చిక్కుకున్న పొట్టేలును కనబడేను. ఆయన పొట్టేలును పట్టుకొని బలి అర్పించి ఆ చోటికి యెహోవా చూచుకొనును (అనుగ్రహించును) అని పేరు పెట్టెను. ఇది ముఖ్యమైన ప్రత్యామ్నాయ బలి. ఇస్సాకు స్థానంలో పొట్టేలు మరణించినట్లుగా, యేసు ప్రభువు అనేక ప్రజల స్థానంలో మరణిస్తాడు.

ఇస్సాకు రిబ్కాను వివాహం చేసుకొనేను వారికి యాకోబు, ఏశావు అనే కవల కుమారులను కలిగెను. వారి ఇద్దరిలో యాకోబు వాగ్దాన కుమారుడు.

యాకోబు లేయాను, రాహేలును వివాహం చేసుకొనేను వారికి చెరోక దాసి వుండెను. ఈ నలుగురు స్త్రీలతో యాకోబుకు 12 మంది కుమారులు కలిగెను. దేవుడు చివరికి యాకోబు పేరును ఇశ్రాయేలుగా మార్చాడు. కాబట్టి, ఈ పన్నెండు మంది ఇశ్రాయేలు పన్నెండు గోత్రాలుగా సూచిస్తారు.

ఇశ్రాయేలు దేశం పూర్వీకులతో ప్రారంభమైంది: అబ్రహాము, ఇసాకు, యాకోబు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – సంతానం:

1. ఆదికాండము 3:15 – అబ్రాహాముతో చేసిన వాగ్దానములలో సంతానం మరియు ఏదేను తోటలో ప్రస్తావించబడిన "సంతానం" కూడా ఇతనే రక్షకుడు. ఆ "సంతానం" ఇశ్రాయేలును మాత్రమే కాక లోకమంతటికి ఆశీర్వదిస్తుంది.

2. గలతీయులకు 3:16 - ఆ సంతానం యేసుక్రీస్తు అని తెలియజేస్తుంది.

రెండవ అంశం – యోసేపు

యాకోబుకు జన్మించిన పన్నెండు మందిలో రెండవ చిన్న కుమారుని పేరు యోసేపు. అతను అంటే యాకోబుకు చాలా ఇష్టం. యాకోబు యోసేపుకు రంగు రంగుల చక్కటి చొక్కా ఇచ్చాడు. యోసేపు అంటే తన తండ్రికి ఇష్టమని సోదరులు అందరికి తెలుసు, కాబట్టి వారు అతనిని ద్వేషించారు. వారందరూ యోసేపు ముందు వంగి నమస్కరింస్తారని తన సహోదరులతో కల చెప్పినప్పుడు అది అతనికి కలిసి రాలేదు.

స్లయిడ్: యోసేపును చంపడానికి తన సోదరులు పథకం పన్నారు. అయితే చివరికి అతనిని వదిలించుకోవడానికి బానిసగా విక్రయించాలనుకొన్నారు. యోసేపును ఐగుప్తు వారికి అమ్మివేస్తే వారు అతనిని ఐగుప్తు దేశానికి తీసుకువెళ్లారు. ఒకానొక

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

సమయంలో యోసేపు ఐగుప్తులో అనేక కష్టాలను ఎదుర్కొన్నాడు; కానీ, దేవుడు అతనికితోడుంది అతనిని రక్షించాడు, చివరికి అతన్ని అభివృద్ధిపరిచాడు.

యోసేపు పడిన కష్టాలలో ఒకటి అన్యాయంగా జైలులో పెట్టబడుట. అక్కడ అతను కలలకు బావం చెప్పేవాడు. కొంతకాలం తర్వాత, ఫరోకు అర్థం చెప్పలేని ఒక కల వచ్చింది. ఫరో పానదాయకుడు జైలులో కళలకు సరిగ్గా బావం చెప్పే ఈ హెబ్రి అబ్బాయిని జ్ఞాపకం చేసుకున్నాడు. అప్పుడు వారు యోసేపును పిలిపించారు.

దేవుడు తనకు కలల బావం తెలియచేస్తాడని యోసేపు ఫరోతో చెప్పాడు. నమ్మదగిన దేవుడు ఆ కల యొక్క అర్థాన్ని వెల్లడించాడు. ఐగుప్తులో ఏడు సంవత్సరాలు సమృద్ధి ఉంటుందని మరియు ఏడు సంవత్సరాల కరువు ఉంటుందని అతను నమ్మాడు.

యోసేపు కల యొక్క వివరణ నమ్మదగినది కాబట్టి ఫరో అతన్ని ఐగుప్తు అంతటిలో రెండవ స్థానంలో నిలబెట్టాడు. రాబోయే కరువును ఎలా ఎదుర్కోవాలో సిద్ధం చేయడమే అతని పని.

యోసేపు ప్రవచించినట్లుగానే సమృద్ధి మరియు కరువు సంవత్సరాలు వచ్చాయి. ఐగుప్తు మాత్రమే కాక చుట్టుపక్కల దేశాలు కూడా కరువును ఎదుర్కొంటున్నాయి. నిజానికి, కనానులో ఉన్న యోసేపు తండ్రి, యాకోబు, తన కుటుంబం కరువులో ఉన్నారు. ఐగుప్తులో ధాన్యం ఉందని యాకోబు మరియు అతని కుమారులు విన్నప్పుడు, వారు తమ కుటుంబానికి ఆహారం కోసం అక్కడికి వెళ్లారు. వారు ఐగుప్తుకి వెళ్లినప్పుడు యోసేపు వారిని గుర్తుపట్టెను. ఇది క్షమాపణ మరియు సమాధాన సమయం.

కోరుకునట్లుగానే యోసేపు తన కుటుంభమంతటిని (సుమారు 70 మంది) కానాను నుండి ఐగుప్తు తెచ్చుకోవడానికి ఫరో అనుమతించాడు. వారు గోషెను ప్రాంతంలో గొర్రెల కాపరులుగా స్థిరపడి అభివృద్ధి చెందారు. ఈ హెబ్రి ప్రజలు చాలా జనాంగమాయేను.

ఇశ్రాయేలీయులను రక్షించడానికి మరియు అభివృద్ధి చేయడానికి దేవుడు తన ప్రణాళికలో యోసేపును ఉపయోగిస్తున్నాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - క్షమాపణ

ఆదికాండము 45:1-28; ఎఫెసీయులకు 1:7 – తన సోదరులచే యోసేపు తిరస్కరించబడ్డాడు. అయినప్పటికి, తన సోదరులు క్షమాపణ కోరుతూ యోసేపు దగ్గరకు వచిన్నపుడు వారిని క్షమించి, వారితో సమాదానపడి చివరికి వారిని రక్షించాడు. అదే విధంగా, మనము యేసు ప్రభువును తిరస్కరించబడినప్పటికీ, ఆయన మనలను క్షమించి, మనలను తనతో సమాధానపరచుకొని మనలను రక్షించును. యోసేపు తన సహోదరులతో, "మీరు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని అది మేలుకే దేవుడు ఉద్దేశించెను అని చెప్పెను."

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

చివరికి యోసేపు మరణించాడు తరువాత కాలం గడిచేకొద్దీ యోసేపును ఎరుగని ఒక ఫరో అధికారంలోనికి వచ్చాడు. ఆయన ఈ హెబ్రీయులు ఎంత సంఖ్యలో ఉన్నారో చూసి వారు తిరుగుబాటు చేస్తారేమో అని భయపడెను.

**కాబట్టి తన దేశాన్ని కాపాడుకోవడానికి,** యోసేపును ఎరగని ప్రస్తుత ఫరో, హెబ్రీయులను బానిసలుగా చేసికొని, కఠినంగా ప్రవర్తించాడు. అయినప్పటికీ, గొప్ప వ్యతిరేకతలో కూడా హెబ్రీయులు అభివృద్ధి చెందుతుండేను. (నిర్గమకాండము 1)

మూడవ పాయింట్ – మోషే

హెబ్రీయులు 400 సంవత్సరాలకు పైగా ఐగుప్తులో నివసించేను. వారి అణచివేతను బట్టి మరియు కఠిన శ్రమలను బట్టి, తమను విడిపించమని దేవునికి మొరపెట్టారు.

కాగా దేవుడు వారి మూలుగును విని, అబ్రాహాము ఇస్సాకు యాకోబులతో తాను చేసిన నిబంధనను జ్ఞాపకము చేసికొనెనని వాక్యం తెలియజేస్తుంది (నిర్గమకాండము 2:23-25). మోషేను లేపుకోవడం ద్వారా దేవుడు వారికి జవాబిచ్చెను.

మోషే సుఖవంతంగా బ్రతుకుచుండెను. ఫరో హెబ్రీ మగపిల్లలను చంపే సమయంలో, అతను ఐగుప్తులో జన్మించిన హెబ్రీయుడు. మరణించ వలసిన శిశువైన మోషే నైలు నదిలో ఒక బుట్టలో పెట్టబడి దేవుని సార్వభౌమాధికారం చొప్పున రక్షించబడ్డాడు. అతన్ని ఫరో కుమార్తె కనుగొని దత్తత తీసుకుంది. 40 సంవత్సరాల వరకు మోషే ఉత్తమ పరిస్థితులలో పెరిగాడు.

40 సంవత్సరాల వయస్సులో, హెబ్రీయున్ని కొడుతున్న ఐగుప్తీయుడను మోషే చంపాడు. మోషే ఎవరో వెల్లడైన తర్వాత, అతను మిద్యాను అరన్యానికి పారిపోయి అక్కడ 40 సంవత్సరాలు గొర్రెలను మేపుతూ గడిపాడు. ఒక రోజు, తన మందను మేపుతుండగా, పొద మండుతున్నది కానీ కాలిపోవడంలేదు ఆ జ్వాలల్లో యెహోవా దూత కనిపించాడు. ఆ పొదలో నుండి దేవుడు మోషేను పిలిచి ఐగుప్తుకు తిరిగి వెళ్ళి దేవుని ప్రజలను ఐగుప్తు దాస్యం నుండి రక్షించాలని చెప్పాడు. మోషే ఫరో దగ్గరకు వెళ్లి నీవు దేవుని ప్రజలను విడిపించమని చెప్పాలి.

మోషే మొదట విముఖత చూపాడు. "నన్ను ఎవరు పంపారు అని ఐగుప్తు ప్రజలు అడిగితే, నేను ఏమి చెప్పాలి? అని దేవుణ్ణి అడిగాడు. అందుకు ఆయన, ఉండుననువాడు మీయొద్దకు నన్ను పంపెనని నీవు ఇశ్రాయేలీయులతో చెప్పవలెనని దేవుడు జవాబిచ్చాడు." (నిర్గమకాండము 3:14) చివరికి మోషే దేవునికి విధేయత చూపి ఫరోతో మాట్లాడేందుకు ఐగుప్తుకు వెళ్లాడు.

మోషే తన ప్రజలను వెళ్లనివ్వమని పది వేర్వేరు సార్లు ఫరోను అడిగిన్నప్పటికి, ఆయన ప్రతిసారి తిరస్కరించేను. అయితే తిరస్కరించిన ప్రతిసారి దేవుడు ఒక తెగులును పంపాడు. ప్రతి తెగులు ఐగుప్తీయుల అబద్ధ భగవంతులలో ఒకరిపై నిర్దేశించబడి వారిపై దేవునికి ఉన్న శక్తిని ప్రదర్శించింది. (దీనికి ఉదాహరణకు, ఐగుప్తీయులు సూర్య భగవంతుణ్ణి కొలిచేవారు, అయితే దేవుడు మూడు రోజుల పాటు ఐగుప్తీయులకు చీకటి కంపింపచేశాడు.) 10వ తెగుల వరకు ఫరోలో పశ్చాత్తాపం కలగలేదు. ఇశ్రాయేలీయులను గాని విడుదల చేయకపోతే ఐగుప్తు దేశంలో ప్రతి వాని తొలుచులు కొడుకు చంపబడతాడని దేవుడు ఫరోను హెచ్చరించాడు. ఆ ప్రజలను విడుదల చేసి ఈ కీడును తప్పించుకొనుటకు ఫరోకు అవకాశం ఉంది, కాని అతను నిరాకరించాడు.

అయితే దేవుని కృప వలన ఈ తీర్పు నుండి రక్షించబడే అవకాశాన్ని దేవుడు ప్రజలకు ఇచ్చాడు. నిశ్చయమైన మరణం నుండి రక్షించబడాలంటే, ఒక మచ్చలేని గొర్రెపిల్లను తీసుకొని, దానిని చంపి, దాని రక్తంతో తమ ఇంటి తలుపులకు పూయమని ప్రజలకు చెప్పబడింది. ఆ రాత్రి, మరణ దూత ఐగుప్తు గుండా వెళ్ళాడు. ఇతరల అందరి తొలుచులు కుమారులందరూ చంపబడుతుండగా, ద్వారబంధాన్ని రక్తంతో పూసిన ఇళ్లను దేవదూత ''దాటిపోయేను''.

ఇది మొదటి పస్కా మరియు అప్పటి నుండి ప్రతి సంవత్సరం వేడుకగా జరుపుకుంటారు.

గొఱ్ఱెపిల్ల రక్తము పూయబడిన ప్రతి ఇంటిలో మరణము సంభవించినందున ఆ రాత్రి ఐగుప్తులో గొప్ప కేకలు వేయబడెను. ఫరో సొంత కొడుకు ఆ రాత్రి చనిపోయాడు. ఆ చివరి తెగులుతో, ఫరో తన ప్రజలను తీసుకొని ఐగుప్తును విడిచిపెట్టమని మోషేతో చెప్పాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - నీతియుక్తమైన తీర్పు

1. 1కొరింథీయులకు 5:7 - నీతియుక్తమైన తీర్పును మనం ఇక్కడ చూస్తాము. మీ ఇంటిని గొర్రెపిల్ల రక్తంచే కప్పి ఉంచడం మాత్రమె రక్షింపబడటానికి ఏకైక మార్గం. తొలిసూలు కుమారుని స్థానంలో ఆ గొర్రెపిల్ల మరణించింది. మనలను రక్తంతో కప్పి రక్షించిన యేసుక్రీస్తు ప్రభువు యొక్క భవిష్యత్తు బలియాగాన్ని సూచిస్తుంది. పౌలు ఈ సంబంధాన్ని కొత్త నిబంధనలో చాలా స్పష్టంగా చెప్పాడు, ''ఇంతే కాక క్రీస్తు అను మన పస్కా పశువు వధింపబడెను." యేసు ప్రభువు మన స్థానంలో మరణించాడు.

2. యోహాను1:29 - బాప్తిస్మమిచ్చు యోహాను యేసు ప్రభువును చూసి, ''ఇదిగో లోకపాపమును మోసికొనిపోవు దేవుని గొఱ్ఱపిల్ల" అనెను.

నాల్గవ అంశం – నిర్గమము

స్లయిడ్: హెబ్రి ప్రజలు తమ వస్తువులను తీసుకొని, ఐగుప్తీయుల నుండి దోచుకున్నారు. వారి రొట్టెలు తినడానికి కూడా వారికి సమయం లేనంత త్వరగా ఐగుప్తును విడిచిపెట్టారు. కరువును తప్పించుకోవడానికి 400 సంవత్సరాల క్రితం ఐగుప్తునకు వచ్చిన యాకోబు కుటుంబం కనానులో కాపురము వుండేవారు మీకు గుర్తుందా? ఆ కాలంలో సుమారు 70 మంది ఐగుప్తునకు వచ్చారు. 400 సంవత్సరాలకు పైగా అన్యదేశంలో బాగా వృద్ధి చెందిన హెబ్రీయులు ఇప్పుడు ఐగుప్తు నుండి వచ్చే సమయానికి 25 లక్షలు ఉన్నట్లుగా అంచనా.

అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులతో మొదలైన కుటుంబం నిజానికి ఒక దేశంగా మారింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – స్వాతంత్రం

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

1. నిర్గమకాండము 3:7-10 – ఐగుప్తులో మోషే బానిసత్వం నుండి ప్రజలను విడుదల చేసినట్లే, యేసు ప్రభువు మనలను పాపపు బానిసత్వం నుండి విడిపించాడు. ఆయన మనలను విడుదల చేసెను కనుక మనం ఇకపై బానిసలముకాము.

2. యోహాను 8:34-36 - యేసు ప్రభువు మనలను పాపము నుండి స్వాతంత్రులనుగా చేయును.

ఆ ప్రజలు ఐగుప్తును విడిచిపెట్టిన తర్వాత, ఫరో తన మొత్తం శ్రామిక శక్తిని కోల్పోయానని అనుకోని తన మనసు మార్చుకున్నాడు. హెబ్రీ ప్రజలను ఐగుప్తు సైన్యం వెంబడించింది.

హెబ్రీయులు ఎర్ర సముద్రం వద్దకు వచ్చినప్పుడు వారు సమస్యలో చిక్కుకున్నారని గ్రహించారు. వారి ముందు ఉగ్రమైన సముద్రం మరియు వారి వెనుక శత్రు సైన్యం ఉండెను. మేము నాశనమయ్యామని వారు అనుకున్నారు, కానీ దేవుడు తన ప్రజల కొరకు ఒక ప్రణాళికను కలిగి ఉన్నాడు. ఇశ్రాయేలును మేఘస్తంభంలా నడిపిస్తున్న దేవుని దూత, ప్రజల ముందు నుండి ప్రజల వెనుకకు వెళ్లి, ఐగుప్తు సైన్యం నుండి ఇశ్రాయేలు ప్రజలను రక్షించాడు. (నిర్గ 14:19-20)

దేవుడు మోషే తన కర్రను ఎత్తమనెను అప్పుడు ఎర్ర సముద్రం రెండుగా పాయలయేను కాగా హెబ్రీ ప్రజలు సురక్షితంగా వెళ్లారు. ఆ ప్రజలు సముద్రం అవతలి వైపుకు చేరుకున్నప్పుడు ఫరో సైన్యం కూడా సముద్రంలో ఆరిన నేలపై ఆ ప్రజలను వెంబడించి వారిని సమీపించింది. అయితే, దేవుడు నీటిని విడుదల చేయగా ఫరో సైన్యం ఒక రోజులో తుడిచిపెట్టుకుపోయింది. ఒక్కరు కూడా బతకలేదు.

మోషే తన ప్రజలను సీనాయి పర్వతం వద్దకు తీసుకెళ్లాడు. యెహోవా తన ప్రజలకు, సినాయ్ పర్వతం వద్ద, ధర్మశాస్త్రాన్ని ఇచ్చాడు. ఇందులో పది ఆజ్ఞలు ఉన్నాయి, అయితే ధర్మశాస్త్రం వీటికే పరిమితం కాదు. ధర్మశాస్త్రం ముఖ్యమైనది ఎందుకంటే అది దేవుని పవిత్ర స్వభావాన్ని ప్రతిబింబిస్తుంది. అంతేకాక దానిని సంపూర్ణంగా పాటించలేని మన అసమర్ధతను తెలియచేస్తుంది; ఆ విధంగా, మన స్వంత పాపాన్ని మరియు రక్షకుని అవసరాన్ని గ్రహించేలా చేసింది.

దేవుడు దిగి వచ్చి వారితో నివసించేందుకు ప్రత్యేక్ష గుడారాన్ని (పోర్టబుల్ ఆలయం) నిర్మించమని దేవుడు ప్రజలకు చెప్పాడు. దేవుని హృదయం ఎల్లప్పుడూ అతని ప్రజలతో నివసింస్తువుంది.

వారి పితరులకు చెందిన భూమిని తిరిగి తీసుకోవడానికి ఇప్పుడు సమయం వచ్చింది. మోషే యుద్ధం చేయగల పురుషులను లెక్కించాడు. వారు ఉత్తరంగా వెళ్ళి, వాగ్దాన దేశంలోకి వేగులవారిని పంపి, ఆ దేశ ప్రజలను, భూమిని పట్టణాలను అన్వేషించారు. వారికి వాగ్దానం చేయబడిన పాలు, తేనెలు ప్రవహించే దేశం నిజంగా ఇదేనా?

స్లయిడ్: వారు కాదేషు బర్నీయాకు వచ్చిన తరువాత, అక్కడ మోషే ఒక్కో గోత్రం (యాకోబు కుటుంబం) నుండి ఒకరి చొప్పున 12 మందిని ఏర్పారచి, వారి పరిశోధనలను తెలియచేయడానికి వారిని ఆ దేశానికి పంపాడు.

వేగులవారు 40 రోజుల పాటు ఆ దేశంలో ఉండి వారు నమ్మినదంతా నిజమేనని, అంతకంటే ఇంకా ఎక్కువేనని తెలుసుకొని తిరిగి వచ్చారు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

అయితే ఆ దేశాన్ని ఆక్రమించిన ప్రజలు బలమైన వీరులు. హెబ్రీయులు వారి ముందు మిడతల్లా ఉన్నారు. ఆ నగరాలు పెద్దవిగాను పటిష్టంగా ఉన్నాయి. ఆ ప్రజల నుండి ఆ దేశాన్ని జయించలేమని పది మంది వేగులవారన్నారు; కానీ ఇద్దరు దేవుని సహాయంతో జయించగలమని చెప్పారు - ఆ ఇద్దరు యెహోషువ మరియు కాలేబు (సంఖ్యా 13:26-33).

**స్లయిడ్:** బాధాకరం ఏమిటంటే ప్రజలు భయపడిన పది మంది వేగులవారి మాటలను విన్నారు. వారి అవిశ్వాసం ఫలితంగా, హెబ్రీ ప్రజలు 40 సంవత్సరాలు అరణ్యంలో సంచరించారు: సంవత్సరం పాటు ప్రతి రోజు వారు ఆ దేశాని వేగు చూశారు.

అరణ్యంలో ఉన్న 40 సంవత్సరాలలో, అవిశ్వాసమైన తరంలోని 20 ఏళ్లు మరియు అంతకంటే ఎక్కువ వయస్సు ఉన్న ప్రతి ఒక్కరూ అరణ్యంలో చనిపోతారు. దేవుడు వాగ్దానం చేసిన భూమిలోకి ప్రవేశించి జయించేది తరువాతి తరం అవుతుంది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – విశ్వాసం (ట్రస్టు)

యెహోషువా 1:1-4; ప్రకటన 21:1-3 – దేవుని యందు విశ్వసముంచు వారు ఆయన వాగ్దానాన్ని స్వీకరించి వాగ్దాన దేశంలోకి ప్రవేశిస్తారు. అదే విధంగా, మనం కూడా దేవుని యందు విశ్వాసముంచి ఆయన వాగ్దానాలను స్వీకరించడం ద్వారా వాగ్దాన దేశం అనగా పరలోకానికి ప్రవేశించగలం.

**స్లయిడ్:** చివరకి, మోషే ఉత్తరాన ఉన్న ప్రజలను యొర్దను నదికి తూర్పు వైపుకు తీసుకెళ్లాడు.

మోషే ఆ ప్రజలకు దేవుని ధర్మశాస్త్రమంతటిని గుర్తుచేసి, వాగ్దాన దేశాన్ని స్వాధీనం పరచుకునేప్పుడు వారికి మూడు ఆజ్ఞలు ఇచ్చాడు:

1. కనానీయులందరిని చంపాలి
2. వారి స్త్రీలను వివాహం చేసుకోకూడదు
3. వారి దేవతలను పూజించకూడదు

మోషే ప్రజలందరి ఎదుట యెహోషువాతో ఇప్పుడు అతను నాయకత్వం వహించి దేశాన్ని స్వాధీనం చేసుకుంటాడని చెప్పాడు. ఆ తర్వాత ఆ భూమిని వారి వారసత్వంగా గోత్రాల వారీగా పంచుతాడు. "యెహోవా నీకు ముందుగా వెళ్లి నీకు తోడుగా ఉంటాడు, యెహోవా నీకు విజయాన్ని ఇస్తాడు" అని యెహోషువాకు గుర్తు చేశాడు. మోషే తన చేతులను నూను కుమారు డైన యెహోషువ మీద ఉంచి యుండెను గనుక అతడు జ్ఞానాత్మపూర్ణుడాయెను; కాబట్టి ఇశ్రాయేలీయులు అతని మాట విని యెహోవా మోషేకు ఆజ్ఞాపించినట్లు చేసిరి. (ద్వితీయోపదేశకాండము 34:9)

అప్పుడు మోషే నెబో శిఖరమున ఎక్కి అక్కడ చనిపోయాడు. (ద్వితీయోపదేశకాండము 34:1-5)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## దేశం

దీనితో దేశం అనే యుగాన్ని ముగించబడింది. గుర్తు కోసం, ప్రధాన వాక్యం ఏమిటంటే: దేవుడు తన రక్షణ ప్రణాళికను ప్రజలందరికి చెందాలని ఇశ్రాయేలు దేశాన్ని సృష్టించాడు.

నాలుగు కీలక అంశాలు:

1. అబ్రహాము, ఇస్సాకు మరియు యాకోబు
2. యోసేపు
3. మోషే
4. నిర్గమము

| |
|---|
| తిరిగి చెప్పు<br><br>మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులు కలిగిన చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.<br>హోంవర్క్: ఈ వారం పాటు ఇంటికి వెళ్ళాక ఈ యుగాల గురించి మరెవరికైనా చెప్పమని సమూహాన్ని సవాలు చేయండి. |

# **ఉపాధ్యాయుని స్క్రిప్టు**

## **ఆక్రమణ**

ఆక్రమణకు సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం/ప్రార్థన:

ప్రార్థన

**స్లయిడ్:** ఆక్రమణ

**స్లయిడ్:** ముఖ్య వాక్యం: దేవుడు తన ప్రజలను వాగ్దాన దేశంలోకి తీసుకువచ్చి వారిని పరిపాలించడానికి న్యాయధిపతులను నియమించెను.

నాలుగు కీలక అంశాలు:

1. యెరికో
2. వాగ్దాన దేశం
3. దేశ పరిపాలన
4. న్యాయధిపతుల చక్రం

మొదటి అంశం - యెరికో

మోషే మరణానంతరం, యెహోషువ ఆ ప్రజలపై నాయకత్వం వహించెను. దేవుడు తమ పితరులకు ఇచ్చిన వాగ్దాన దేశాన్ని స్వాధీనం చేసుకోవడమే తన పని. ఇప్పుడు యెహోషువ తన వారితో యోర్దాను నదికి తూర్పున ఉన్నారు. వారి మొదటి యుద్ధం యెరికోతో జరగనుంది. (యెహోషువ 1:1-9)

యెరికోను ఓడించడం చాలా క్లిష్టమైన పని. అది బలమైన, పటిష్టమైన నగరం అంతేకాక, మిగిలిన వాగ్దాన దేశానికి ప్రవేశ ద్వారంలాంటిది.

యెహోషువ ఇద్దరు వేగులవారిని యెరికో పట్టణం వేగిచూడటానికి దానిలోకి పంపాడు. వారు ఎత్తైన ప్రాకారాలుగల యెరికో పట్టణంలోకి ప్రవేశించి వేశ్య అయిన రాహాబు అనే స్త్రీ ఇంటిలో ఉన్నారు. హెబ్రీయుల దేవుడు తన ప్రజలను ఐగుప్తు నుండి విడుదల చేయడానికి ఎర్ర సముద్రాన్ని ఎండచేసెనని రాహాబు విన్నది. వారి దేవుడు చేసిన అనేక ఇతర అద్భుతాల గురించి కూడా ఆమె విన్నది. అంతేకాక వీరి దేవుడు యెరికోను జయించి ఈ హెబ్రీయులకు ఇవ్వబోతున్నాడని ఆమె విశ్వసించింది. అందువల్ల, వీరు యెరికోలో ఉన్నప్పుడు వారిని కాపాడటానికి ఆమె సిద్ధపడింది. దీనికి బదులుగా, యెరికోను జయించేటపుడు తనను మరియు తన కుటుంబాన్ని రక్షించమని

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఆక్రమణ

కోరింది. దీనికి వేగులవారు అంగీకరించారు. ఆ  యిద్దరు మనుష్యులు తిరిగి యెహోషువ యొద్దకు వచ్చి ఆ దేశ మంతయు యెహోవా మన చేతికి అప్పగించుచున్నాడు, మన భయముచేత ఆ దేశనివాసులందరికి ధైర్యము చెడి యున్నదని ననిరి. యెహోషువ యెరికోను పట్టుకొనుటకు తన ప్రణాళికలతో ముందుకు సాగెను. (యెహోషువ 2)

అయితే, పొంగి ప్రవహిస్తున్న యోర్దను నది హెబ్రీయులకు యెరికోకు మధ్య నిలిచింది. ఈ కార్యం ద్వారా, దేవుడు తన గొప్పతనాన్ని తన ప్రజలకు గుర్తు చేయడానికి మరియు ఆయన మోషేతో చేసినట్లుగానే యెహోషువను తన ప్రజలకు నాయకుడిగా ధృవీకరించడానికి సిద్ధంగా ఉన్నాడు. ఇప్పుడైతే నిబంధన మందసం మోస్తున్న యాజకుల పాదాలు నీటిని తాకినాయో ఆ నది ఏకరాసిగా నిలిసింది తన ప్రజలు సురక్షితంగా దాటారు.

స్లయిడ్:  వారు యెరికో పొలిమేరలకు చేరుకున్నప్పుడు, ప్రజలు హెబ్రీయులకు భయపడినందున ఎవరూ నగరంలోకి లేదా వెలుపలికి వెళ్లకుండా, పట్టణాన్ని గట్టిగా మూసివేయబడుట వారు చూశారు.

యెహోషువా మంచి గౌరవం కలిగినడాడు మాత్రమే కాదు, తెలివైన సైనిక వ్యూహకర్త మరియు దేవునికి భయపడే వాడు కూడా. యెరికోను పట్టుకోవడానికి తన స్వంత ప్రణాళిక కంటే ముందుగా ఆయన ప్రభువును వెతికాడు.

దేవుడు ఆసక్తికరమైన వ్యూహాన్ని యెహోషువకి ఇచ్చాడు. మొదట, ఆరు రోజుల పాటు రోజుకొకసారి పట్టణం చుట్టూ వారు తిరగాలి. వారు మందసము ముందు ఏడుగురు యాజకులు పొట్టేలుకొమ్ము బూరలు ఊదుచు నడవాలి. ఆ తర్వాత ఏడవ రోజున వారు ఏడుసార్లు నగరం చుట్టూ తిరగాలి. వారు బూరలు సుధీర్ఘంగా ఊదడం విన్నప్పుడు, ప్రజలందరూ బిగ్గరగా కేకలు వేయాలి, అప్పుడు నగరం యొక్క ప్రాకార గోడలు కూలిపోతాయి.

వెండిని బంగారును ఇత్తడి పాత్రలను ఇనుప పాత్రలను మీ కొరకు కాక యెహోవా మందిర ధనాగారము కొరకు తీసికొనవచ్చని యెహోషువ చెప్పాడు.

యెహోవా ఆజ్ఞాపించినట్లు వారు చేసిరి, అనుకొన్నట్లుగా ఏడవ రోజున ప్రాకారగోడలు కూలిపోయాయి, వారు పట్టణాన్ని స్వాధీనం చేసుకొని యెహోవా ధనాగారమునకు దోపుడు సొమ్ము తీసుకొచ్చారు.

సువార్త కనెక్షన్ : ముఖ్య పదం – విశ్వాసం (బిలీఫ్)

యెహోషువా 2:8-12; రోమా 3:21-26 – యేసుక్రీస్తు నందున్న విశ్వాసాన్ని బట్టి మనం రక్షింపబడినట్లే, ఇశ్రాయేలు దేవుని యందు విశ్వాసాన్ని బట్టి, వాగ్దానం చేయబడినట్లుగా రాహాబు మరియు ఆమె కుటుంబం రక్షింపబడటం మనం చూస్తాము. విశ్వాసం ద్వారా పాపాత్ముడు రక్షించబడును. ఇక్కడ మరొక ఆసక్తికరమైన విషయం ఏమిటంటే, రాహాబు అనే వేశ్య, యేసు ప్రభువు యొక్క కుటుంబ వంశంలో ఉంది. ఎంత ప్రోత్సాహం, దేవుడు పాపాత్ములను అంగీకరించి గొప్పగా వాడుకుంటాడు.

.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఆక్రమణ

అయితే, ఈ గొప్ప విజయం సమయంలో ఆకాను అనే వ్యక్తి దేవునికి అవిధేయతతో రహస్యంగా కొంత దోపిడీ సొమ్మును తన కోసం ఉంచుకున్నాడు.

రెండవ అంశం- వాగ్దాన దేశం

ఇది చాలా సంవత్సరాల క్రితం అబ్రాహాము, ఇస్సాకు, యాకోబులకు దేవుడు వాగ్దానం చేసిన భూమి అని గుర్తుంచుకోండి.

యెరికోపై మంచి విజయం తర్వాత, యెహోషువ హాయి అనే చిన్న పట్టణానికి మనుషులను పంపాడు. యెరికోను పట్టుకున్న తర్వాత ఇది ఒక నిర్దిష్ట విజయం అనిపించింది; అయినప్పటికీ ఇశ్రాయేలీయులు ఓడిపోయారు.

యెహోషువ యెహోవాకు మొఱ్ఱపెట్టగా ఇశ్రాయేలీయులలో పాపము ఉన్నదని దేవుడు చెప్పెను. ఒకానొకరు **దేవుని ఆజ్ఞలను ధిక్కరించి యెహోవా ధనాగారము నుండి దోచుకున్నారు. యెహోషువ అది చేసింది ఆకానే అని కనిపెట్టి అతనిని అతని కుటుంబాన్ని నాశనం చేశాడు.** దేవుడు సర్వజ్ఞుడని, పాపాన్ని చాలా తీవ్రంగా పరిగణిస్తాడని ప్రజలు జ్ఞాపకం చేసుకున్నారు. యెహోషువ మరియు అతని జనం హాయికి తిరిగి వెళ్ళి జయించి ఇంకా దేశాన్ని ఆక్రమించుకొనుట కొనసాగించారు.
వాగ్దాన భూమిని స్వాధీనం చేసుకోవడానికి ఉపయోగించే వ్యూహం విభజించి జయించుట.

స్లయిడ్**:** వారు ఆ దేశాన్ని మధ్యకు విభజించి వారు వెళ్ళినప్పుడు దానిని జయించేవారు.

స్లయిడ్**:** అప్పుడు వారు దక్షిణాన జయించుకొనుచూ వెళ్లారు.

స్లయిడ్**:** అప్పుడు వారు ఉత్తరానికి కదిలి వెళ్లారు. చివరకు భూమి వారి సొంతమైయింది.

కేవలం ఒక ఓటమితో 31 విజయాలు సాధించారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - వాగ్దాన దేశం

1. యెహోషువ 11:23 - యెహోషువ తన ప్రజలను వాగ్దాన దేశానికి తీసుకువెళ్లడంలో యేసు ప్రభువును ముందే సూచించాడని మనం తెలుసుకోవచ్చు.

ప్రకటన 21:1-3 – యేసు ప్రభువు మనలను వాగ్దాన దేశమైన పరలోకానికి తీసుకెళ్తాడని మనం చూస్తాము. కచ్చితంగా యెహోషువ మరియు యేసు అను పేర్లు ఒకటే. హెబ్రీ బాషలో యెహోషువ అను పేరుకు తెలుగు అనువాదం యేసు అని. ఈ రెండింటికి "యెహోవా రక్షకుడు" అని అర్థం.

మూడవ అంశం – దేశ పరిపాలన

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఆక్రమణ

స్లయిడ్: ఆ దేశాన్ని పూర్తిగా స్వాధీనం చేసుకున్న తర్వాత, ఆ ప్రజలు ఆ దేశాన్ని వారి పన్నెండు గోత్రాల మధ్య విభజించుకొని ఆ దేశంలో స్థిరపరచడం ప్రారంభించారు. వారిలో మూడు గోత్రాలు (రూబెను, గాదు మరియు ½ మనష్షే) యొర్దను నదికి తూర్పు వైపున స్థిరపడ్డారు, మిగిలిన గోత్రాలు యొర్దనుకు పశ్చిమాన స్థిరపడ్డారు. ఈ విజయ సమయం ఇశ్రాయేలు దేశ చరిత్రలో ఒక ముఖ్యాంశం.

చివరగా, యెహోషువా ప్రజలను ఉద్దేశించి యెహోవాకు భయపడి ఆయనకు సేవ చేయమని తన మరణానికి ముందు ప్రసంగించి వారిని ప్రోత్సహించాడు. దేవునికి నమ్మకంగా ఉండాలని వారిని ప్రోత్సహించాడు. దేవుని పట్ల అవిశ్వాసం మరియు అపనమ్మకం కారణంగా అరణ్యంలో మరణించిన వారి తండ్రి తరానికి ఏమి జరిగిందో వారికి గుర్తు చేశాడు.

మోషే సంవత్సరాలుగా యెహోషువాకు శిష్యత్వానికి సమయాన్ని వెచ్చించినట్లు మనం లేఖనాలలో చూస్తాము. కాబట్టి, మోషే చనిపోయినప్పుడు యెహోషువా నాయకత్వం వహించడానికి సిద్ధంగా ఉన్నాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - శిష్యత్వం

మత్తయి 28:16-20 - యేసు ప్రభువు జీవితంలో కూడా దీనిని చూస్తాము, యేసు తండ్రి వద్దకు తిరిగి వెళ్ళిన తరువాత తన పనిని కొనసాగించడానికి 12 మందికి శిష్యత్వం ఇచ్చాడు.

అయితే, యెహోషువ యువ తరానికి శిష్యత్వం ఇచ్చినట్లు సూచనలేవీ మనకు కనిపించవు. అతను చనిపోయినప్పుడు, నాయకుడిగా తన పాత్రను స్వీకరించడానికి ఎవరూ సిద్ధంగా లేరు.

నాల్గవ అంశం – న్యాయాధిపతుల చక్రం

ఈ దినాలలో వాగ్దాన దేశాన్ని స్వాధీనం చేసుకోవడం ఇశ్రాయేలు దేశ చరిత్రలో ఒక పెద్ద ఘట్టం. ఆ తరువాత వారి చరిత్రలో కొన్ని చీకటి రోజులను వచ్చాయి. ప్రజలు దేవునిపై దృష్టి మరల్చారు. వారు యెహోవా దృష్టి ఎదుట చెడుతనం చేశారు. ప్రతి వాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను.

ఈ దినాలలో, దేవుడు తన ప్రజలను న్యాయాధిపతుల సహాయంతో పరిపాలించాడు. ఈ న్యాయాధిపతులు ఇశ్రాయేలు వ్యవహారాలకు నాయకత్వం వహించే ప్రత్యేక విమోచకులు. వారిని అణచివేయు వారి నుండి ఇశ్రాయేలును విమోచించడానికి దేవునిచే పంపబడిన రాజకీయ మరియు సైనిక నాయకులు.

ఈ విషయాలలో ఇశ్రాయేలీయులు దేవునికి అవిధేయత చూపించారు:

1. కనానీయులను పూర్తిగా నాశనం చేయకపోవడం (చెడును తొలగించలేదు)
2. ఇతర మతాల స్త్రీలతో వివాహం చేసుకోవడం (పవిత్రంగా మరియు వేరుగా ఉండండి)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఆక్రమణ

3. వారి దేవుళ్లను పూజించుట (దేవుని స్థానంలో ఏమీ పెట్టవద్దు)

ఇది ఇశ్రాయేలీయులను విధ్వంసక చక్రంలోకి నడిపించిన కాలంగా గుర్తించవచ్చు.

స్లయిడ్: న్యాయాధిపతుల చక్రం ఇలా: పాపం - విజయం (దాస్యం) - పశ్చాత్తాపం (మొర్ర) - విముక్తి (రక్షణ) – స్వాతంత్రం (శాంతి)

చక్రం క్రింది విధంగా ఉంది: దేవుని ప్రజలు పాపం చేయగానే, పర్యవసానంగా, వారు మరొక దేశంనికి అప్పగించుట/ దాస్యంలోకి తీసుకోబడతారు. వారు తమ బానిసత్వంలో దేవునికి మొర్రపెట్టగా, విని వారిని "రక్షించడానికి" ఒక న్యాయాధిపతిని పంపుతాడు. న్యాయాధిపతి జీవితకాలంలో ప్రజలు అభివృద్ధి చెందుతారు అయితే, న్యాయాధిపతి మరణించిన వెంటనే, చక్రం మళ్లీ ప్రారంభమవుతుంది.

ఇది 300-400 సంవత్సరాల కాలంలో ఏడు సార్లు జరిగింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – విమోచకుడు

అపోస్తులులకార్యాలు 2:38 - న్యాయాధిపతుల చక్రం యేసు ప్రభువును సూచిస్తుంది. మనం పాపం చేసి, పశ్చాత్తాపంతో విలపించినపుడు - యేసు ప్రభువు రక్షిస్తాడు మరియు శాంతి మరియు స్వాతంత్రము పొందుకుంటాము.

రూతు గ్రంధంలోని సంఘటనలు ఇశ్రాయేలు దేశం యొక్క విషయాలను మరింత ముందుకు తీసుకెళ్లవు; అయినప్పటికి, ఇందులోని సన్నివేశాలన్ని న్యాయాధిపతుల కాలంలో జరిగినవి.

ఈ చీకటి కాలంలో కూడా రూతు గ్రంధంలోని విమోచన వృత్తాంతం ద్వారా మనం దేవుని దయ మరియు ప్రేమను చూస్తూనే ఉన్నామని నేను ప్రస్తావించాలనుకుంటున్నాను. (రూతు 4:14) బోయజు అనే వ్యక్తి తన బంధువు, విధవరాలైన రూతును భార్యగా చేసుకున్నాడు. ఈ చారిత్రక కాలంలో, బంధు-విమోచకుడు మరో వ్యక్తిని పునరుద్ధరించగలడు. ఈ బంధు-విమోచకుడు వితంతువు సంరక్షణను స్వీకరించడానికి ఆమెతో బందుత్వం కలిగి సిద్ధపడాలి. బోయజు వీటన్నింటిని, మన బంధువు-విమోచకుడైన యేసును సూచిస్తాడు. ఆయన సంపూర్ణమైన దేవుడు కాబట్టి మనలను పునరుద్ధరించగలడు. ఆయన సంపూర్ణమైన మానవుడు కాబట్టి మనతో బంధం కలిగియున్నాడు. అలానే ఆయన మనలను ప్రేమిస్తున్నందున మనలను రక్షించడానికి సిద్ధంగా ఉన్నాడు.

ఇప్పుడు దేశ ఆక్రమణ కాలపు ముగింపుకు వచ్చాము, ప్రజలు వారిని ఏలుటకు రాజు కావాలని వేడుకొనుటను మనము చూసాము.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఆక్రమణ

శతాబ్దాలుగా ఇశ్రాయేలుకి రాజు లేడు. వారు ఆయనను మార్గాలను అనుసరించి, ఆయనను సేవిస్తే ఇంక వారికి మానవ రాజు అవసరం లేదని, సీనాయి పర్వతంపై, దేవుడు మోషేతో చెప్పాడు. ఇశ్రాయేలు దేశం దేవుని వాక్యాన్ని ప్రజలకు తెలియజేసే ప్రవక్తలచే మరియు యుద్ధ సమయాల్లో లేదా సమాదాన సమయాల్లో న్యాయాధిపతులచే నడిపించబడింది. అయితే, దేవుడే వారికి రాజుగా వుండెను.

మానవ రాజు కొరకు వేడుకొనుట అనేది దేవునికి వ్యతిరేకంగా తిరుగుబాటు అని దైవ ప్రవక్తయైన సముయేలుకి తెలుసు. ప్రజలు వారిని ఏలుటకు రాజును కోరుకొనుట అనేది తనకు బాధాకల్గించ్చినప్పటికి సముయేలు దానికి సంబంధించి దేవుని సలహా కోరాలని నిర్ణయించుకున్నాడు.

ప్రజల మాట వినమని, యెహోవా సముయేలుతో ''వారు నిన్ను కాదు కానీ నన్ను రాజుగా తిరస్కరించారని'' చెప్పాడు. కాబట్టి సముయేలు వారికి ఒక రాజును నియమించాలనుకొని, దానికి ముందు ఒక నిజమైన మానవ రాజు తెచ్చే కష్టాల గురించి ప్రజలను హెచ్చరించాడు. అయినప్పటికి ప్రజలు రాజు కావాలని పట్టుబట్టారు.

దీనితో స్వాధీనం అనే యుగం ముగిసింది. గుర్తించుకోవలసిన కీలక వాక్యం ఏమిటంటే: దేవుడు తన ప్రజలను వాగ్దాన దేశంలోకి తీసుకువచ్చి, వారిని పరిపాలించడానికి న్యాయాధిపతులను నియమించెను.

నాలుగు కీలక అంశాలు:

1. యెరికో
2. వాగ్దాన దేశం
3. దేశ పరిపాలన
4. న్యాయధిపతుల చక్రం

**తిరిగి చెప్పు**

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## రాజులు

రాజులకు సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం / ప్రార్థన:

ప్రార్థించండి

స్లయిడ్: రాజులు

స్లయిడ్: ముఖ్య వాక్యం: మానవ రాజును కలిగి ఉండాలనే ప్రజల కోరికను బట్టి దేవుడు వారికి రాజును ఇచ్చాడు. ఇది చివరికి ఇశ్రాయేలీయుల విభేదాలు రాజ్యాము విభజింపబడటానికి దారితీశాయి.

నాలుగు కీలక అంశాలు:

1. సౌలు
2. దావీదు
3. సలోమోను
4. విభజింపబడిన రాజ్యం

మొదటి అంశం - సౌలు

ప్రజలు దేవుని ఆశీర్వాదాన్ని కోరుకున్నారు, కానీ దేవుని రాజ్యాన్ని కోరుకోలేదు. ఇతర దేశాల వలె రాజుచే పాలించబడాలని కోరుకున్నారు.

క్రీస్తుపూర్వం 1051లో, సమూయేలు ఇశ్రాయేలుకి మొదటి రాజుగా సౌలును నియమించాడు.

"అతడు బహు సౌందర్యముగల యౌవనుడు, ఇశ్రాయేలీయులలో అతనిపాటి సుందరు డొకడునులేడు. అతడు భుజములు మొదలుకొని పైకి ఇతరులకంటె ఎత్తు గలవాడు" అని లేఖనాల్లో వివరించబడినట్లు సౌలు ప్రజల నిర్ణయం. (1 సమూయేలు 9:2) అతను చూచుటకు రాజుగా కనిపించాడు. అంతరంగం స్వాధార్యం కంటే బాహ్య రూపం ప్రజలను ఎక్కువ ఆకట్టుకున్నది, కాబట్టి వారు సౌలును చూచి సంతోషించారు. అయితే, మనుష్యులు పైరూపమును లక్ష్యపెట్టుదురు గాని యెహోవా హృదయమును లక్ష్యపెట్టునని లేఖనం చెబుతోంది. (1 సమూయేలు 16:7)

సౌలు రాజుగా బలమైన ఆరంభాన్ని కలిగి ఇశ్రాయేలు దేశానికి స్థిరత్వం మరియు ఐక్యతను తీసుకువచ్చాడు. అంతగా కలిసిలేని 12 గోత్రాలను సమాఖ్య ఐక్య రాజ్యంగా మార్చాడు.

## ఉపాధ్యాయుని స్క్రిప్టు

### రాజులు

.

సౌలు సమర్ధుడైన సైనిక నాయకుడు అయినప్పటికీ, అతడు దేవునిచే తిరస్కరించబడ్డాడని 16వ అధ్యాయంలో చూస్తాము. అతను పూర్తిగా దేవునికి విధేయత చూపకపోవడం బట్టి దేవుని అనుగ్రహాన్ని కోల్పోయాడు. అతనికి ఆధ్యాత్మిక విషయాల కంటే ప్రాపంచిక విషయాలపై ఎక్కువ శ్రద్ధ..

సౌలు తన జీవితాంతం రాజుగా సేవ చేయడానికి అనుమతించబడుతుండగా, దేవుడు అప్పటికే తదుపరి రాజును ఎన్నుకున్నాడు. దేవుడు తాను ఏర్పరచుకొన్న కొత్త రాజును అభిషేకించడానికి సముయేలును బేత్లెహేమునకు పంపాడు. చివరికి దావీదు అనే యౌవనుడైన గొర్రెల కాపరి తదుపరి రాజుగా అభిషేకించబడ్డాడని సౌలుకు తెలిసింది. సౌలు తన అధికారం గురించి ఆందోళన, అసూయ, భయంతో నిండిపోయాడు. సౌలు ఎక్కువ సమయం యౌవనుడైన దావీదును చంపడానికి ప్రయత్నాలతో గడిపాడు. సౌలు చివరి సంవత్సరాలు చాలా విషాదకరమైనవి. ఈ సంవత్సరాల్లో చెడు నిర్ణయాల వల్ల మాత్రమే కాక, అతని నాయకత్వ లోపం దేశంపై ప్రతికూల ప్రభావాన్ని చూపింది. అతని చివరి అవిధేయత ఏమిటంటే యుద్ధంలో ఉద్దేశ్యపూర్వకంగా తన స్వంత కత్తిపై పడి తన ప్రాణాలను తీసుకోవడం.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - రాజుల రాజు

ఎఫెసీయులు 1:18-23; ప్రకటన 19:16 – ప్రజలు మొరపెట్టిన మొదటి రాజు, ప్రజలు మొరపెట్టే చివరి రాజు కాదు. వారు కోరుకున్న రాజును మన కొరకు రాబోయే రాజుల రాజుతో పోల్చి, వెత్యాసం గమనించండి. దేవుడు వారికి ఎలాంటి మానవ రాజు కావాలని కోరుకొన్నారో ఇచ్చాడు కాని వారికి అవసరమైన రాజు, రాజుల రాజు మరియు ప్రభువుల ప్రభువు సృష్టిపై అంతిమ రాజ్యపాలన కోసం వస్తాడని ఆయనకు తెలుసు.

రెండవ అంశం – దావీదు

యౌవనుడైన దావీదు సముయేలు ద్వారా తదుపరి రాజుగా అభిషేకించబడ్డాడు. అయినప్పటికీ, అతను చాలా సంవత్సరాలు, సౌలు అతనిని చంపడానికి ప్రయత్నించినప్పుడు, పారిపోయి దాక్కున్నాడు. ఆ కష్టతరమైన సంవత్సరాల్లో దేవుడు తన విశ్వాసాన్ని వృద్ధి చేశాడు. కీర్తనల గ్రంధంలో ఉన్న సన్నిహిత ప్రార్ధన సంబంధంలోని కొన్ని క్షణాలను మనం చూస్తాము.

సౌలు మరణం తర్వాత దావీదు రాజు అయ్యాడు. (1011 క్రీ.పూ)

దావీదు శక్తివంతమైన యోధుడని అతని పాలన విస్తరణ బట్టి చెప్పవచ్చు. అతను ఇశ్రాయేలు సరిహద్దులను యూఫ్రేటీసు నది వరకు విస్తరింపచేశాడు మరియు ఇశ్రాయేలు రాజధాని నగరంగా యెరుషలేమును స్థాపించాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## రాజులు

దావీదు బలమైయన యుద్ధ వీరుడు అయితే తన జీవితంలో మనం స్థిరంగా చూసేది ఏమిటంటే అతను దేవుణ్ణి గాఢంగా ప్రేమించాడు. అతనన్ని గూర్చి "అతడు దేవునికి నా యిష్టానుసారుడైన మనుష్యుడు" అని బైబిలు తెలియచేస్తుంది. (అపోస్తులకార్యాలు 13:22).

దావీదు దేవుణ్ణి ఎంతగా ప్రేమించినప్పటికి పాపం లేనివాడు కాదు. బత్షెబా అనే అందమైన, వివాహిత స్త్రీని చూసినప్పుడు అతని జీవితం సమూలమైన మలుపు తిరిగింది. ఆమెతో సంబంధం పెట్టుకున్నాడు. అది బయటపడదని ఆశించాడు, కానీ బత్షెబా గర్భవతి అయింది. దావీదు తన పాపాన్ని కప్పిపుచ్చుకోవడానికి ఆమె భర్తను యుద్ధంలో చంపివేసి జరిగిన దానిని దాచిపెట్టే ప్రయత్నం చేశాడు. ఇది భయంకరమైన పరిణామాలకు దారితీసింది. నాతాను ప్రవక్త దావీదును కలిశేక, తన పాపపు బారంతో దేవునికి మొరపెట్టి క్షమించమని అడిగాడు. దేవుడు దావీదును క్షమించి పునరుద్ధరించాడు. అయినప్పటికీ, అతను తీవ్రమైన పరిణామాలను చవిచూశాడు మరియు బత్షెబాకు జన్మించిన తన కొడుకును కోల్పోయాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - పశ్చాత్తాపం

కీర్తన 51; యెషయా 1:18 –పశ్చాత్తాపపడి దేవునికి మొఱ్ఱపెట్టిన దావీదు హృదయం ఈ వచనాలు తెలియచేస్తాయి. హిమం మంత తెల్లగా చేయమని అడుగాడు. దావీదు దానిని పూర్తిగా అర్థం చేసుకోనప్పటికి తన ప్రక్షాళన కోసం మొర్రపెట్టాడు. . అతను వెతుకుతున్న దయ, ప్రేమ, నిరీక్షణ కరుణ అంతిమంగా యేసు ప్రభువులో కనిపిస్తాయి.

ఈ సమయం వరకు, ప్రజలు తాత్కాలికమైయన ప్రత్యేక్ష గుడారంలో దేవుణ్ణి ఆరాధించారు అక్కడ దేవుని సన్నిది ఉంది. దావీదుకు ప్రభువు పట్ల ఉన్న గొప్ప ప్రేమ కారణంగా, దేవునికి స్తిరమైయన నివాస స్థలాన్ని, అనగా దేవాలయాన్ని నిర్మించాలనుకున్నాడు. ఈ దేవాలయం యాజకులు తమ విధులను నిర్వర్తించడానికి మరియు బయటి ఆవరణాలలో ప్రజలందరు కలసి ఆరాధించుటకు స్థలాన్ని కలిగియుంటుంది. ఇది నిబంధన మందసానికి స్తిరమైన ప్రదేశంగా కూడా వుంటుంది. పాత నిబంధన కాలంలో, నిబంధన మందసం దేవుని సన్నిధిని సూచిస్తుంది మరియు వారు ఎక్కడికి వెళ్లితే ఆయన శక్తి వారితో పాటు వెళ్లింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - నివాసం

అపోస్తులకార్యాలు 2:1-4, 38-39; I కొరింథీయులకు 6:19 – యేసు ప్రభువు మరణ, పునరుత్థానం నుండి, దేవుడు తన ప్రజలతో నివసించడానికి నిబంధన మందసాన్ని వాడుకోవట్లేదు. కొత్త నిబంధన క్రింద పరిశుద్ధాత్ముడు విశ్వాసులలో నివసిస్తూ ఉన్నాడు మరియు మనము ఆయన ఆలయమైయున్నము..

దావీదు ఈ అద్భుతమైన దేవాలయం కోసం ప్రణాళిక ప్రారంభించాడు, అయితే నాతను ప్రవక్త దావీదుకు, నీవు సైనిక నాయకుడిగా రక్తాన్ని చిందించినందున ఆలయాన్ని నిర్మించవద్దని దేవుడు చెప్పాడని తెలియచేసాడు. ఆయన

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## రాజులు

కుమారుడైన సలొమోను శాంతియుతుడు, ఆలయాన్ని నిర్మింస్తాడు (1 దినవృత్తాంతములు 22:8-9). అయితే, దావీదుకు తన వారసులు ఇశ్రాయేలును నిరంతరం పరిపాలిస్తారని చెప్పబడింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - వారసుడు

దావీదు జీవితంలో మనం చూడవలసిన అనేక సువార్త అనుసందనాలు ఉన్నాయి. మొదటిగా, దేవుడు క్రమక్రమంగా లేఖనం అంతటా రక్షకుని గురించి మరింత వివరంగా వెల్లడించినట్లు మనం చూస్తాము. మొదట సారిగా ఏదేను వనంలో రక్షకుడు గురించి వాగ్దానం చేయబడింది, ఆపై రక్షకుడు అబ్రాహాము, ఇస్సాకు మరియు యాకోబు (ఇశ్రాయేలు దేశం) ద్వారా వస్తాడని దేవుడు మరింత బయలుపరిచాడు. యాకోబు కుమారుల నుండి, యూదా వంశం నుండి మెస్సీయ రావాలి. ఇప్పుడు, దావీదు కుటుంబ వంశం ద్వారా రక్షకుడు వస్తాడని మరియు నిరంతరం పరిపాలిస్తాడని ఆయన వెల్లడి చేస్తున్నాడు.

1. లూకా 2:3-5 – రాబోయే మెస్సీయకు రాజైన దావీదు ప్రధాన చిహ్నంగా ఉన్నాడు. యేసు ప్రభువు వలె, అతను కూడా బెత్లెహేములో జన్మించాడు, మంచి గొర్రెల కాపరిగా ఉన్నాడు మరియు ఇశ్రాయేలు రాజుగా అభిషేకించబడెను. దావీదు దేవుని ప్రజలకు రాజుగా అభిషేకించబడిన తరువాత తమ కోసం చేయలేనివి ఆయన వారి కోసం చేశాడు. వారి స్థానంలో నిలిచి వారి శత్రువులపై విజయం సాధించాడు. అతను ఇశ్రాయేలును "రక్షించాడు" మరియు వాగ్దాన వారసులలో ఒకరు నిజమైన రక్షకునిగా ఉంటారు.

2. మత్తయి 1:1-17 – ఇందులో, దావీదు కూడా ఉన్న యేసుక్రీస్తు వంశావళి ఇవ్వబడింది. ఆదికాండము 3:15లో తెలియ చేయబడినట్లుగా, తన వారసత్వాన్ని స్థాపిస్తానని, తన సంతానంలో ఒకరు సాతాను తలని చితుకత్రొక్కుతాడు మరియు సమస్త ప్రజలకు ఆశీర్వాదంగా చేస్తానని దేవుడు దావీదుకు వెల్లడించాడు.

దావీదు మరణానంతరం అతని కుమారుడు సొలొమోను రాజు అయ్యాడు. అతని పాలన వైభవంగా గుర్తించబడింది. అతని పాలన వైభవంగా గుర్తించబడింది. దీనిని కొన్నిసార్లు స్వర్ణయుగం అని కూడా పిలుస్తారు. రాజుగా తన పాలన ప్రారంభంలో, సొలొమోను దేవున్ని ఒకటి కోరాడు. ప్రజలను బాగుగా పరిపాలించగలిగేలా వివేచనను, జ్ఞానాన్ని హృదయాన్ని ఇవ్వమని వినయంతో దేవుడిని కోరాడు. దేవుడు అతని కోరికను బట్టి సంతోషించాడు మరియు 1 రాజులు 4:29లో, "దేవుడు జ్ఞానమును బుద్ధిని వర్ణింప శక్యము కాని వివేచనగల మనస్సును సొలొమోనునకు దయచేసెను," మనకు తెలియచేస్తుంది."

సామెతలు, ప్రసంగి మరియు పరమగీతాలు రచయితగా ఆయన జ్ఞానం యొక్క ప్రయోజనాన్ని ఈనాటికీ మనం పొందుతాము.

సొలోమను తన జీవితకాలంలో అద్భుతమైన విజయాన్ని సాధించాడు. అతను జ్ఞానంతో పాటు సంపద మరియు గౌరవంలో వృద్ధిచెందెను. అతను యెరుషలేంలో మొదటి పరిశుద్ధ ఆలయాన్ని నిర్మించి, ప్రతిష్టించడంలో విజయం సాధించాడు. దేవుని సన్నిధి నివసించు స్థలం కాబట్టి దేవాలయం ప్రజలకు ముఖ్యమైనది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - దేవుడు మనతో ఉన్నాడు

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## రాజులు

యెషయా 7:14; మత్తయి 1:23; యోహాను 1:14 - ఆలయంలో దేవుని సన్నిధి, క్రీస్తు మానవునిగా భూమిపైకి వచ్చినప్పుడు ప్రజల మధ్య ఆయన సన్నిధిని సూచించింది.

అత్యంత జ్ఞానియైనప్పటికీ సొలొమోను పాపం నుండి తప్పించుకోలేదు. మోషే నాటి నుండి, దేవుడు తన ప్రజలను ఇతర దేశాలకు చెందిన అన్యస్త్రీలతో వివాహం చేసుకోవద్దని లేదా వారి హృదయాలు ఇతర దేవుళ్ళ వైపు మళ్లుతాయని హెచ్చరించాడు. అయితే, సొలొమోను విధేయత చూపలేదు. వాస్తవానికి, అతనికి 700 మంది భార్యలు మరియు 300 మంది ఉపపాత్నులు ఉన్నారని, అతని భార్యలు అతని హృదయాన్ని తప్పుదారి పట్టించారని లేఖనం తెలియచేస్తూంది.

తన తండ్రియైన దావీదు హృదయం వలె అతని హృదయం తన దేవుడైన యెహోవాకు పూర్తిగా సమర్పించుకోలేదు అని బైబిలు తెలియచేస్తుంది. తన హృదయాన్ని ఇతర దేవుళ్ళ వైపు తిప్పినందుకు దేవుడు కోపగించుకొని అతని చేతిలో నుండి రాజ్యం రెండుగా విభజింపనని చెప్పెను. అయితే, అతని తండ్రియైన దావీదును బట్టి దేవుడు తన జీవితకాలంలో రాజ్యాన్ని విభజింపనని, కానీ రాజ్యం అతని కుమారుని నుండి తీసుకొని ఇశ్రాయేలులో కొద్ది భాగం మాత్రమే అతని వారసులచే పాలించబడుతుందని చెప్పెను.

చాలా శక్తివంతంగా ప్రారంభమైన సొలొమోను రాజ్యం ఘోరంగా ముగిసింది..

నాల్గవ అంశం – విభజింపబడిన రాజ్యం

సొలోమాను మరణం సమయంలో, (931 క్రీ.పూ) అతని కుమారుడు రెహబాము (రే-ఉహ్-బో-ఉమ్) ఇశ్రాయేలు తదుపరి రాజు అవుతాడని భావించారు. ఇశ్రాయేలు ప్రజలు రెహబామును తన తండ్రి పాలన నుండి తమపై ఉన్న భారాన్ని తగ్గించమని ఒక సహేతుకమైన విన్నపం అడిగారు. ఆయన మొదటగా తన తండ్రి సలహాదారులతో సంప్రదించగా, వారి అభ్యర్థనను గౌరవించి చేసిన యెడల వారు విధేయతతో మిమ్మల్ని అనుసరిస్తారని చెప్పారు. అయితే అతను వారి సలహాను విస్మరించాడు. బదులుగా, అతను తన చిన్ననాటి స్నేహితుల వద్దకు సలహా కోరగా, వారు కఠినంగా స్పందించాలని చెప్పారు. రాజు అహంకారంతో ప్రజల విన్నపాన్ని తిరస్కరించి, ప్రజలకు వారి పనిని మరింత కష్టతరం చేస్తానని చెప్పాడు..

స్లయిడ్: పన్నెండు గోత్రాలలోని పది గోత్రాల ప్రజలు అతనిని తమ రాజుగా త్యజించిన ఫలితంగా రాజ్యం రెండుగా విభజించబడింది.

ఆ పది గోత్రాలు ఉత్తర రాజ్యంగా ఏర్పడి ఇశ్రాయేలు అనే పేరు కొనసాగింపబడి యెరోబాము చేత పాలించబడ్డాయి..

ఇప్పుడు యూదా అని పిలువబడే దక్షిణ రాజ్యానికి రెహబాము రాజుగా కొనసాగాడు.

యూదా యొక్క రెండు గోత్రాలు యూదా మరియు బెంజమిను.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## రాజులు

200 సంవత్సరాలకు పైగా ఆ దేశం, ఆ ప్రజలు రెండు సమాంతర రాజ్యాలుగా విభజించబడ్డాయి.

సువార్త అనుసందానం: కీలక పదం - రాజ్యం

మత్తయి 12:25 (విభజింపబడిన రాజ్యం పాడైపోవును); ప్రకటన 21:22-27 (ఇక విభజింపబడుట అనేది ఉండదు) - రాజ్యం ఎందుకు విభజించబడింది? గోత్రపు ప్రజల పాపపు స్వభావం కారణంగా రాజ్యం చివరికి విభజించబడింది. అయినప్పటికీ, రాజులకు రాజుగా, ప్రభువులకు ప్రభువుగా యేసుక్రీస్తు పరిపాలించినప్పుడు, రాజ్యంలో ఇక పాపం ఉండదు, దుఃఖం ఉండదు, విభజించబడదు..

దీనితో రాజుల యుగం ముగిసింది. గుర్తుంచుకొండి, కీలక వాక్యం ఏమిటంటే: మానవ రాజును కావాలనే వారి కోరికను దేవుడు తీర్చాడు, అయితే ఇశ్రాయేలీయులలో విభేదాలు వచ్చి చివరికి రాజ్యం విభజించబడటానికి దారితీశాయి.

నాలుగు కీలక అంశాలు:

1. సౌలు
2. దావీదు
3. సొలోమాను
4. రాజ్యం విభజించబడింది

**తిరిగి చెప్పునది**

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని **అడగండి**. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

**హోంవర్క్:** ఈ వారం పాటు ఇంటికి వెళ్ళాక ఈ యుగాల గురించి మరెవరికైనా చెప్పమని సమూహాన్ని సవాలు చేయండి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

చెరకు సంబంధించిన స్క్రిప్టు

**స్వాగతం/ప్రార్థన:**

ప్రార్థన

**స్లయిడ్:** చెర

**స్లయిడ్:** ముఖ్యమైన వాక్యం: దుష్ట రాజులచే పాలింపబడిన ఇశ్రాయేలు మరియు యూదాలను చెరకు పంపడం ద్వారా దేవుడు వారిపై సరైన తీర్పు ఇచ్చాడు.

**నాలుగు కీలక అంశాలు:**

1. ఉత్తర రాజ్యం (ఇశ్రాయేలు)
2. దక్షిణ రాజ్యం (యూదా)
3. ఇశ్రాయేలుకు ప్రవక్తలు
4. యూదాకు ప్రవక్తలు

సమీక్ష, న్యాయధిపతుల కాలంలో ప్రజలు మానవ రాజును అడిగారు. రాజుల యుగంలో ముగ్గురు రాజులు ఉన్నారు: సౌలు, దావీదు మరియు సోలోమాను ఇశ్రాయేలులో ఒక్కొక్కరు 40 సంవత్సరాలు పాలించారు. సోలోమాను మరణంతో, దేశం ఉత్తర రాజ్యం – ఇశ్రాయేలు మరియు దక్షిణ రాజ్యం - యూదాగా విభజించబడింది.

**మొదటి అంశం - ఉత్తర రాజ్యం (ఇశ్రాయేలు)**

కాలక్రమేణా, ఉత్తర రాజ్యానికి 20 వేర్వేరు రాజులు పాలించారు అయితే, వారిలో ఒక్కరు కూడా నీతిమంతులు కానీ దేవునికి భయపడేవారు కాని లేరు. ఇశ్రాయేలు ప్రజలను దేవుని వైపు తిరిగి వెళ్లమని హెచ్చరిస్తూ ఇద్దరు ప్రవక్తలను దేవుడు పంపాడు. దేవుని వైపు మరలకపోతే మరొక దేశ చెరకు వెలతారని ప్రవక్తలు హెచ్చరించారు, కానీ ప్రజలు వినలేదు. మనము ఆ నిర్దిష్ట ప్రవక్తల గురించి ముందు ముందు మరింత తెలుసుకుందము.

ప్రవక్తలు హెచ్చరించినట్లుగానే, ఇశ్రాయేలు జయించటానికి ఒక దేశాన్ని దేవుడు లేవనెత్తాడు. క్రీ.పూ 722 లో, అష్షూరీయులు ఉత్తర రాజ్యంమైన ఇశ్రాయేలుపై దాడి చేశారు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

దుష్టత్వానికి మరియు క్రూరత్వానికి ఆష్షూరీయులు ప్రసిద్ధి చెందినవారు.

స్లయిడ్: ఆష్షూరీయులు ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలుపై దాడి చేశారు. అష్షూరు సామ్రాజ్యం అంతటా ఇశ్రాయేలు ప్రజలను చెదరగొట్టపడ్డారు.

ఆష్షూరీయులు సామ్రాజ్యంలోని అనేక ప్రాంతాలకు ఇశ్రాయేలు ప్రజలు చెదరగొట్టబడినందున, వారి ఐక్యత విచ్ఛిన్నమై, వారు త్వరగా కొత్త సంస్కృతికి అలవాటు పడ్డారు. వారు తమ హెబ్రీ గుర్తింపు తక్కువగా కలిగి విదేశీ దేవతలను అంగీకరించడం ప్రారంభమైనది. వారు ఆష్షూరీయులు సంస్కృతిలో కలిసిపోయారు మరియు. ఉత్తర రాజ్యంలోని ప్రజలు ప్రపంచ చరిత్రలో మళ్లీ కనపడలేదు.

ఈ ప్రజలను తరచుగా "కనిపించని పది గోత్రాలుగా" పిలుస్తారు. ఉత్తర రాజ్యం దేవుని ప్రవక్తల మాట వినక నాశనం చేయబడింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – తప్పిపోవుట

యోహాను 3:16; లూకా 19:10 – నశించిన (తప్పిపోయిన) వారిని వెదకి రక్షించుటకు యేసు వచ్చెను.

రెండవ అంశం - దక్షిణ రాజ్యం (యూదా)

రెహబాము మరియు ఇశ్రాయేలులోని రెండు గోత్రాలు (యూదా, బెంజమిను) దక్షిణ రాజ్యాన్ని ఏర్పరిచారని గుర్తుంది కదా. దక్షిణ రాజ్యమైన యూదాను 20 రాజులు పరిపాలించిరి. ఆ 20 రాజులలో ఎనిమిది రాజులు నీతిమంతులుగా వున్నారు, వారి పాలన కాలంలో కొంత భాగమైనా దేవుణ్ణి అనుసరించారు.

క్రీస్తుపూర్వం 722లో ఆష్షూరీయులు ఉత్తర రాజ్యాన్ని జయించారని ముందుగా తెలుసుకున్నాము. తరువాతి 100 సంవత్సరాలలో ప్రపంచ నాయకత్వలలో మార్పులు వచ్చాయి. ఈ కాలంలో, ఆష్షూరీయులు బబులోనీయుల చేతిలో ఓడిపోయినప్పుడు ప్రపంచ అగ్రనాయకత్వం మారింది.

ఉత్తర రాజ్యం కంటే దక్షిణ రాజ్యమైన యూదా కొంచెం మెరుగ్గా ఉన్న, చివరికి దేవుని నుండి ఇది కూడా దూరమైంది.

ఈ కాలంలో, ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలు ప్రజలకు ఏమి జరిగిందో వారికి గుర్తుచేయడానికి, ఇంకా దేవుని వైపు తిరిగిమని చెప్పి వేడుకోవడానికి దేవుడే ప్రవక్తలను పంపాడు. అయితే యూదా ప్రజలలో ప్రతివాడును తన తన ఇష్టానుసారముగా ప్రవర్తించుచువచ్చెను.

కాబట్టి, బాబులోనీయులు యూదాను ఓడించి, వారి ప్రజలలో చాలా మందిని చెరకు తీసుకెళ్లారు.

చెర మూడు విడతలుగా సంభవించింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

స్లయిడ్: క్రీ.పూ 605 మొదటి విడతలో 10,000 మంది అత్యంత ప్రముఖ వ్యక్తులు యూదా నుండి బాబులోనుకు (ఆధునిక ఇరాక్) చెర పట్టబడ్డారు. ఈ కాలంలోనే దానియేలు, షడ్రాకు, మెషాకు, అబెద్నెగోలు మరియు ఇతర ప్రముఖ పౌరులతో పాటు చాలా యువకులుగా చెరకు తీసుకొనిపెళ్లారు.
స్లయిడ్: క్రీ.పూ 597లో రెండవ విడత చెర జరిగింది. ఈ చెరలో ప్రధానంగా సంపన్న నిపుణులు మరియు హస్తకళాకారులు తీసుకొనిపోబడినారు. వారిలో యెహెజ్కేలు కూడా ఉన్నాడు.

స్లయిడ్: క్రీ.పూ 586లో చివరి విడత చెర జరిగింది. రాజైన నెబుకద్నెజరు యొక్క సైన్యం యెరుషలేమును సమూలంగా నాశనం చేసింది. ఈ ఆఖరి ముట్టడిలో సొలొమోను నిర్మించిన దేవాలయం ధ్వంసం చేయబడింది మరియు యెరుషలేము నగరం కాల్చబడింది. ఇది హెబ్రీ ప్రజలకు తీవ్ర విచారకరమైన కాలం.

అష్షూరు చెరకు మరియు బబులోను చెరకు మధ్య ఒక ముఖ్యమైన వ్యత్యాసం ఉంది. అష్షూరీయుల (ఉత్తర రాజ్యమైన ఇశ్రాయేలును స్వాధీనం చేసుకున్నవారు) భూమి అంతటా బందీలు చెదిరిగొట్టిరి, బాబులోనీయులు (దక్షిణ రాజ్యమైన యూదాను స్వాధీనం చేసుకున్నవారు) భూమి అంతటా బందీలను చెదరగొట్టలేదు. ఇది కొంతమంది హెబ్రీయులకు ఒక సంఘంగా ఏర్పడటానికి మరియు వారి ఐక్యతను నిలుపుకోవడానికి అలాగే తమ మత విశ్వాసాలను ఆచరించడానికి అంతే కాక వారి స్వంత దేవుణ్ణి ఆరాధించడానికి అవకాశం కల్పించింది. దానియేలుకు అతని స్నేహితులతో ఇదే జరిగింది. వారు కొంత వరకు యూదుల జీవితం నిలుపుకోగలిగారు. వారు ఒకరికొకరు కలిశారు మరియు చెరలో కూడా దేవునికి నమ్మకంగా ఉండాలని ఒకరినొకరు ప్రోత్సహించుకున్నారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – దానియేలు

1. దానియేలు 1:8 - దానియేలు జీవితం యేసు ప్రభువును ముందే సూచించడాన్ని మనం చూస్తాము. దానియేలు అన్యదేశంలో కూడా తన దేవునికి నమ్మకంగా ఉన్నాడు. దేవుణ్ణి అనుసరించడానికి రాజు ఆస్థానంలో అందించే విలాసాలు మరియు మంచి ఆహారాన్ని వదులుకున్నాడు. హెబ్రియులు 70 సంవత్సరాలు బందీలుగా వున్న తరువాత యెరూషలేముకు తిరిగి వస్తారని ప్రవక్త అయిన యిర్మీయా ప్రవచనం తనకు తెలుసు కాబట్టి ప్రభువుకు నమ్మకంగా ఉండమని ఇతరులను ప్రోత్సహించాడు.

2. లూకా 9:58 - అదే విదముగా, యేసు ప్రభువు భూమిపైకి వచ్చి, దేవునికి నమ్మకముగా ఉండి, తన అనుచరులకు కూడా అలాగే ఉండమని బోధించాడు. మరియు, దేవునికి నమ్మకంగా ఉండే విశ్వాసులకు మన స్వస్థలం, పరలోక వాగ్దానం వుందని ఆయన బోధించాడు. యేసు ప్రభువు కూడా ఇష్టపూర్వకంగా అన్య దేశంలో విలాసంతో కాక వినయంగా జీవించాడు.

### మూడవ అంశం - ఇశ్రాయేలుకు ప్రవక్తలు

ప్రవక్త అంటే కేవలం దేవుని దూత మాత్రమేనని అర్థం. దేవుడు ఇశ్రాయేలు మరియు యూదా దేశాలకు చెరలోకి వెళ్లక ముందు వారికి దూతలను పంపెను. వారు నిరీక్షణతో పాటు తీర్పు గురించి మాట్లాడారు. ప్రస్తుతం, మనము ఇశ్రాయేలు యొక్క ఉత్తర రాజ్యానికి పంపిన ప్రవక్తలను చూడబోతున్నాము.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

ముందు చెప్పినట్లుగా, ఇశ్రాయేలీయులు చెరలోకి వెల్లక ముందు తీర్పు గురించి హెచ్చరించడానికి ఇశ్రాయేలుకు దేవుడు ఇద్దరు ప్రవక్తలను పంపాడు.

**స్లయిడ్:** ఇశ్రాయేలుకు చెందిన ఈ ప్రవక్తలను ప్రీ-ఎక్సిలిక్ (చెరకు ముందు) ప్రవక్తలని పిలుస్తారు: అమోస్ మరియు హోషయా. చెరలోయి వెల్లక ముందు వారు ప్రవచించినందున వారిని ప్రీ-ఎక్సిలిక్ అని పిలుస్తారు. ఈ ఇద్దరు ప్రవక్తలు దేవుని నుండి తిరిగితే మీరు అన్యదేశంలో చెదరగొట్టబడుదురని హెచ్చరించారు. మళ్ళీ, ఈ ప్రజల చెదరగొట్టిన తరువాత ప్రపంచ చరిత్రలో కనుమరుగైరి.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – అపనమ్మకత్వం

హోషేయ 1:2; 1 కొరింథీయులకు 1:9 – ఇశ్రాయేలు దేవునికి నమ్మకత్వంగా లేకుండా ద్రోహం చేసినట్లే హోషేయ భార్య గోమెరు కూడా నమ్మకంగా లేకుండ తన భర్తకు ద్రోహం చేసింది. యేసు ప్రభువు చేసినట్లుగా, దేవుడు హోషేయకు తన భార్యను తిరిగి చేర్చుకొని క్రొత్త జీవితం ఇవ్వమని తెలియచేసెను. హోషేయ జీవితం తన ప్రజలైన ఇశ్రాయేలీయుల పట్ల దేవునికి ఉన్న నమ్మకమైన ప్రేమను సూచిస్తుంది, ఇది రాబోయే విమోచకుడైన యేసు ప్రభువుకు సూచనై యున్నది.

నాల్గవ అంశం - యూదాకు ప్రవక్తలు

దేవుడు ఉత్తర రాజ్యాన్ని తీర్పు గురించి ఏవిధంగా హెచ్చరించాడో అలానే, దయగల దేవుడు యూదాకు కూడా ప్రవక్తలను పంపాడు. ఇజ్రాయేలు వలె, పశ్చాత్తాపంతో దేవుని వైపు తిరిగి రాబోయే తీర్పు గురించి హెచ్చరించడానికి దేవుడు చెరలోకి వెళ్ళాక ముందే ప్రవక్తలను పంపాడు.

**స్లయిడ్:** యూదా యొక్క పూర్వ చెర ప్రవక్తలు: యోవేలు, యెషయా, మీకా, జెఫన్యా, హబక్కూకు మరియు యిర్మీయా

వారు బందీలుగా చెరలో ఉన్నప్పుడు, అన్య దేశంలో దేవునికి నమ్మకంగా ఉండలని వారిని ప్రోత్సహించడానికి మరియు వారు ఒకరోజు తిరిగి ఇంటికి వస్తారని గుర్తు చేయడానికి దేవుడు ప్రవక్తలను పంపించాడు.

**స్లయిడ్:** యూదా యొక్క చెర ప్రవక్తలు: విలాపవాక్యాలు (యిర్మీయా వ్రాసినవి), యెహెజ్కేలు, దానియేలు.

వీరిని చెర ప్రవక్తలు అని పిలుస్తారు, ఎందుకంటే చెరలో ఉన్నప్పుడు ప్రజలకు వారు ప్రవచించారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – నిరీక్షణ

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

2 కొరింథీయులకు 5:18-19 - దేవుడు మీ పాపంన్ని చూసి మిమ్ముమను తీర్పు తీర్చుటాడని ప్రవక్తలు హెచ్చరించారు. పాపం పరిష్కరించబడినప్పుడు, మనకి మరియు దేవునికి మధ్య ఉన్న అడ్డు తొలగిపోయి, మనకు గొప్ప నిరీక్షణ లభిస్తుంది. ప్రజలు చెరలో ఉన్నప్పుడు దేవునికి నమ్మకంగా ఉండమని ప్రోత్సహించబడ్డారు. ప్రవక్తల సందేశాన్ని మెస్సీయ సంపూర్ణంగా నెరవేరుస్తాడు. యేసు నమ్మదగినవాడు మరియు తండ్రియైన దేవునితో సమాదనానికి మన నిరీక్షణైయున్నాడు.

చెరలోని దానియేలు తన దేవునికి ప్రార్థించినందుకు సింహం గుహలో వేసిన కాలం. దేవుడు సింహాల నోళ్లు మూయగా దానియేలు రక్షించబడినప్పుడు, దానియేలు దేవుడు పరాక్రమవంతుడని తెలిసింది.

ఈ కాలంలోనే దానియేలు స్నేహితులు, షడ్రకు, మేషాకు మరియు అబేద్నెగో తమ దేవునికి తప్ప మరెవరినీ ఆరాధించమని నిరాకరించగా వారు మండుతున్న కొలిమిలో పడవేయబడ్డారు. మళ్ళీ, దేవుడు వారిని రక్షించాడు, వారి తలపై ఒక వెంట్రుక కూడా కాలిపోలేదు. దేవుడు మరల వారి దేశమంతట ప్రసిద్ధుడయ్యెను.

ఇశ్రాయేలీయులకు కాకుండా ఇతరులకు ప్రవక్తలుగా సేవచేసిన ముగ్గురు వ్యక్తులు బైబిల్లో పుస్తకాలను కలిగి ఉన్నారు, వారు:

**స్లయిడ్:** ఇతర ప్రవక్తలు:

ఎదోమీయులకు ప్రవక్త: ఓబద్యా

నీనెవేయులకు ప్రవక్తలు (నీనెవె అష్షూరు రాజధాని): యోనా మరియు నహూము

ఇప్పుడు, ప్రజలు 70 సంవత్సరాలు చెరలో ఉంటారని మరియు కోరెషు అనే రాజు ద్వారా విడుదల చేయబడతారని యిర్మీయా ప్రవక్త ప్రవచించాడు.

చెర తర్వాత కూడా దేవుడు ప్రవక్తలను ఇచ్చాడు వారి గురించి తదుపరి సెషన్‌లో తెలుసుకుందాము.

ప్రకారం, కోరెషు యూదులు యెరూషలేముకు తిరిగి వెళ్లడానికి అనుమతించడమే కాకుండా తమ ఆలయాన్ని మరియు మతపరమైన ఆచారాలను పునఃస్థాపించడానికి అనుమతించి, దానికి నిధులు సమకూర్చాడు.

దీనితో చెర యుగం ముగిసింది. గుర్తుంచుకోవలసిన కీలక వాక్యం ఏమిటంటే: చెడ్డ రాజులచే నడిపించబడిన ఇశ్రాయేలును మరియు యూదాను దేవుడు చెరలోకి పంపి వారికి న్యాయంగా తీర్పు తీర్చాడు.

నాలుగు కీలక అంశాలు:

1. ఉత్తర రాజ్యం (ఇశ్రాయేలు)
2. దక్షిణ రాజ్యం (యూదా)
3. ఇశ్రాయేలుకు ప్రవక్తలు

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## చెర

4. యూదాకు ప్రవక్తలు

**తిరిగి చెప్పు**

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## తిరిగి వచ్చుట

తిరిగి వచ్చుటకు సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం / ప్రార్థన:

**ప్రార్థించండి**

స్లయిడ్**:** తిరిగి వచ్చుట

స్లయిడ్**:** ముఖ్య వాక్యం: హెబ్రీ ప్రజలు చెర నుండి విడుదయ్యాక రాబోయే మెస్సీయ కోసం ఎదురుచూస్తూ మరికొందరు యెరూషలేమును పునర్నిర్మించడానికి తిరిగి వచ్చారు.

నాలుగు కీలక అంశాలు:

1. యెరుబ్బాబేలు (దేవాలయం)
2. ఎజ్రా (ప్రజలు)
3. నెహెమ్యా (ప్రాకారము)
4. నిబంధనల మధ్య

ప్రవక్తలు చెప్పినట్లుగా, పారశీక రాజైన కోరెషు హెబ్రీ ప్రజలలో కొంతమందిని యెరుషలేముకు తిరిగి వెళ్లడానికి అనుమతించాడు. ప్రజలను మూడు విడతలుగా చెరకు తీసుకెళ్లినట్లే, వారు కూడా మూడు విడతలుగా తిరిగి స్వదేశం వచ్చారు.

మొదటి అంశం - యెరుబ్బాబేలు (ఆలయం)

స్లయిడ్**:** సుమారుగా క్రీ. పూ 538లో యూదా గోత్రానికి అధిపతి అయిన యెరుబ్బాబేలు నాయకత్వంనా మొదటి సమూహం తిరిగి స్వదేశం వచ్చారు. అతను తనతో పాటు దాదాపు 50,000 మందిని తిరిగి యెరుషలేముకు తీసుకొని వచ్చాడు. **యెరుషలేముకు తిరిగి వచ్చిన తర్వాత యెరుబ్బాబేలు యొక్క ప్రధాన పని దేవుని ఆలయాన్ని పునర్నిర్మించడం. అతను ఆ కట్టడాన్ని ప్రారంభించాడు, కాని అప్పటికే ఆ భూమిలో నివసిస్తున్న ప్రజల నుండి వ్యతిరేకత రావడం వల్ల ఆలయ నిర్మాణం 16 సంవత్సరాలుగా నిలిపివేయబడింది.**

స్లయిడ్**:** దేవాలయాన్ని పూర్తి చేయమని చెప్పడానికి దేవుడు ఇద్దరు చెర తరువాత ప్రవక్తలైన హగ్గాయి మరియు జెకర్యాలను పంపాడు. ఈ ప్రవక్తలు చెర తర్వాత వచ్చారు కాబట్టి వారు చెర తర్వాత ప్రవక్తలు అన్నారు. దేవుని ఆలయాన్ని పునర్నిర్మించడం

## తిరిగివచ్చుట

యొక్క ప్రాముఖ్యతను ప్రవక్తలు యెరుబ్బాబేలుకు గుర్తు చేశారు. వారి మాటను బట్టి మరియు వారి ప్రోత్సాహంతో, యెరుబ్బాబేలు మరియు ప్రజలు తిరిగి పని ప్రారంభించి ఆలయాన్ని పూర్తి చేశారు.

సువార్త అనుసంధానం: ముఖ్య పదబంధం - దేవుని సన్నిధి

యెషయా 7:14; యోహాను 1:14 – దేవాలయము దేవుని సన్నిధి నివసించిన స్థలము. ఇది శరీరములో ఉన్న దేవుడైన యేసు ప్రభువు, తన ప్రజలతో అక్షరార్థంగా ఉన్న ఘడియను సూచిస్తుంది.

రెండవ అంశం - ఎజ్రా (ప్రజలు)

స్లయిడ్: క్రీ. పూ 458లో ఎజ్రా నేతృత్వంలో యెరుషలేముకు రెండవ విడతగా మరొక సమూహం తిరిగి వచ్చింది. ఎజ్రా ఒక యాజకుడు మరియు శాస్త్రి. ప్రజలు 70 సంవత్సరాలకు పైగా ఇశ్రాయేలు నుండి బయట ఉన్నందున దేవుణ్ణి ఎలా ఆరాధించాలో లేదా ఆలయ ఆరాధన ఎలా ఉంటుందో వారికి తెలియదు. ఎజ్రా యొక్క పని ఆధ్యాత్మిక విషయాలు మరియు బలుల ఆరాధన గురించి ప్రజలకు తెలియజేయడం. "...ఎజ్రా యెహోవా ధర్మశాస్త్రమును పరిశోధించి దాని చొప్పున నడచుకొనుటకును, ఇశ్రాయేలీయులకు దాని కట్టడలను విధులను నేర్పుటకును దృఢ నిశ్చయము చేసికొనెను," అని లేఖనాలు తెలియచేస్తూన్నాయి. (ఎజ్రా 7:10)

ఎజ్రా ప్రజలను మరియు యాజకత్వాన్ని, ఆలయాన్ని చూసుకునే వారిని, పునరుద్ధరించాడు.

సువార్త కనెక్షన్: కీలక పదబంధం - ప్రత్యామ్నాయ బలి

లేవీయకాండము 1:3-5; రోమ 8:1-4 - బలి ఆరాధన అంతా ఒక ప్రత్యామ్నాయ బలి పై ఆధారపడి వుంది. పాపం చేసిన వ్యక్తి స్థానంలో నిర్దోషమైన జంతువు మరణిస్తుంది. ఇది పాపరహితుడు, పాపాత్ముల కోసం మరణించిన యేసు ప్రభువును సూచిస్తుంది.

మూడవ అంశం - నెహెమ్యా (ప్రాకారం)

స్లయిడ్: నెహెమ్యా నేతృత్వంలో క్రీ.పూ 445లో మూడవ విడతగా ప్రజలు యెరుషలేముకు తిరిగి వచ్చారు. విరిగిన ప్రాకారాల కారణంగా యూదాకు తిరిగి వచ్చిన తన ప్రజలు కష్టాల్లో ఉన్నారని తెలుసుకున్నప్పుడు నెహెమ్యా పారశీక రాజు అర్తహషస్తతో నమ్మదగిన స్థానం కలిగి ఉన్నాడు.

ఇప్పుడు, నెహెమ్యా తిరిగి వచ్చి యెరుషలేము చుట్టూ గోడను పునర్నిర్మించడానికి అనుమతి కోసం పారశీక రాజును కోరగా, అది ఆయనకు మంజూరు చేయబడింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## తిరిగి వచ్చుట

అప్పటికే, ఆలయం పునర్నిర్మించబడింది మరియు ఆలయంలో దేవుడిని ఎలా ఆరాధించాలో ప్రజలకు నేర్పించారు. అయినప్పటికీ, యెరుషలేము ఇప్పటికీ నగర ప్రాకారం రక్షణ లేదు. కోట గోడలు మరియు ద్వారాలు దేవుని ప్రజలను కాపాడతాయి కాబట్టి ఇది చాలా పెద్ద విషయం. లోపలికి వచ్చేవాటికి మరియు బయటికి వెళ్ళేవాటికి ద్వారాలు మరియు గోడలు కాపలాగా ఉంటాయి. ఇది దేవుని ప్రజలను ప్రమాదం నుండి రక్షించడానికి మరియు అతని ప్రజలను హృదయంలో పరిశుద్ధంగా ఉండడానికి ఒక మార్గమైయున్నది. ఇది బలానికి మరియు గౌరవానికి సంకేతం కూడ వుంది.

నెహెమ్యా తిరిగి వచ్చిన తర్వాత, అతను నష్టాన్ని పరిశీలించి ఉత్తమంగా ఎలా పునర్నిర్మించాలనే దానిపై వ్యూహరచన చేశాడు. నెహెమ్యా ఎంచుకున్న వ్యూహం నాకు చాలా ఇష్టమైనది. అతను ప్రజలను సమీకరించాడు మరియు వారు పట్టణ ఉమ్మడి ప్రయోజనానికి కట్టుబడి ఉన్నారు. యాజకులకు కొన్ని ద్వారాలు కేటాయించబడ్డాయి మరియు వారు కలిసి పనిచేశారు, ప్రతి వ్యక్తికి ఒక గోడ భాగాన్ని కేటాయించారు. చాలా మంది తమ సొంత ఇంటికి దగ్గరగా ఉన్న గోడ భాగాన్ని మరమ్మతులు చేసి నిర్మించాలని కోరడం జరిగింది. ప్రతి ఒక్కరూ తన వంతు కృషి చేయడంతో, నిరంతర వ్యతిరేకత ఉన్నప్పటికీ, గోడ కేవలం 52 రోజుల్లో అద్భుతంగా పునర్నిర్మించబడింది.

ఇప్పుడు ఆలయం పునర్నిర్మించబడింది, మరియు ప్రజలకు ఆధ్యాత్మిక విషయాలు తిరిగి నేర్పబడినాయి మరియు ప్రాకారం కూడా పునర్నిర్మించబడింది. ఒక్కసారి అంతా సవ్యంగా జరిగితే, ప్రజలు దేవునికి బదులు తమను తాము నమ్ముకొని తమ పాత మార్గాల్లోకి వెళ్లడానికి ఎక్కువ సమయం పట్టలేదు.

పాత నిబంధనలో చివరి ప్రవక్త మలాకీ. అతను చెర తరువాత ప్రవక్త. ప్రజలను దేవుని వైపుకు తిరిగి రమ్మని (3:7) మరియు దేవుడు వారి హృదయాలను పునరుద్ధరించుతాడని ఆయన బోధించాడు (4:6). 400 సంవత్సరాల మౌనానికి ముందు దేవుడు తన ప్రజల కోసం ఇచ్చిన చివరి పదాలు, "నేను నిన్ను ప్రేమిస్తున్నాను." (1:2) ఇది యేసు ప్రభుని సందేశం - ఆయన మనలను ప్రేమిస్తున్నాడు మరియు మనలను పునరుద్ధరించును!

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - పని కొనసాగించుట

1. నెహెమ్యా 13:6, 30-31 – చివరికి, నెహెమ్యా యెరుషలేము నుండి బబులోను రాజైన అర్తహషస్త వద్దకు తిరిగి వెళ్లాడు. అతను వెళుతూ తన పనిని కొనసాగించడానికి ఇతరులను నియమించాడు.

2. మార్కు 16:19, మత్తయి 28:18-20 - యేసు ప్రభువు పరలోకానికి ఆరోహణమైనట్లే, ఆయన వెళుతూ తన పని కొనసాగేలా ఆయన గురించి అందరికీ ప్రకటించడానికి ఆయన శిష్యులకు (మరియు మనకు!) నియమించెను.

మలాకీ గ్రంథం కొత్త నిబంధన ప్రారంభమవడానికి 400 సంవత్సరాల ముందు వుండి, పాత నిబంధనను ముగిస్తుంది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## తిరిగివచ్చుట

నాల్గవ అంశం - నిబంధనల మధ్య

ఈ 400 - సంవత్సరాల కాల వ్యవధిని "నిబంధనల మధ్య" లేదా "నిశ్శబ్ద సంవత్సరాలు" అని తరచుగా పిలుస్తారు, ఎందుకంటే ఈ సంవత్సరాలకు సంబంధించి లేఖనాలలో ఏమీ నమోదు చేయబడలేదు మరియు ఈ కాలంలో ప్రవక్తల నుండి మనం వినలేము..

అయినప్పటికీ, దేవుడు ఇంకా తన పని తాను చేస్తూ వున్నాడు. లౌకిక చరిత్ర నుండి చూస్తే ప్రపంచ నాయకత్వం మళ్లీ మారిందని మనకు తెలుసు..

అలెగ్జాండర్ ది గ్రేట్ నేతృత్వంలోని గ్రీకులు పారశీకులను ఓడించారు.

గ్రీకులు పరిపాలిస్తున్నప్పుడు, వారికీ తెలియకుండానే మెస్సీయ రాకకు పునాది వేయడం ప్రారంభించారు.

గ్రీకులు గ్రీకు సంస్కృతిని అనుసరించేలా, గ్రీక్ భాష మాట్లాడేలా ప్రతి ఒక్కరినీ బలవంతం చేశారు. గ్రీకు పాలనలో ఉన్న ఎవరితోనైనా సంభాషించె విధముగా ప్రజలకు ఇది సాధారణ భాష అయింది.

రోమీయులు గ్రీకులను ఓడించినప్పుడు ప్రపంచ నాయకత్వం మళ్లీ మారింది.

ప్రపంచ నాయకత్వం - అష్షూరు, బబులోను, పారశీక, గ్రీకు మరియు రోము

రోమీయుల నేతృత్వంలో వారికి తెలియకుండానే భూమి అంతట మరియు సముద్రం అంతటా ప్రయాణ మరియు రహదారి వ్యవస్థలను కట్టుట ద్వారా ప్రయాణం సులభతరం చేయుట ద్వారా రాబోయే మెస్సీయ కోసం లోకం మరింత సిద్ధపరిచిరి.

మెస్సీయ వచ్చినప్పుడు ఈ విషయాలన్ని సహాయపడతాయి: సాధారణ భాష ద్వారా వాక్యం అర్థం చేసుకోవచ్చు మరియు ప్రజలు సులభంగా ప్రయాణించవచ్చు, వాక్యాన్ని వ్యాప్తి చేయవచ్చు.

రోమీయులు కఠినంగా ప్రవర్తిస్తూ అణచివేసేవారు, అలానే ఆ కాలంలో రాజకీయ మరియు మత నాయకులు కూడా అలానే ఉన్నారు.

ఈ సమయంలో రాజకీయ నాయకులు మక్కబీయులు మరియు జెలట్లు.

పరిసయ్యులు మరియు సద్దూకయ్యులు మత పెద్దలుగా ఉన్నారు. వారు తమ ప్రజలపై అనేక అనవసరమైన నియమ నిబంధనలను పెట్టారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - మార్గం సిద్ధపరచుడి

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## తిరిగి వచ్చుట

యిర్మీయా 29:11 – ఆ కాలంలోని సైనిక, రాజకీయ, మత పెద్దలు తెలియకుండానే మెస్సీయ కోసం మార్గం సిద్ధపరిచిరి.

ప్రజలు అణచివేయబడిరి గనుక వాగ్దాన మెస్సీయ కోసం ఎదురుచూస్తూ ఉండెను. పాత నిబంధన మెస్సీయ రాకతో తెచ్చే విమోచన యొక్క గొప్ప నిరీక్షణతో ముగుస్తుంది.

ఇప్పుడు మనము పాత నిబంధన అంతటిని చూస్తూ వచ్చాము!

దీనితో తిరిగి వచ్చుట (స్వదేశం) అనే యుగం ముగుస్తుంది. గుర్తుపెట్టుకోవలసిన, కీలక వాక్యం ఏమిటంటే: హెబ్రీ ప్రజలు చెర నుండి విడుదలయ్యారు, మరికొందరు రాబోయే మెస్సీయ కోసం ఎదురుచూస్తూ యెరూషలేమును పునర్నిర్మించడానికి తిరిగి వచ్చారు.

నాలుగు కీలక అంశాలు:

1. యెరుబ్బాబేలు (దేవాలయం)
2. ఎజ్రా (ప్రజలు)
3. నెహెమ్యా (ప్రాకారం)
4. నిబంధనల మధ్య

తిరిగి చెప్పునది

మీ సమూహమంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

హోంవర్కు: ఈ వారం పాటు ఇంటికి వెళ్ళాక ఈ యుగాల గురించి మరెవరికైనా చెప్పమని సమూహాన్ని సవాలు చేయండి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## క్రొత్త నిబంధన పుస్తకాల యొక్క పరిచయం

### మీకు బోధించడంలో సహాయపడే అంశాలు

1. కొన్ని గమనికలు రచయిత యొక్క వ్యక్తిగత నేపథ్యాన్ని తెలియజేస్తాయి. అనుసరించడానికి తేలికగా ఉండటానికి వీడియోలతో పాటు వీటిని స్క్రిప్ట్‌లోను వ్రాసాము. మీ స్వంత వ్యక్తిగత కథనాలు లేదా వ్యాఖ్యలు వర్తిస్తాయి అన్నప్పుడు సంకోచించక ఉపయోగించుకొనుడి.

2. **బండ** అక్షరాలు మీ కోసం చర్య పదాలని తెలుసుకొనుడి. ఉదాహరణకు, బండ అక్షరాలు "**ప్రార్థన**" అని వుంటే అది ప్రార్థించమని మీకు సంకేతం ఇచ్చింట్లు అర్థంచేసుకోవాలి. బండ అక్షరాలు “**స్లయిడ్**” అని చెబితే, అది PowerPoint స్లయిడ్ చెయ్యమని సంకేతం ఇచ్చింట్లు అర్థంచేసుకోవాలి.

3. ఆకుపచ్చ రంగు హైలైట్ చేయబడిన వాక్యాలు మరియు పదాలు పార్టీసిపెంట్ గైడ్‌లో చేర్చబడిన భాగాలను సూచిస్తాయి.

4. అండర్‌లైన్ చేయబడిన ఆకుపచ్చని హైలైట్ చేసిన పదాలు ఖాళీలను పూరించడానికి సమాధానాలు.

5. అవలోకనం స్క్రిప్టులోని ఆకుపచ్చ వాక్యాలను ఉన్న విధంగానే చదవండి, తద్వారా పాల్గొనేవారు ఖాళీలను పూరించగలరు. ఈ ప్రధాన వాక్యాలు కథాంశాన్ని ఒకదానితో ఒకటి కలపడానికి సహాయపడతాయి.

6. సువార్తను అనుసందానించు పాయింట్లు నీలం రంగులో హైలైట్ చేయబడ్డాయి. ఆదికాండము నుండి ప్రకటన వరకు బైబిలు అంతటా యేసు ఎలా ముందుగా సూచించబడ్డాడు, ప్రవచించబడ్డాడు, ప్రతిబింబించబడ్డాడు మరియు ధృవీకరించబడ్డాడు అని చూపించడానికి ఇవి ముఖ్యమైన అనుసందనాలు. ప్రతి సువార్త అనుసందాన విభాగాన్ని సంగ్రహించడానికి ఒక కీలక పదం లేదా పదబంధాన్ని జోడించాము. కీలక పదం మరియు బైబిలు రేఫరెన్సులు పార్టిసిపెంట్ గైడ్‌లో పాల్గొనేవారి గైడ్‌లో ఇవ్వబడినాయి, మీరు ఈ అంశాలను క్లుప్తంగా తెలుసుకోవాలి.

7. మీ స్వంతంగా అనేక సువార్త అనుసందానాలను కనుగొంటారనే ఆశతో ప్రతి విభాగంలో మీ కోసం కనీసం ఒక సువార్త అనుసందానం ఇవ్వబడింది.

వర్క్‌బుక్ పై సూచనలు:

1. మీ పుస్తకంలో మొదటి యుగాన్ని తెరవండి. ప్రతి యుగానికి, ఒక ముఖ్య వాక్యం, నాలుగు ముఖ్య పాయింట్లు మరియు మ్యాప్‌ని ఉపయోగించాము.

## క్రొత్త నిబంధన పుస్తకాల యొక్క పరిచయం

2. సువార్త కనెక్షన్ పేజీ మధ్యలో ఉంటుంది. సువార్త అనే పదానికి శుభ వార్త అని అర్థం. ఇక్కడ సువార్త అంటే యేసుక్రీస్తు ప్రభు యొక్క జీవితం, మరణం, పునరుత్థానం మరియు ఆరోహణ, అలాగే ఆయనను రక్షకునిగా స్వీకరించే వారి జీవితం మరియు నిత్యత్వం గురించి సూచిస్తుంది. రాబోయే మెస్సీయ గురించి ప్రవచించే ప్రవచనాలు మరియు రాబోయే క్రీస్తును ముందుగా సూచించిన కథలు మరియు వ్యక్తులను పాత నిబంధనలో మనము తెలుసుకొన్నాము.

   యేసు ప్రభువును దీర్ఘకాలంగా ఎదురుచూస్తున్న మెస్సీయగా నిర్ధారించే సువార్త కనెక్షన్‌ల కోసం కొత్త నిబంధనలో మనం చూడబోవుచున్నము.

   a. మెస్సీయ గురించి చెప్పబడిన ప్రతి ప్రవచనానికి యేసుక్రీస్తు పరిపూర్ణ నెరవేర్పు అని మనం చూస్తాము. (100% ఖచ్చితత్వం)
   b. యేసు ప్రభువు ఈ ప్రవచనాలను నెరవేర్చడాన్ని చూసిన ఆయన అనుచరులను ప్రత్యక్ష సాక్షులుగాను మరియు వారు ఆయన నిజంగా మెస్సీయ అని ప్రకటించిరని చూడగలం.
   c. యేసు తన కుమారుడని దేవుడు ప్రకటించడం మనం చూస్తాం.
   d. యేసు తాను దేవుని కుమారుడని ప్రకటించుకొనుట మనం చూస్తాం.

3. మనం ఎక్కడ ఉన్నాం: పాత నిబంధన 400 సంవత్సరాల నిశ్శబ్దంతో ముగిసింది, దానిని “నిబంధనల మధ్య” అని పిలుస్తారు. ఈ 400 సంవత్సరాలలో దేవుడు “నిశ్శబ్దంగా” కనిపించినప్పటికీ, రాబోయే మెస్సీయ కోసం ఆయన ఇంకా పని చేస్తూ మార్గాన్ని సిద్ధం చేస్తున్నాడని ఇప్పుడు మనం తెలుసుకోవచ్చు. ఈ సమయంలో, యూదా ప్రజలు అణచివేయబడి రక్షకుని కోసం ఎదురు చూస్తున్నారు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## క్రొత్త నిబంధన పుస్తకాల యొక్క పరిచయం

## కొత్త నిబంధన పుస్తకాలకు పరిచయం కోసం స్క్రిప్ట్

స్వాగతం / ప్రార్థన:

ప్రార్థించండి

ప్రారంభిద్దాం!

**స్లయిడ్:** కొత్త నిబంధన 27 పుస్తకాలతో రూపొందించబడింది.

ఈ 27 పుస్తకాలు మూడు రకాల పుస్తకాలుగా విభజించబడ్డాయి:

1. **స్లయిడ్:** చారిత్రాత్మకమైనది
2. **స్లయిడ్:** పత్రికలు/లెటర్స్
3. **స్లయిడ్:** ప్రవచనాత్మకమైనది

**స్లయిడ్:** ఐదు చారిత్రక పుస్తకాలు: మత్తయి, మార్కు, లూక, యోహాను, అపోస్తులకార్యాలు.

చారిత్రాత్మక పుస్తకాలలో మొదటి నాలుగు పుస్తకాలు సువార్తలు. యేసు క్రీస్తు జననం, జీవితం, పరిచర్య, మరణం, పునరుత్థానం మరియు ఆరోహణను గురించి నాలుగు వేర్వేరు రచయితలు లిఖించారు. ప్రతి రచయితకు ఒక ప్రత్యేక దృక్పథంతోను మరియు విభిన్న ప్రేక్షకుల కొరకు రాసిరి.

సమిష్టిగా, వారు యేసు ప్రభువును ఎక్కువగా చూపిస్తారు.

1. మత్తయి - యేసుక్రీస్తును రాజుగా సూచిస్తు, యూదులకు వ్రాయబడింది.
2. మార్కు - యేసుక్రీస్తును సేవకునిగా సూచిస్తూ రోమా/అన్యజనుల ప్రేక్షకులకు వ్రాయబడింది.
3. లూకా - యేసు ప్రభువును మానవునిగా సూచిస్తూ అన్యజనుల ప్రేక్షకులకు వ్రాయబడింది.
4. యోహాను - యేసును ప్రభువుగా సూచిస్తూ ప్రతి ఒక్కరికి/లోకమంతటికి వ్రాయబడింది.

చివరి చారిత్రక పుస్తకం అపోస్తులకార్యాలు -

## క్రొత్త నిబంధన పుస్తకాల యొక్క పరిచయం

5. అపోస్తులకార్యాలు - లూకాచే వ్రాయబడింది మరియు సువార్తలు ఎక్కడ వదిలి పెట్టినాయో అక్కడ నుండి ప్రారంభమైనది. అపొస్తలకార్యముల గ్రంధ్ధం పెంతెకోస్తులో పరిశుద్ధాత్మ రాకడ, ఆదిమ సంఘ స్థాపన మరియు దేవుని వాక్యం ప్రభలమగుటను గూర్చి తెలియజేస్తుంది.

స్లయిడ్: 21 పత్రికలు/ఉత్తరాలు

21 పత్రికలు/ఉత్తరాలలో మొదటి 13 పుస్తకాలు (రోమా నుండి ఫిలేమోను వరకు) పౌలు గారు రాసినందున వాటిని పౌలు పత్రికలు అని పిలుస్తారు.

తరువాతి ఎనిమిది పుస్తకాలు (హెబ్రియులకు నుండి యూదా వరకు) సార్వత్రిక పత్రికలగా పిలుస్తారు ఎందుకంటే అవి పౌలు పత్రికలు మాదిరిగా ఒక వ్యక్తికొ లేదా ఒక సంఘానికో కాదు కానీ సార్వత్రిక ప్రేక్షకులను ఉద్దేశించినవి.

స్లయిడ్: ఒక ప్రవచనాత్మక పుస్తకం: ప్రకటన గ్రంధ్ధం

బైబిల్ యొక్క చివరి పుస్తకం ప్రవచనాత్మకమైన ప్రకటన గ్రంధ్ధం. ఇది భవిష్యత్తులో ఏమి జరుగుతుందో మరియు క్రీస్తు భూమికి తిరిగి వచ్చినప్పుడు అతని రెండవ రాకడ గురించి బోధిస్తుంది. ఆయనను సువార్తలలో బాధింపబడిన సేవకునిగా చూశాము అయితే ప్రకటనలో, ఆయనను న్యాయాధిపతిగా, యోధుడిగా మరియు జయించే రాజుగా చూస్తాము.

స్లయిడ్: కొత్త నిబంధన సంఘటనల భౌగోళికతను చూపుతున్న మ్యాప్.

భూమి యొక్క భౌగోళిక స్థితికి మూల విషయంగా నీటి భాగాలు చూపడం ద్వార ప్రారంభిద్దాం, ఎందుకంతే ఇవి మారవు: మధ్యధరా సముద్రం, గలిలీ సముద్రం (మ్యాప్‌కి ఉత్తరం వైపున ఉన్న పెద్ద నీటి భాగం), యొర్ధను నది మరియు మృత సముద్రం (మ్యాప్కి దక్షిణ చివరలో ఉన్న పెద్ద నీటి భాగం.)

క్రొత్త నిబంధన పర్యావలోకనం వీలైనంత సరళంగా తెలుసుకోవడానికి, మనము కొత్త నిబంధన యొక్క కథాంశాన్ని ఆరు వేర్వేరు యుగాలుగా లేదా కాలవ్యవధులుగా విభజించి అధ్యయనం చేయబోతున్నాము.

స్లయిడ్: కొత్త నిబంధన యొక్క ఆరు యుగాలు యేసు ప్రభుని ప్రారంభ సంవత్సరాలు, యేసు పరిచర్య, యేసు యెరుషలేములోకి రాజుగా ప్రవేశం, చర్చి, సువార్త వ్యాప్తి మరియు ఇప్పుడు మరియు రాబోయేవి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

**యేసు ప్రభుని ప్రారంభ సంవత్సరాలకు సంబంధించిన స్క్రిప్ట్**

స్వాగతం/ప్రార్థన:

**ప్రార్థించండి**

స్లయిడ్: యేసు ప్రభుని ప్రారంభ సంవత్సరాలు

స్లయిడ్: ముఖ్య వాక్యం: ప్రవక్తలు ముందే చెప్పినట్లుగా, యేసు ప్రభువు బేత్లెహేములో జన్మించిన శరీరదారియైన దేవుడు.

నాలుగు కీలక అంశాలు:

1. వాగ్దానం చేయబడిన బప్తీస్మమిచ్చు యోహాను జననం.
2. మరియమ్మ మరియు దేవదూత
3. యేసు జననం
4. దేవాలయంలో యేసు

మొదటి అంశం – వాగ్దానం చేయబడిన బప్తీస్మమిచ్చు యోహాను జననం

సువార్త కనెక్షన్: ముఖ్య పదం -: ముందుగా వచ్చువాడు

యెషయా 40:3 - దేవుడు మెస్సీయ కొరకు ముందుగా వచ్చువాన్ని పంపుతాడని ప్రవచించబడిందని మనం చూస్తాము, అతను ప్రభువు కోసం ప్రజలను సిద్ధం చేయడానికి ప్రభువుకు ముందు వెళ్తాడు.

దేవుని దృష్టికి యథార్థవంతుడైన జెకర్యా అనే యాజకుడు యెహోవా మందిరంలోకి వెళ్లి ధూపం వేయడానికి చీటిలతో ఎంపిక చేయబడి, యెరూషలేము దేవాలయంలో యాజకత్వం చేస్తున్నప్పుడు, అక్కడకు గాబ్రియేలు అనే ప్రభువు దూత కనిపించి ఎలిజబెతు, అనేక సంవత్సరాలుగా బిడ్డలులేని గొడ్రాలైన అతని భార్య, మీదటికి ఒక కుమారుని కంటుందని అతను యోహాను అని పిలువబడతాడని చెప్పాడు.

ప్రత్యేకంగా యోహాను జీవితం మెస్సీయ కోసం మార్గాన్ని సిద్ధపరచడానికి ఉద్దేశించబడింది. (లూకా 1:76-77)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

జెకర్యా తన సేవా కాలం ముగిసినప్పుడు, యెరూషలేమును విడిచిపెట్టి, యూదా దేశంలోని కొండ ప్రాంతమైన హెబ్రోను (heb-ron) లోని తన ఇంటికి తిరిగి వెళ్లాడు. ఇంటికి వెళ్ళినప్పుడు ఎలిజబెతు గర్భవతి అయింది.

ఎలిజబెత్‌కు మరియ అనే యవనస్థురాలైన బంధువు ఉంది. దేవుని ఎంతో దయ పొందుకొన్న అమ్మాయి మరియ.

రెండవ అంశం – మరియ మరియు దేవదూత: లూకా 1:26-38

మరియ నజరేతులో నివసించే ఒక చిన్న అమ్మాయి. ఆమెకు యోసేపు అనే వ్యక్తితో నిశ్చితార్థం జరిగింది. మరియ, యోసేపు నిశ్చితార్థానికి చట్టపరంగా కట్టుబడి ఉన్నారు కానీ ఇంకా భార్యాభర్తలుగా జీవించలేదు. యోసేపు, మరియ ఇద్దరూ రాజైన దావీదు సంతానం.

ఎలిజబెతు గర్భం దాల్చిన ఆరవ నెలలో, దేవుడు గాబ్రియేలు దేవదూతను మరియ వద్దకు పంపి, ఆమెకు ఒక కుమారుడు జన్మించునని చెప్పాడు. మరియ, ‘‘నేను కన్యను నాకు ఇది ఎలా జరుగును?’’ అని అడిగింది.

సర్వోన్నతుని శక్తి నిన్ను కమ్ముకొనును పుట్టబోయేది పరిశుద్ధుడైన దేవుని కుమారుడు, మీరు ఆయనకు యేసు అనే పేరు పెట్టుదురని దేవదూత మరియతో చెప్పాడు.

నేను ప్రభువు దాసురాలను, నీ మాట చొప్పున జరుగునుగాక" అని మరియ పలికింది. మరియ గర్భవతి అయిన వార్త యోసేపుకు తెలిసింది. నీతిమంతుడైన యోసేపు ఆమెను ప్రజలందరి ఎదుట అవమానపరచనోల్లక, ఆమెను రహస్యంగా విడనడాలని నిర్ణయించుకొనెను.

అయితే ప్రభువు దూత అతనికి కలలో కనిపించి, ఆమె పరిశుద్ధాత్మ వలన గర్భం ధరించింది కనుక ఆమెను తన భార్యగా చేర్చుకొనమని చెప్పాడు.

ఆ శిశువుకు యేసు అను పేరు పెట్టుదువు మరియు అతను తన ప్రజలను వారి పాపాల నుండి రక్షిస్తానని దేవదూత యోసేపుతో చెప్పాడు. యెహోవా దూత తనకు ఆజ్ఞాపించినట్లు యోసేపు చేశాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - రాజవంశం

1. యిర్మీయా 23:5, రోమ 1:3 - దావీదు వంశం నుండి మెస్సీయ జన్మించునని ప్రవచించబడినట్లుగా యోసేపు, యేసు ప్రభువుకు చట్టబద్ధమైన తండ్రి మరియు తల్లి అయిన మరియమ్మ రాజైన దావీదు వంశస్థులు.

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

2. యెషయా 7:14 – యెషయాలో 700 సంవత్సరాల క్రితం ప్రవచించబడినట్లుగా, యేసు తల్లి మరియ ఒక కన్య, మరియు ఆమె కుమారుని పేరు “ఇమ్మానుయేలు” అని చెప్పబడింది, దీని అర్థం “దేవుడు మనకు తోడు”.

3. యోహాను 1:1-14 - దేవుడు శరీరదారియై మన మధ్య నివసించుచున్నాడని చెప్పుచున్నది.

పాత నిబంధన ప్రవచనం యేసు ప్రభుని జీవితంలో నెరవేరడాన్ని మనం చూడటం ప్రారంభించాము. ఇది ప్రారంభం మాత్రమే!

మూడవ అంశం - యేసు జననం: లూకా 2:1-7

స్లయిడ్: ఇప్పుడు మరియ మరియు యోసేపు నజరేతులో నివసిస్తున్నారు - (మ్యాప్‌లో నజరేతు ఎక్కడ ఉందో గమనించండి.)

ఆ దినములలో కైసరు ఔగుస్తు రోమ నాయకుడని, సర్వలోకమునకు ప్రజాసంఖ్య వ్రాయవలెనని ఆయన ఆజ్ఞ ఆజ్ఞాపించేనని బైబిల్లోని లూకా 2లో తెలియచేస్తుంది. ప్రతి వ్యక్తి తన స్వగ్రామానికి వెళ్ళి తన పేరు నమోదు చేయించుకొనవలెను. యోసేపు స్వస్థలం బెత్లెహేము, దీనిని దావీదు పట్టణం అని కూడా పిలుస్తారు, ఎందుకంటే ఇది రాజైన దావీదు జన్మస్థలం.

స్లయిడ్: యోసేపు నిండు గర్భిణితో ఉన్న తనకు కాబోయే భార్య అయిన మరియను బెత్లెహేమ్‌కు (నజరేతుకు దక్షిణంగా 70-మైళ్ల ప్రయాణం) తీసుకెళ్లాడు. ఇక్కడే బిడ్డ జన్మించే సమయం వచ్చింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – బెత్లెహేము

మీకా 5:2 - ఈయనే ఏలబోవువాడు ...పురాతన కాలము మొదలుకొని శాశ్వతకాలము ప్రత్యక్ష మగువాడు ...బేత్లెహేములో పుడతాడని మీకా ప్రవచించాడు.

ఏ హోటళ్లలోనూ/సత్రాల్లోనూ వారికి చోటు దొరకలేదు. కాబట్టి వారు అందుబాటులో ఉన్న వాటిలోకి వెళ్ళేను. యేసుక్రీస్తు అత్యంత నిరాడంబరమైన పరిస్థితులలో లోకానికి వచ్చాడు.

అతను జంతువులు నివసించే పశువుల పాకలో జన్మించాడు, ఎందుకంటే అతను జంతువులు తినే తొట్టిలో ఉంచబడ్డాడని మనకు తెలుసు. మనిషిగా అవతరించడానికి, మనతో గుర్తించబడటానికి, మానవులుగా మన పోరాటాలను అర్థం చేసికొడానికి యేసు తనను తాను తగ్గించుకున్నాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం – సమాదనానికి రాజు

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

యెషయా 9: 6 - యేసు పుట్టడానికి ఏడు వందల సంవత్సరాల ముందు యెషయా ఇలా వ్రాశాడు, ''మనకు శిశువు పుట్టెను ...ఆశ్చర్యకరుడు ఆలోచనకర్త బలవంతుడైన దేవుడు నిత్యుడగు తండ్రి సమాధానకర్తయగు అధిపతి అని  అతనికి పేరు పెట్టబడును.''

మరియమ్మ , యోసేపు ఆ నిశ్శబ్ద ప్రదేశంలో ఈ బిడ్డ పుట్టుకను మేము మాత్రమే అని భావించి ఉండవచ్చు, కానీ దేవదూతలు, ఆకాశములు మరియు నక్షత్రాలు కూడా ఈ పవిత్ర శిశువును బట్టి సంతోషిస్తు, ప్రకటిస్తున్నా యని లేఖనం ద్వారా మనం తెలిసికొనవచ్చు.

ఆ రాత్రి పొలాల్లో గొర్రెల కాపరులకు దేవదూత ప్రత్యేక్షమై ''ఇదిగో ప్రజలందరికిని కలుగబోవు మహా సంతోషకరమైన సువర్తమానము. దావీదు పట్టణమందు నేడు రక్షకుడు మీ కొరకు పుట్టి యున్నా డు, ఈయన ప్రభువైన క్రీస్తు దీనికిదే మీకానవాలు; ఒక శిశువు పొత్తిగుడ్డలలతో చుట్ట బడి యొక తొట్టిలో పండుకొనియుండుట మీరు చూచెదరని  వారితో చెప్పెను.'' (లూకా 2:10-12)

గొఱ్ఱెల కాపరులు తమకు చెప్పబడినట్లుగానే వెళ్లి యేసును కనుగొన్నా రు. గొర్రెల కాపరులు సంతోషించి, దేవుణ్ణి స్తుతించి మహిమపరచారు.

తూర్పు నుండి జ్ఞానులు తూర్పు దిక్కున ఒక నక్షత్రాన్ని చూసి యూదుల రాజును కనుగొని, ఆరాధించడానికి యెరుషలేముకు వచ్చారు. (మత్తయి 2:16)

జ్ఞానులు యేసు కోసం వెతుకుతూ యెరూషలేముకు వచ్చారు. ఆ దినాలలో యూదయను పాలించూచున్న గొప్ప హేరోదు ఆ కొత్త రాజు గురించిన వార్త విని చాలా కలత చెందాడు. మేము కూడా ఆ యేసును ఆరాడించునట్లు మీరు ఆ రాజును కనుగొని ఎక్కడ ఉన్నాడో నాకును తెలియజేయమని జ్ఞానులకు చెప్పాడు. కాని అతని సింహాసనాకి అడ్డు వచ్చిన ఈ పిల్లవాడిని చంపడంమే అతని నిజమైన ఉద్దేశ్యం.

జ్ఞానులు శిశువును కనుగొని పూజించిరి. యేసు ఉన్న ప్రదేశాన్ని చెప్పాడానికి హేరోదు వద్దకు తిరిగి వెళ్లవద్దని కలలో హెచ్చరించబడినందున, వారు తమ ఇంటికి వేరొక మార్గంలో తిరిగి వెళ్లారు.

గొర్రెల కాపరులు మరియు జ్ఞానులు యేసును ఆరాధించడానికి వచ్చారని గమనించండి. ధనవంతులకు మరియు పేదవారికి, అల్పులకు మరియు ఉన్నతులకు, సమీపంలో ఉన్న మరియు దూరంగా ఉన్న అందరికీ యేసు ఎలా అందుబాటులో ఉంటాడో తెలిపే చిత్రం ఇది.

స్లయిడ్:  యేసును చంపాలనే హేరోదు ఉద్దేశం గురించి యోసేపుకు కలలో హెచ్చరించబదినవాడై మరియమ్మను మరియు యేసును భద్రంగా ఐగుప్తుకు తీసుకెళ్లాడు.

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

విషాదకరమైనదేమనగా, యేసు ఎక్కడ ఉన్నాడో జ్ఞానులు తనకు చెప్పలేదని హేరోదు గ్రహించి, బెత్లెహేము ప్రాంతంలోని రెండు సంవత్సరాల కంటే తక్కువ వయస్సు ఉన్న మగపిల్లలందరినీ చంపమని ఆదేశించాడు.

హేరోదు చనిపోయిన తర్వాత, హోషేయ 11:1లో ప్రవచించినట్లుగా దేవుడు తన కుమారుడిని ఐగుప్తు నుండి బయటకు పిలిచాడు.

స్లయిడ్**:** యోసేపు, మరియమ్మ మరియు యేసు నజరేతుకు తిరిగి వచ్చారు మరియు ఇక్కడే యేసు పెరిగారు.

యేసు చిన్ననాటి సంవత్సరాల గురించి చాలా తక్కువగా తెలుసు, అయితే యోసేపు వడ్రంగిగా పనిచేశాడని మరియు మరియమ్మకు ఎక్కువ మంది పిల్లలు ఉన్నారని తెలుస్తుంది.

నాల్గవ అంశం - దేవాలయంలో యేసు: లూకా 2:41-52

మనం యేసును 12 సంవత్సరాల వయస్సులో మళ్ళీ చూస్తాము.

స్లయిడ్**:** ప్రతి సంవత్సరం, యేసు కుటుంబం, అనేక ఇతర యూదు కుటుంబాలతో కలిసి పస్కా పండుగను జరుపుకోవడానికి యెరుషలేముకు వెళ్ళారు. ఇది నిర్గమఖండంలో ఉన్నట్లుగా ఇది అసలైన పస్కను గుర్తుచేసే వార్షిక పండుగ.

మోషే ఐగుప్తు బానిసత్వం నుండి హెబ్రీ ప్రజలను నడిపిస్తున్నప్పుడు వందల సంవత్సరాల క్రితం అసలైన పస్క జరిగింది. ఫరో హెబ్రీ ప్రజలను వెళ్లనివ్వలేదు, కాబట్టి వెళ్లడానికి తిరస్కరించిన ప్రతిసారి దేవుడు తన ప్రజలను విడుదల చేయడానికి ఒక తెగులు పంపాడు.

మొత్తం పది తెగుళ్లు, అయితే ఆఖరి తెగులు హెబ్రీ ప్రజలను విడుదల చేయడానికి ఫరోను ఒప్పించింది. ఈ తెగుల్లో, నిర్దోషమైన గొర్రెపిల్లను చంపి దాని రక్తం వాటి గుమ్మం మీద పోయాలని సూచనలున్నాయి. మరణ దూత ఐగుప్తు గుండా వెళ్ళి ఏ కుటుంబం అయితే దేవుని సూచనలను పాటించలేదో వారి మొదటి కొడుకు చంపబడ్డాడు. ఎవరి గృహాలు రక్తంతో కప్పబడలేదో, మరణ దూత వారి గృహం దాటి వెళతాడు. కాబట్టి, వారి కుమారులు రక్షించబడతారు. అందుకే, అది మొదటి పస్కా.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం – పస్కా గొర్రెపిల్ల

ఈ పస్కా గొఱ్ఱెపిల్ల రాబోయే, పాపరహితమైన దేవుని గొర్రెపిల్లను (యేసు పిలవబడినట్లుగా) సూచిస్తుంది, దీని రక్తం శాశ్వతంగా పాపాన్ని కప్పివేసి మనలను రక్షిస్తుంది.

1కొరింథీయులకు 5:7 - క్రీస్తు మన పస్కా గొర్రెపిల్ల అని తెలియచేస్తుంది ...

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని తొలి సంవత్సరాలు

ఇక్కడ యేసు, 12 ఏళ్ల బాలుడుగా పస్కాను జరుపుకోవడానికి వేలాది మందితో ఉన్నాడు. ఇది యేసు స్వయంగా తానే భవిష్యత్తు పస్కా గొర్రెపిల్లగా అవ్వడానికి పస్కా కొరకు రిహార్సల్ లాంటిది.

పస్కా పండుగ ముగియగానే, కుటుంబ సభ్యులు మరియు స్నేహితుల ఇంటికి తిరిగి వచ్చిరి. ఒక రోజు ప్రయాణంలో, మరియమ్మ మరియు యోసేపు తమతో యేసు లేడని గ్రహించి, వారు అతని కోసం వెతుకుతూ యెరూషలేముకు తిరిగి వచ్చారు. మూడు రోజుల తర్వాత, మరియమ్మ, యోసేపు దేవాలయంలో యేసును కనుగొన్నారు.

వారికి తెలియక, ''తన తండ్రి ఇంటిలో'' తనను వెతకడం యేసుకు ఆశ్చర్యంగా అనిపించింది. దేవాలయం అనేది భూమిపై దేవుని సన్నిధి, కాబట్టి యేసు తన తండ్రితో దేవాలయం ఉండటం సహజమైనది.

యేసు తన తల్లిదండ్రులకు విధేయత చూపి వారితో ఇంటికి తిరిగి వెళ్ళెనని మనం లేఖనంలో చూస్తాము. యేసు జ్ఞానమందును, వయస్సునందును, దేవుని దయయందును, మనుష్యుల దయయందును వర్ధిల్లుచుండెను. (లూకా 2:52)

దీనితో యేసు ప్రారంభ సంవత్సరాలు అని పిలువబడే యుగం ముగించబడింది. గుర్తుంచుకోవలసిన ప్రధాన వాక్యం ఏమిటంటే: ప్రవక్తలు ముందే చెప్పినట్లుగా, యేసు ప్రభువు బేత్లెహేములో జన్మించిన శరీరదారియైన దేవుడు.

నాలుగు కీలక అంశాలు:

1. వాగ్దానం చేయబడిన బప్తిస్మమిచ్చు యోహాను జననం
2. మరియమ్మ మరియు దేవదూత
3. యేసు జననం
4. దేవాలయంలో యేసు

**తిరిగి చెప్పునది**

మీ సమూహమంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి.

ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని పరిచర్య

### యేసు పరిచర్యకు సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం/ప్రార్థన:

ప్రార్థించండి

స్లయిడ్: యేసు పరిచర్య

స్లయిడ్: ముఖ్య వాక్యం: యేసు తన పరిచర్యను 30 సంవత్సరాల వయస్సులో ప్రారంభించి, పాడైన మన లోకానికి నిరీక్షణను యిస్తానన్న దేవుని వాగ్దానాన్ని నెరవేర్చాడు.

నాలుగు కీలక అంశాలు:

1. యోహాను ప్రభువు మార్గాన్ని సిద్ధం చేయుట
2. యేసు బాప్తీస్మం
3. యేసు శోధించబడుట
4. బోధనలు/అద్భుతాలు

మొదటి అంశం - యోహాను ప్రభువు మార్గాన్ని సిద్ధం చేయుట: లూకా 3:1-18

చాలా సంవత్సరాల తర్వాత జెకర్యా మరియు ఎలిజబెతుల కుమారుడైన యోహానును మళ్లీ చూస్తాము. అతను ప్రభువు మార్గాన్ని సిద్ధం చేయడానికి ఒక నిర్దిష్ట ఉద్దేశ్యంతో జన్మించాడని గుర్తుంచుకోవాలి.

ఆయన పెద్దవాడై పశ్చాత్తాపం గురించి, పాపం నుండి శుద్ధి చేయబడుట గురించి బోధించి, గొప్పది జరగబోతోంది కాబట్టి వారికి బాప్తిస్మం ఇచ్చి ప్రజలకు పరిచర్య చేశాడు. బాప్టిస్మం ఇచ్చు యోహాను పని ప్రజలను యేసు వైపు చూపడం. పాపం గురించి పశ్చాత్తాపడితే యేసు ప్రభువు వారి పాపాన్ని తీసివేస్తాడని చెప్పి వారి హృదయాలను సిద్ధం చేసుకోవడానికి వారికి సహాయం చేశాడు. వారి హృదయాలు పశ్చాత్తాపపడితే యేసును స్వీకరించడానికి వారు సిద్ధంగా ఉన్నారని చెప్పవచ్చు.

అతని బోధ వలన, యూదా గ్రామీణ ప్రాంతాల నుండి మరియు జెరూసలేం నుండి చాలా మంది తమ పాపాలను ఒప్పుకొని యోర్దను నదిలో బాప్తిస్మం పొందిరి.

## యేసు ప్రభుని పరిచర్య

బాప్తిస్మమిచ్చు యోహాను పశ్చాత్తాపాన్ని బోధించేవాడు మరియు తనకు స్వంత అనుచరులు ఉన్నారు. అతనే మెస్సీయా అని చాలా మంది అనుకొనేవారు. అతను క్రీస్తును కాదని సులువుగా ఒప్పుకున్నాడు. మరియు అతను రాబోయే వాని గురించి నిరంతరం చెప్పుచు, అతని చెప్పులు విప్పడానికి అనర్హుడను కానని చెప్పెను.

యోహాను తాను నీళ్లతో బాప్తిస్మం ఇచ్చుచున్నాను, అయితే నా వెనుక వచ్చుచున్నవాడు నా కంటే శక్తివంతుడు ఆయన పరిశుద్ధాత్మతో బాప్తిస్మం ఇచ్చునని వారితో చెప్పెను.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – ప్రకటించుట

యెషయా 40:3 - యోహాను గురించిన ప్రవచనం యెషయా 40:3లో యొక్క నెరవేరింది "యెహోవాకు మార్గము సరాళము చేయుడి అను స్వరం." ఇది యేసును ప్రభువుగా సూచిస్తోంది.

రెండవ అంశం - యేసు బాప్తీస్మం: లూకా 3:21-22

స్లయిడ్: యేసు ప్రభువు 30 సంవత్సరాల వయస్సులో యోహాను చేత బాప్తిస్మం తీసుకోవడానికి యోర్దను నదికి వెళ్ళేను.

యేసు నీళ్లలో నుండి పైకి వచ్చినప్పుడు, ఆకాశం తెరవబడి దేవుని ఆత్మ పావురంలా దిగివచ్చి, ''ఈయన నా ప్రియ కుమారుడు, ఈయన యందు నేను ఆనందించుచున్నను" అని ఆకాశం నుండి దేవుని స్వరం వినబడేను. ఇది మనలను సువార్త అనుసంధానానికి మళ్లిస్తుంది.

సువార్త (కనెక్షన్) అనుసంధానం: ముఖ్య పదబంధం - దేవుని ఆమోదం

లూకా 3:21-22 - ఇక్కడ ముగ్గురు వ్యక్తులలో దేవుని సంపూర్ణతను మనం చూడవచ్చు - తండ్రి అయిన దేవుడు, కుమారుడు అయిన దేవుడు మరియు పరిశుద్ధాత్మ అయిన దేవుడు. యేసు తన కుమారుడని దేవుడే ధృవీకరిస్తున్నాడు.

ఈ నీటి బాప్తీస్మం అనేది యేసు యందు విశ్వాసానికి మరియు నమ్మకానికి బహిరంగ చిహ్నమై ఉండేను. బాప్తీస్మం అనేది గుర్తింపును సూచిస్తుంది. బాప్తీస్మం పొందిన యూదులు తాము పశ్చాత్తాపం చెంది దేవుని వైపు తిరగవలసిన అవసరాన్ని గుర్తించి, తమ జీవితాల్లో యేసును అంగీకరించి, అనుసరిస్తామని బహిరంగ ప్రకటన చేస్తున్నారు.

యేసు పాపం చేయలేదని మనకు తెలుసు - తండ్రి అయిన దేవుని మరియు పరిశుద్ధాత్ముని నిర్ధారణ ద్వారా అతని బాప్తీస్మం ఆయనను క్రీస్తుగా గుర్తించింది. పశ్చాత్తాపం మరియు దేవుని యందు యదార్ధండా జీవించడం అనేది యోహాను సందేశ ఒప్పందం. రక్షకుని పాత్రకు తనను తాను సమర్పించుకోనుటకు, బహిరంగ పరిచర్య ప్రారంభానికి బహిరంగ ప్రకటనైయుండెను.

## యేసు ప్రభుని పరిచర్య

యోహాను 3:30లో, బాప్తిస్మం ఇచ్చు యోహాను తన శిష్యులకు యేసు హెచ్చవలసియున్నది, నేను తగ్గవలసి యున్నదని చెప్పెను.

మూడవ అంశం - యేసు యొక్క శోధన: లూకా 4:1-13

స్లయిడ్: యేసు ప్రభువు పరిశుద్ధాత్మతో నింపబడి బాప్తీస్మం తీసుకొనిన వెంటనే అపవాది చేత శోదించబడటానికి (ఆత్మచేత) అరణ్యమునకు నడిపించబడెను. ఆయన అరణ్యంలో ఆహారం మానివేసి 40 రోజులు ఉపవాసం ఉండేను.

బైబిల్లో, 40 అనే సంఖ్య తరచుగా పరీక్ష/శ్రమతో ముడిపడి ఉంటుంది. కొన్ని ఉదాహరణలు నోవాహు జలప్రళయం - 40 పగళ్లు మరియు 40 రాత్రులు వర్షం కురిసింది. అలాగే, అది నిజంగా పాలు తేనెలు ప్రవహించు దేశమో కాదో చూడటానికి యెహోషువ వేగులవారిని వాగ్దాన దేశంలోకి పంపినప్పుడు వారు 40 రోజులు అక్కడ ఉన్నారు. వాగ్దాన దేశంలోని వీరులను జయించుట సాధ్యపడదని భావించిన అవిశ్వాసులైన ఇశ్రాయేలీయులు 40 సంవత్సరాలు ఎడారిలో తిరిగారు.

కాబట్టి యేసు 40 రోజులపాటు అరణ్య జీవితం చాలా ముఖ్యమైనది - ఈ సమయంలో, యేసు ప్రభువును అన్నీ విధాలుగు అపవాది శోధించాడు, నేడు మనలను కొన్ని విధాలుగా శోధిస్తున్నాడు. (లూకా 4

1. శారీరక సౌఖ్యం - యేసు ప్రభువు 40 రోజులు ఉపవాసం ఉన్నందున ఆయన ఆకలిగొనేనని మనకు తెలుసు. అపవాది వచ్చి ఆయనను అతని బలహీనతలో ఆహారం కొరకు, శారీరక సౌఖ్యం కొరకు శోధించాడు. శోధకుడు "ఈ రాళ్లు రొట్టెలగునట్లు ఆజ్ఞాపించు మనెను,'' అందుకాయన "మనుష్యుడు రొట్టెవలన మాత్రము కాదుగాని దేవుని నోటనుండి వచ్చు ప్రతిమాటవలనను జీవించును అని వ్రాయబడియున్నదనెను."
2. శక్తి మరియు విజయం - తరువాత, శోధకుడు యేసు దృష్టి మరల్చడానికి దేవాలయ శిఖరమున నిలువబెట్టి, నిజంగా నీవు ఎవరో నిరూపించుకో - నీవు దేవుని కుమారుడ వైతే క్రిందికి దుముకుము ఆయన నిన్ను గూర్చి తన దూతల కాజ్ఞాపించును, నీ పాదమెప్పుడైనను రాతికి తగులకుండ వారు నిన్ను చేతులతో ఎత్తికొందురని వ్రాయబడియున్నదని ఆయనతో చెప్పెను." అందుకు యేసు "ప్రభువైన నీ దేవుని నీవు శోధింపవలదని" వ్రాయబడి యున్నదని వానితో చెప్పెను.

3. ప్రాపంచిక ప్రభావం/స్వయం-సమృద్ధి - చివరగా, శోధకుడు యేసుకు లోక రాజ్యాలన్నింటిపై ఆధిపత్యం, అధికార ఆశ చూపించాడు. ఇది యేసు ప్రభువును మన కొరకు పడవలసిన శ్రమలను, మరణాన్ని దాటవేసి, లోకాన్ని పరిపాలించడానికి అనుమతించేది. యేసు చేయవలసిందల్లా అపవాధికి వంగి ఆరాధించడమే. యేసు వానితో "సాతానా, పొమ్ముప్రభువైన నీ దేవునికి మ్రొక్కి ఆయనను మాత్రము సేవింపవలెను అని వ్రాయబడియున్నదనెను." దానితో, సాతాను ఆయనను విడిచి వెళ్ళాడు, మరియు దేవదూతలు ఆయనకు పరిచర్య చేసిరి.

## యేసు ప్రభుని పరిచర్య

యేసు యొక్క శోధన ఆయన మనతో గుర్తించుకొనిన మరొక మార్గం. శోధనను ఎలా జయించాలో కూడా అతను చూపించాడు. దేవుని వాక్యమను ఖడ్గముతో శోధనలను పోరాడాలని యేసు ప్రభువు మనకు బోధించాడు. (ఎఫెసీయులు 6:17) దయచేసి గమనించండి, యేసు దేవుని వాక్యంతో పోరాడేను, కాబట్టి మనం కూడా అలాగే దేవుని వాక్యమను ఖడ్గముతో పోరాడాలి.

దేవుని వాక్యం దేవుని అధికారాన్ని కలిగియుంది కాబట్టి శోధనను జయిస్తుంది. శోధనపై ఎలా విజయం సాధించాలో యేసు ప్రభువు మనకు ఆదర్శంగా నిలిచాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - విజయం

రోమీయులకు 5:12; 1 కొరింథీయులకు 15:21 – యేసు ప్రభువు ఆదామువలె శోధింపబడ్డాడు, అయితే యేసు శోధనకు లొంగలేదు. కాబట్టి, యేసు ప్రభువును గొప్ప ఆదాము అని లేదా నిజమైన ఆదాము అని సూచిస్తారు. మనిషి చేయలేనిది యేసు ప్రభువు చేశాడు.

దేవుని ప్రియమైన ఇశ్రాయేలు అరణ్యంలో శోధించబడెను. వారు సణిగి దేవునికి అవిధేయులయ్యారు. అయితే, యేసు అరణ్యంలో శోధించబడిననూ, శోధనపై విజయం సాధించాడు. వారు తమకు తాముగా చేయలేనిది, యేసు వారి తరపున సంపూర్ణంగా చేసాడు.

యేసు ప్రభువు అపవాధి పై విజయం తర్వాత శిష్యులను ఏర్పరచుకొని, ఉత్తరాన గలిలయ దేశానికి వెళ్లారు.

నాల్గవ అంశం - బోధన / అద్భుతాలు

యేసు ప్రజలకు బోధించుచూ, అద్భుతాలు చేయుచు వెళ్ళేను, కానీ అతను ఒంటరిగా చేయలేదు. యేసు ప్రభువ్ 12 మంది అనుచరులను నియమించుకొని వారు "మనుషులను పట్టు జాలరులు" అవుతారని చెప్పి, వారిని శిష్యులుగా పిలిచెను.

స్లయిడ్: 12 మంది శిష్యులు: అంద్రెయ, బర్తొలొమయి, జెబెదయి కుమారుడగు యాకోబు, జెబెదయి కుమారుడగు యోహాను, అల్పయి కుమారుడగు యాకోబు, తద్దయియను మారుపేరుగల లెబ్బయి, మత్తయి, పేతురు, ఫిలిప్పు, సీమోను, తోమ మరియు యూదా.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని పరిచర్య

**యేసు ప్రభువు 12 మంది సామాన్య శిష్యులతో ఎక్కువ సమయం గడిపాడు. యేసు ప్రభువు వారితో సంబంధం కొరకు తన జీవితాన్ని పెట్టుబడి వారిలో పెట్టాడు మరియు తన తండ్రి, దేవుని గురించిన సత్యాన్ని పెట్టుబడి పెట్టాడు. వారు భవిష్యత్తులో చర్చికి పునాది రాళ్లు కాబోతున్నారని ఆయనకు తెలుసు.**

స్లయిడ్**:** యొర్ధను నదికి తూర్పు వైపున ఉన్న గలిలయ, సమరయ, యూదయ మరియు పెరియా ప్రాంతాలలో యేసు మరియు ఆయన శిష్యులు ప్రయాణించి పరిచర్య చేసిన గుర్తు ఉన్న ప్రాంతాలను మనం చూస్తాము.

యేసు ప్రభుని పరిచర్య 30 సంవత్సరాల వయస్సులో ప్రారంభమైంది. మరియు యేసు 33 సంవత్సరాల వయస్సులో శిలువ వేయబడ్డాడు. ఆ మూడు సంవత్సరాల పరిచర్యలో, యేసు ప్రభువు, అతని శిష్యులు ఈ ప్రాంతాలలో అనేక సార్లు ప్రయాణించారు. యేసు పాత నిబంధన గ్రంథాలు (యూదులకు పాత నిబంధన గురించి బాగా తెలుసు) లేదా ఉపమానాలు (అన్యజనులకు) ఉపయోగించడం ద్వారా ప్రజలకు బోధించాడు.

ఉపమానం అనేది ఆధ్యాత్మిక పాఠాన్ని వివరించే ఒక సాధారణ కథ. యేసు ప్రభువు ప్రజలకు సుపరిచితమైన దృష్టాంతాలను ఉపయోగించాడు, ఉదా, యేసు ద్రాక్షతోటను చూపిస్తూ, అక్కడ అతను ద్రాక్షావల్లిగాను మరియు మనము తీగలముగా దృష్టాంతంగా బోధించేను. జీవించడానికి మరియు ఫలించటానికి మనం అతనితో కనెక్ట్ అయి ఉండాలని బోధించేను. జీవించడానికి మరియు సమృద్ధి కోసం తీగ ద్రాక్షావల్లితో అనుసంధానించవలసిన అవసరాన్ని ప్రజలు స్పష్టంగా చూడగలిగారు. ప్రజలకు ఆయన అవసరం గురించి ఆయన చెపుచున్నది వారు చూశారు. సమాజ మందిరాలలో, పర్వతాలలో మరియు ఇళ్లలో గుండ వెళ్లినప్పుడు వాటిని దృష్టాంతంగా తీసుకొని బోధించాడు.

యేసు తాను బోధించినట్లుగా అధికారంతో మాట్లాడెను. మరియు ఆయన బోధల ద్వారా అనేక మంది దేవుణ్ణి తెలుసుకున్నారు. ఆయన చేసిన అద్భుతాలు ఆయన నిజంగా మెస్సీయ అని ధృవీకరించాయి.

ఆయన చేసిన అద్భుతాలు సహజాతీతమైనవి. అవి యేసు ప్రభువును కరుణాగాల వానిగా, శక్తిమంతునిగా, అధికారం కల్గిన మెస్సీయగా చూపించాయి.

యేసు బోధలు, అద్భుతాలు ఎల్లప్పుడూ తండ్రియైన దేవుణ్ణి సూచిస్తాయి. అతని అద్భుతాలలో, యేసు కరుణగలవాడని, అధికారం గలవాడని మరియు శక్తి గలవాడని చూశాము, దాని ద్వారా ఆయనే క్రీస్తు అని నిరూపించబడేను. ప్రవచనాల నెరవేర్పు ద్వారా యేసు తానే నిజమైన మెస్సీయ అని చూపించేను.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - అద్భుతాలు

యెషయా 35:5-6 - ఇక్కడ యెషయా రాబోయే మెస్సీయ గురించి ఇలా ప్రవచించెను, ''గ్రుడ్డివారి కన్నులు తెరవబడును చెవిటివారి చెవులు విప్పబడును. కుంటివాడు దుప్పివలె గంతులువేయును మూగవాని నాలుక పాడును.''

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని పరిచర్య

అనేక అద్భుతాలలో కొన్నింటిని, అవి ఎక్కడ జరిగాయో మనం చూడబోతున్నాం.

స్లయిడ్: కపెర్నహూము ప్రాంతాన్ని గుర్తించి ప్రారంభిద్దాం - (Ca-pern-EH-um) - యేసు పరిచర్య సంవత్సరాల్లో ఇది గలిలీ ప్రాంతంలో ఆయన నివాసం వలె ఉండేది..

స్లయిడ్: ఆయన కానాలో మొదటి అద్భుతం చేసెను - కానా చుట్టూ ఒక పెట్టెను గీయండి (KAY-nah). యేసు ప్రభువు అతని శిష్యులతో ఒక వివాహ వేడుకలో ఉండగా, అక్కడ ద్రాక్షారసం అయిపోయింది. వివాహానికి ఆతిథ్యమిచ్చిన వారిపట్ల యేసు కనికరం చూపాడు. ఆయన రాతి బానాలను నీటితో నింపమని, ఆ నీటిని ద్రాక్షరసంగా మార్చాడు - మంచి ద్రాక్షరసం. ఇది శిష్యులు చూసిన మొదటి అద్భుతం అప్పుడు యేసుపై వారి విశ్వాసం పెరిగింది.

స్లయిడ్: బెత్సైదా పట్టణం చుట్టూ ఒక గీతను గీయండి (యోహాను 6:5). యేసు 5,000 మందికి ఆహారం ఇవ్వడం అత్యంత ప్రసిద్ధి చెందిన అద్భుతాలలో ఒకటి. యేసు పెద్ద జనసమూహాన్ని చూసి, వారిపై జాలిపడి వారి రోగులను స్వస్థపరిచాడు. ఆయన వారికి ఆహారం పంచి పెట్టాలనుకున్నప్పుడు, శిష్యులు తమకు దొరికిన ఐదు రొట్టెలు, రెండు చేపలు యేసు వద్దకు తీసుకువచ్చారు. యేసు వాటిని తీసుకొని పరలోకం వైపు చూసి, తండ్రి అయిన దేవునికి కృతజ్ఞతలు తెలిపి, రొట్టె విరిచెను. 5,000 మంది పురుషులు (మరియు కుటుంబాలు) ఆహారం తిని సంతృప్తి చెందగా, ఆహారం ఇంక మిగిలినది. యేసు శక్తివంతుడు మరియు ఆయన సరిపోయినంత మాత్రమే కాదు, ఆయన చాలినంత కంటే ఎక్కువ. ప్రజలు శారీరకంగా ఆకలితో ఉన్నప్పుడు, వారితో ‘‘జీవాహారము నేనే’’ జీవితానికి నిజమైన మూలం అని చెప్పాడు. ప్రజలు పదే పదే శారీరకంగా ఆకలితో ఉంటే, యేసు వారి ఆత్మీయ ఆకలిని వారి జీవాహారముగా నిరంతరం తీర్చుతాడు. (యోహాను 6:35)

స్లయిడ్: యెరికొ చుట్టూ ఒక గీతా గీయండి. (లూకా 18:35) యేసు యెరికొ దగ్గరికి రాగానే, ఒక గుడ్డివాడు రోడ్డు పక్కన కూర్చుని అడుక్కుంటూ ఉన్నాడు. గుంపులు గుంపులుగా వెళ్లడం విన్న ఆ వ్యక్తి ఏమి జరుగుతోందని అడిగాడు. గుంపులో ఉన్న ప్రజలు, ‘‘నజరేయుడైన యేసు అటుగా వెళ్తున్నాడు’’ అని అతనితో అన్నారు. గుడ్డివాడు, ‘‘యేసు, దావీదు కుమారుడా, నన్ను కరుణించుము!’’ అని కేకలు వేశాడు. యేసు అతనితో, ‘‘నేను నీకేమి చేయ గోరుచున్నావు?’’ అని అడిగాడు. ‘‘ప్రభువా, చూపు పొందగోరుచున్నా’’ నని జవాబిచ్చాడు. వెంటనే వాడు చూపుపొంది దేవుని మహిమపరచుచు ఆయనను వెంబ డించెను. మనిషికి భౌతిక దృష్టి మాత్రమే కాదు, ఆధ్యాత్మిక దృష్టి కూడా ఇవ్వబడింది. మళ్ళీ, యేసు చేసిన అద్భుతాలు ఆయన నిజమైన దేవుడని మరియు ఆయన శక్తిమంతుడు మరియు దయగలవాడని ధృవీకరించాయి.

దీనితో యేసు పరిచర్య అని పిలువబడే యుగం ముగుస్తుంది. గుర్తుంచుకోవలసిన ప్రధాన వాక్యం ఏమిటంటే: యేసు ప్రభువు తన పరిచర్యను 30 సంవత్సరాల వయస్సులో ప్రారంభించి, పాడైన మన లోకానికి నిరీక్షణను యిస్తానన్న దేవుని వాగ్దానాన్ని నెరవేర్చాడు.

నాలుగు కీలక అంశాలు:

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని పరిచర్య

1. యోహాను ప్రభువు మార్గాన్ని సిద్ధం చేయుట
2. యేసు బాప్తీస్మం
3. యేసు శోధించబడుట
4. బోధనలు/అద్భుతాలు

తిరిగి చెప్పునది

మీ సమూహమంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

హోంవర్కు: ఈ వారం పాటు ఇంటికి వెళ్ళాక ఈ యుగాల గురించి మరెవరికైనా చెప్పమని సమూహాన్ని సవాలు చేయండి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

యేసు విజయోత్సవ సంబంధించిన స్క్రిప్ట్

స్వాగతం/ప్రార్థన:

ప్రార్థించండి

స్లయిడ్: యేసు విజయోత్సవం

స్లయిడ్: ముఖ్య వాక్యం: దీనితో యేసు ప్రభుని విజయోత్సవం అనే యుగం ముగుస్తుంది. గుర్తుంచుకోవలసిన కీలక వాక్యం: యేసు మరణించి సమాధిచేయబడి పునరుత్థానుడై పాస్కా గొర్రెపిల్లకి ప్రవచన నెరవేర్పు అయ్యాడు.

నాలుగు కీలక అంశాలు:

1. ఆకరి భోజన సంస్కరణ
2. మరణం/సమాధి/పునరుత్థానం
3. పునరుత్థానం అనంతరం కనిపించిన ప్రదర్శనలు
4. ఆరోహణం

నేపథ్య సమాచారం: యేసు తన శిష్యులతో ఆకరి పస్కాను జరుపుకోవడానికి వెళుతున్నారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - నెరవేర్పు

జెకర్యా 9:9 - ప్రవచన నెరవేర్పుగా పస్కా వారంలో యేసు గాడిద పిల్ల మీద యెరూషలేములో ప్రవేశించాడు. ఇది యేసు వినయాన్ని సూచిస్తుంది. అతను వినయపూర్వకమైన సేవకుడిగా యెరూషలేములోకి వచ్చాడు. దీనిని విజయోత్సవ ప్రవేశం అంటారు.

అనేక మంది యేసే మెస్సీయ అని విశ్వసించి ఆయనను అనుసరించినందున, మత పెద్దలకు అసూయ కల్గింది మరియు భయపడ్డారు. ప్రధాన యాజకులు, పెద్దలు యేసును చంపడానికి పథకం వేశారు.

# Teacher's Script
# Jesus' Triumph

యేసు 12 మంది శిష్యులలో ఒకరైన యూదా ప్రధాన యాజకుల వద్దకు వెళ్లి, యేసును తమకు అప్పగించడానికి అతనికి ఏమి చెల్లిస్తారని అడిగాడు. యాజకులు అతనికి 30 వెండి నాణేలు ఇచ్చారు, ఇది ఒక బానిస ధర, ఇది జెకర్యా 11:12లోని ప్రవచన నెరవేర్పు. క్రీస్తుకు ద్రోహం చేస్తూ యేసును వారికి అప్పగించడానికి యూదా సమయం కోసం ఎదురుచూస్తూ ఉన్నాడు.

మొదటి అంశం– ఆకరి భోజన సంస్కరణ: లూకా 22:14-22

యేసు తన శిష్యులతో పస్కా భోజనం లేదా ఆకరి భోజనం జరుపుకోబోతున్నాడు. యేసు ప్రభువు వాటిని సిద్ధం చేయడానికి పేతురు మరియు యోహానులను ముందుగా పంపాడు మరియు వారు ఒక ఇంటి పై మేడగదిలో ఒక స్థలాన్ని సిద్ధం చేశారు.

యేసు మరియు ఆయన శిష్యులు బల్ల దగ్గర సగం పడుకొని భోజనం చేశారు. ఈ రాత్రి తన ప్రియమైన శిష్యులతో కలిసి ఉండాలనుకున్నందున ఈ భోజనం యేసుకు ముఖ్యమైనది. ఈ భోజన సమయంలో, ఆయన వారితో ఇలా చెప్పాడు:

1. అతని నిర్ణీత సమయం వచ్చింది
2. ఒకడు అతనిని అప్పగించును
3. ఇతరులు చెల్లాచెదురై పోతారు
4. వారు వెళ్ళలేని స్థలానికి అతను వెల్లును (యోహాను 13:33), కానీ ఒక రోజున వారు ఆయన వద్దకు వెళతారు (యోహాను 13:36)
5. సూర్యోదయానికి ముందు మూడుసార్లు ఆయనను యెరగనని చెపుతావని పేతురుతో అన్నాడు
6. ఒకరినొకరు ప్రేమించుకోవాలని వారికి ఆజ్ఞాపించాడు (యోహాను 13:34)

యేసు ఒక రొట్టె తీసుకొని, కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, ఆ రొట్టె విరిచి, తన శిష్యులకు ఇచ్చి, "తీసుకొని తినండి, ఇది నా శరీరం" అని చెప్పాడు.

అప్పుడు ఆయన పాత్రను తీసుకుని, కృతజ్ఞతాస్తుతులు చెల్లించి, ఆ పాత్రను తన శిష్యులకు అందించి, "మీరు దానిని త్రాగండి. ఇది … పాప క్షమాపణ నిమిత్తము అనేకుల కొరకు చిందింపబడిన నా రక్తము." (మత్తయి 26:26-28)

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - కమ్యూనియన్

1. నిర్గమకాండము 12:34 - ఇది రాబోయేదానికి ముందుచూపు - యేసు శరీరం నలుగగొట్టబడింది మరియు ఆయన రక్తం చింధించబడింది. వారు తీసుకున్న ద్రాక్ష రసం , ఐగుప్తులోని దేవుని ప్రజలను బానిసత్వం నుండి రక్షించిన గొర్రెపిల్ల రక్తాన్ని గుర్తు చేస్తుంది. గీసుకుపోయిన, పొడవబడిన పులియని రొట్టెను (పులిసినది పాపాన్ని సూచిస్తుంది)

## యేసు ప్రభుని విజయోత్సవం

వారు తిన్నారు. ఆయన మనలను పాపపు బానిసత్వం నుండి విడిపించడానికి తగిలిన గాయాలు, కొరడా దెబ్బలు పాపం లేని యేసు ప్రభువును సూచిస్తుంది.

2. యోహాను 3:16 - ఆయన మనలను ప్రేమించినందున మన కొరకు ఇష్టపూర్వకంగా బాధలు అనుభవించి మరణించాడు. పవిత్ర కమ్యూనియన్‌లో పాల్గొనడం ద్వారా ఇప్పుడు కూడా ఈ బలిని గుర్తుంచుకోవాలని చెప్పబడింది.

స్లయిడ్: ప్రభు రాత్రి భోజనం తర్వాత, యేసు ప్రభువు తన శిష్యులతో యెరుషలేములోని ఒలీవ్ కొండ దిగువన ఉన్న గెత్సేమనే తోటకి వెళ్లారు. అక్కడ, కొద్ది దూరంగా ఆయన ప్రార్థన చేయడానికి వెళుతూ శిష్యులను కూర్చోమని చెప్పాడు. యేసు తనతో పాటు పేతురు, యాకోబు, యోహానులను తీసుకొని ప్రార్థించడానికి వెళ్లాడు. ఆయన ప్రాణం మరణ విషాదంలో మునిగిపోయింది. అతని చెమట రక్తంలా మారింది.

వీలైతే శ్రమ పాత్ర తన యొద్ద నుండి తీసివేయమని యేసు మూడుసార్లు తండ్రిని వేడుకొన్నాడు - కానీ నా చిత్తం కాదు, దేవుని చిత్తం అయితేనే..

తన ఆశను నెరవేర్చుకోవాలను కుంటే ఆయన తక్షణ శ్రమలను నివారించుకొవచ్చు, అయితే దేవుని చిత్తానికి విధేయత చూపడం వలన తాను ప్రేమించిన ప్రజలకు నిత్య రక్షణ లభిస్తుంది.

అతను ప్రార్థించిన తర్వాత, కొంత మంది ఆయన వద్దకు వచ్చారు. యేసు వారితో, ''మీరు ఎవరిని వెతుకుతున్నారు?'' అని అడిగెను, అందుకు వారు "నజరేయుడైన యేసును" అని అన్నారు, ''నేనే ఆయనను" అని యేసు చెప్పాడు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం – నేను ఉన్నవాడను

1. నిర్గమకాండము 3:14 - మన తెలుగు అనువాదంలో ఈ వాక్యం, ''నేనే ఆయనను" అని వుంది. అసలు గ్రీకు భాషలో, ''నేను ఉన్నవాడను" అని ఉంటుంది. ఇది మోషేతో ముడిపడి ఉంది, ''వారు ఆయన పేరేమి అని అడిగిన యెడల వారితో నేనేమి చెప్పవలెనని దేవుని నడిగెను. అందుకు దేవుడు నేను ఉన్నవాడను అను వాడనైయున్నానని మోషేతో చెప్పెను."

2. కీర్తనలు 41:9 – సైనికులు యేసును గుర్తించునట్లుగా యూదా యేసు వద్దకు వచ్చి ఆయనను ముద్దుపెట్టుకొనెను. ఆ విధంగా యేసును తన విహితుడు అప్పగిస్తాడనే ప్రవచనం నెరవేర్చబడింది.

యేసును బంధించి ఆ రాత్రి విచారణకు తీసుకువెళ్లారు. శిష్యులు భయపడి చెల్లాచెదురయ్యారు.

ఇది జెకర్యా 13:7లోని ఒక ప్రవచన నెరవేర్పు.

# Teacher's Script
# Jesus' Triumph

యేసు చెప్పినట్లు, ఆ రాత్రి మూడుసార్లు పేతురు యేసును యెరుగనని భోంకెను.

యేసు ప్రధాన యాజకుని మరియు సన్హద్రీను సభ (యూదుల పాలక మండలి) ముందు తీసుకువెళ్లారు. వారు యేసుకు వ్యతిరేకంగా తప్పుడు సాక్ష్యం చెప్పారు, కానీ యేసు మౌనంగా ఉండి వారికి సమాధానం చెప్పలేదు. చివరగా, ప్రధాన యాజకుడు యేసును "నువ్వు క్రీస్తువా?" అని అడిగాడు. అందుకు యేసు "నేనే ఆయనను" అని చెప్పెను. ప్రధాన యాజకుడు యేసు యొక్క ప్రతిస్పందనను దైవదూషణ అని అన్నాడు, ఎందుకంటే ఒక సాధారణ వ్యక్తి తాను దేవుడనని చెప్పుకున్నాడు. ఇది యెషయా 53:7 మరియు మత్తయి 26:63 నెరవేర్పు.
యూదుల న్యాయస్థానాలు మరణశిక్ష విధించలేవు కాబట్టి, వారు యేసును రోమా అధికారుల వద్దకు తీసుకెళ్లారు.

ముందు రోమ గవర్నరు అయిన పొంతి పిలాతు వద్దకు, తరువాత గలిలీ ప్రాంతంలో అధికార పరిధిని కలిగి ఉన్న హేరోదు వద్దకు తీసుకువెళ్లారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – నిర్దోషం

1. లూకా 23:4 - విచారణను చూస్తున్న అధికారులు పిలాతు మరియు హేరోదు, యేసును నిర్దోషి అని ప్రకటించారు - వారు అతనిలో ఏ తప్పును కనుగొనలేదు. ఈ తీర్పు యేసును పాప రహితుడుగా, నిర్దోషిగా నిర్ధారించింది.

2. మత్తయి 27:12 - ద్రోహి అయిన, అప్పగించిన యూదా యేసును నిర్దోషిగా ప్రకటించడం కూడా మనం చూశాం. అతను యేసును చూపించడానికి తీసుకొన్న 30 వెండి నాణేలను తిరిగి ఇచ్చాడు. "నేను నిర్దోషమైన రక్తాన్ని అప్పగించి పాపం చేశానని" ఒప్పుకొనెను.

కానీ పిలాతు ప్రజలకు భయపడి, జనసమూహమును సంతోషపెట్టుటకు మనస్సుగలవాడై, యేసును సిలువవేయ నప్పగించెను. (మార్కు 15:1)

రెండవ అంశం - మరణం / సమాధి / పునరుత్థానం

స్లయిడ్: గోల్గోత – అనగా "కపాల స్థలం", దానిని "కల్వరి" అని అనువదించారు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

సిలువ: యేసు కొరడాలతో కొట్టబడ్డాడు (సైనికులు ఆ కొరడాలకు వున్న అనేక చివర్లకు ఎముకలను, లోహాన్ని కడతారు. ఆ పదునైన చివరలు వీపు పై చర్మాన్ని పట్టుకుని ముందువైపు లాగుతాయి, వెనుక వైపు చర్మాన్ని కోస్తాయి) మరియు ప్రజలు ఆయనను అవమానించి ఆయన మీద ఉమ్మివేసిరి. పాస్క సమయంలో ఒక నేరస్థుడిని విడుదల చేయడం రోమీయుల ఆచారం. పిలాతు యేసును విడుదల చేస్తానని అనగా, ప్రజలు నిరాకరించి, ఆయనను సిలువ వేయమని బిగ్గరగా అరిచిరి.

భందిపోటు దొంగ అయిన బరబ్బా అనే పేరు గల నేరస్థుడిని యేసుకు బదులుగా విడుదల చేశారు.
సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - గొప్ప మార్పిడి

యెషయా 53:5; లూకా 23:18-19 – నిర్దోషి అయిన యేసు, పాపాత్ముడి స్థానంలో శ్రమపడి మరణించాడు.

అతని తలపై ముళ్ల కిరీటం నొక్కబడింది. అతను ఇక మోయలేనంత వరకు తన సిలువను మోసుకెళ్లాడు మరియు కూరేనియుడైన సిమోను తన కోసం మిగిలిన దూరానికి మోసుకెళ్లాడు.

సిలువ వేయడం అనేది రోమియులు అత్యల్పమైన బానిసలకు నేరస్థులకు వేసే మరణశిక్ష.

యేసు చేతులకు, కాళ్ళకు మేకులు కొట్టబడి సిలువపై వేలాడదీయబడెను. ప్రజలు చూస్తుండగా ఇద్దరు నేరస్థుల మధ్య యేసు వేలాడదీయబడ్డాడు. వారు ఆయనను వెక్కిరించి అవమానించారు. సైనికులు చీట్లు వేసి ఆయన వస్త్రములు పంచుకున్నారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – అవమానం

1. కీర్తనలు 22:16 - దుర్మార్గులు గుంపుకూడి తనను ఆవరించియున్నారని, అతని చేతులను పాదములను పొడిచియున్నారని దావీదు రాజు దీనికి వెయ్యి సంవత్సరాల క్రితం ప్రవచించాడు.

2. కీర్తన 22: 6-7 - మెస్సీయ ప్రజలచేత అవమానించబడి తృణీకరించబడి మరియు వెక్కిరించబడతాడు.

3. కీర్తనలు 22:18 – సైనికులు చీట్లు వేసి ఆయన బట్టలు పంచుకున్నారు..

మరణం: యెరూషలేములో పస్కా పండుగను జరుపుకుంటున్న యూదులు నిష్కళంకమైన గొర్రెపిల్లలను బలి కోసం తీసుకొని బంధింపబడినట్లు, నిజమైన పాస్క గొర్రెపిల్ల అయిన యేసుక్రీస్తును సిలువకు బంధించెను. తన తల్లి మరియమ్మను జాగ్రత్తగా చూసుకోమని యోహాను చెప్పి వారు ఏమి చేస్తున్నారో వారికి తెలియనందున ప్రజలను క్షమించమని దేవుణ్ణి కోరి సిలువ పై తన ఆకరి మాటలు ముగించెను.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – విడిచిపెట్టుట

కీర్తన 22:1; మత్తయి 27:46 - లోక పాపము యేసు ప్రభువుపై పడగా, తండ్రియైన దేవునికి, కుమారుడైన దేవునికి మధ్య వేదన కలిగించే ఆత్మీయ ఎడబాటు ఏర్పడింది. దావీదు మరియు యేసు ప్రభువు ఇద్దరూ, "నా దేవా, నా దేవా, నన్ను ఎందుకు విడనాడితివి?" అని అరుచుట ద్వారా ఇది దావీదు ద్వారా ముందే సూచించబడింది.

యేసు తొమ్మిదవ గంటలో మరణించాడని, అంటే మనకు మధ్యాహ్నం 3:00 గంటలకు మరణించాడని లేఖనాలు చెబుతున్నాయి. దేవాలయంలోని యాజకులు గొర్రె పిల్లలను బలి ఇచ్చే సమయం ఇది. "సమాప్తమైనదని" ఆయన తన ఆత్మను తండ్రికి సమర్పించెను.

భూమి కంపించింది, రాళ్లు బద్ధలైనవి.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - ప్రత్యక్ష సాక్షి

మత్తయి 27:54 – శతాధిపతి మరియు కాపలా ఉన్నవారు అది చూసి భయపడి, "నిశ్చయంగా ఇతడు దేవుని కుమారుడే" అన్నారు.

ఆయన పంపిన పని పూర్తయింది. పాపానికి మనము చేసిన వేల ఇప్పుడు పూర్తిగా తీర్చబడింది. పాపం తెలియని ప్రభువు మనకు కొరకు పాపంగా చేయబడెను. మన పాపం ఆయనతో పాటు సిలువపై మరణించింది – ఇది దేవుని అద్భుతమైన కృప.

ఆయన తుది శ్వాస విడిచినప్పుడు, దేవాలయంలోని తెర పైనుండి కిందకు చిరిగెను. ఈ తెర దేవుని సన్నిధిని అనగా అతిపరిశుద్ధ స్థలం నుండి పరిశుద్ధ స్థలాన్ని విభజించింది. తెర రెండుగా చిరిగెను అనగా, యేసు ప్రభువు సిలువలో చేసిన సమాధాన క్రియను బట్టి ఇప్పుడు మానవునికి దేవుని వద్దకు ప్రత్యక్ష ప్రవేశం ఉందని సూచిస్తుంది.

సమాధి: అరిమతీయాకు చెందిన యోసేపు అనే ధనవంతుడు పిలాతు దగ్గరకు వెళ్లి యేసు మృతదేహాన్ని అడిగాడు. అతను యేసును సిలువపై నుండి తీసి అతని శరీరాన్ని నార వస్త్రంతో చుట్టాడు. యేసును రాతితో తొలిచిన సమాధిలో ఉంచారు, అందులో ఇంతకు ముందు ఎవరూ వేయబడలేదు.

యేసు ప్రభువు మూడు రోజులు సమాధిలో ఉన్నాడు ...

పునరుత్థానం: వారంలో మొదటి రోజు (ఆదివారం), కొంత మంది స్త్రీలు సమాధి వద్దకు సుగంధ ద్రవ్యాలు తీసుకెళ్లారు. రాయి దొర్లించబడియుండుటను మరియు యేసు మృతదేహం అక్కడ లేదని వారు చూసిరి. ఇద్దరు దేవదూతలు కనిపించి, లేచియున్నాడు! "ఆయన ఇక్కడలేడు, ఆయన లేచియున్నాడు!" అని చెప్పిరి. (లూకా 24:6)

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - పునరుత్థానం

లూకా 24:7 - దేవదూత వారితో - "మనుష్యకుమారుడు పాపిష్ఠులైన మనుష్యుల చేతికి అప్పగింపబడి, సిలువవేయబడి, మూడవ దినమందు లేవవలసియున్నదని "ఆయన గలిలయలో ఉన్నప్పుడు మీతో చెప్పిన మాట జ్ఞాపకము చేసికొనుడని వారితో చెప్పెను.'''

అప్పుడు వారాయన మాటలు జ్ఞాపకము చేసికొని, జరిగినది ఇతరులకు చెప్పడానికి పరిగెత్తిరి.

యేసు మరణంపై విజయం సాధించాడు. ఆయన జీవిస్తున్నాడు గనుక మనం కూడా నిత్యం జీవిస్తాం అని మనం ఎరుగుదుము.

స్లయిడ్**:** యెషయా 53:2-12 నుండి చదువుదాం

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - ప్రవచనం

యెషయా 53:2-12 - ఈ ప్రవచనం నిస్సందేహంగా యేసు ప్రభువును సూచిస్తుంది.

మూడవ అంశం - పునరుత్థానం తర్వాత కనిపించినవి: లూకా 24:13-49

యేసు పునరుత్థానం తర్వాత పదకొండు సార్లు కనిపించినట్లు బైబిలు నందు చూడవచ్చు. పునరుత్థానం తర్వాత కనబడుట అనేది ఆయన చనిపోయి సంపూర్ణ **సజీవంగా** లేచాడని నిర్ధారించింది! ఆయన మరియ, యాకోబు, పేతురు, శిష్యులకు ఇంకా 500 మందికి పైగా కనిపించాడు. అయితే ఈరోజు మనం ఆ రెండు సార్లు కనిపించిన వాటి గురించి ప్రత్యేకంగా మాట్లాడబోతున్నాం.

1. యెరూషలేము నుండి ఎమ్మాయికి వెళ్లే దారిలో ఇద్దరు ప్రయాణీకులకు యేసు కనిపించాడు. మీరు ఏమి మాట్లాడుతున్నారని యేసు అడిగినప్పుడు, వారు ఆయనను గుర్తించలేదు. అందుకు వారు, ''ఏమి జరిగిందో నీకు తెలియదా?'' ''నజరేయుడైన యేసును గూర్చిన సంగతులే; ఆయన దేవుని యెదుటను ప్రజలందరి యెదుటను క్రియలోను వాక్యములోను శక్తి గల ప్రవక్తయై యుండెను. మన ప్రధాన యాజకులును అధికారులును ఆయనను ఏలాగు మరణశిక్షకు అప్పగించి, సిలువవేయించిరో నీకు తెలియదా? ఇశ్రాయేలును విమోచింపబోవువాడు ఈయనే అని మేము నిరీక్షించి యుంటిమి. ఇంకా ఏమిటంటే, మూడవ రోజు అతను సమాధి నుండి లేచెను!"

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

అప్పుడు, ఆయన ఈ శ్రమలను అనుభవించవలసి ఉంటుందని, యేసు క్రీస్తును గూర్చి ప్రవక్తలు చెప్పినవి వారికి గుర్తుచేయగా చివరికి, వారు ఆయనను యేసుగా గుర్తించిరి. లూకా 24:17–27.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – ఇమ్మానుయేలు

యెషయా 7:14; లూకా 24:27 – మోషే మొదలుకొని ప్రవక్తలందఱు, లేఖనములన్నిటిలో తనను గూర్చి చెప్పబడిన వాటిని వారికి వివరించెను. యేసు తానే క్రీస్తు అని ప్రకటించాడు; ఇమ్మానుయేలు, దేవుడు మనకు తోడు.

2. పునరుత్థానం తర్వాత మనం చదివేది, ఒలీవల కొండ మీద ఆరోహణ ప్రదర్శన. అది మన చివరి అంశం.

నాల్గవ అంశం – ఆరోహణం

ఆయన పునరుత్థానమైన నలభై రోజుల తర్వాత ఒలీవల కొండపై నిలబడ్డాడు.

స్లయిడ్: ఒలీవల కొండ వద్ద యేసు తన శిష్యులను కలిసే చోటు. అపొస్తలుల కార్యములు 1:8లో ఆయన ఇలా అన్నాడు, ‘‘పరిశుద్ధాత్మ మీ మీదికి వచ్చునప్పుడు మీరు శక్తినొందెదరు గనుక మీరు యెరూషలేములోను (ఇల్లు), యూదయ (ప్రాంతం), సమరయ దేశముల యందంతటను (ఉత్తర ప్రాంతం/తిరస్కరించబడిన ప్రజలు), భూదిగంత ముల వరకును నాకు సాక్షులుగా (సాక్ష్యం లేదా సాక్ష్యం ఇచ్చే వ్యక్తి) ఉంటారు.’’

మనము తరచుగా అపొస్తలుల కార్యములు 1:8ని సూచిస్తాము.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - ఆరోహణం

అపొస్తలుల కార్యములు 1:11 - ప్రత్యక్ష సాక్షుల కథనం - పరిశుద్ధాత్మ శక్తిని పొందేందుకు వేచి ఉండమని యేసు ప్రభువు శిష్యులకు చెప్పాడు. అప్పుడు అతను యెరూషలేములోని ఒలీవల కొండపై నిలబడి, సజీవంగా, వారి కళ్ల ముందే, పరలోకంలో ఉన్న తన తండ్రి వద్దకు ఎక్కి, దేవుని కుడిపార్శ్వంలో కూర్చున్నాడు.

వారు ఆకాశమువైపు తేరి చూచు చుండగా, దేవదూతలు వారికి కనిపించి, మీరెందుకు నిలిచి ఆకాశమువైపు చూచు చున్నారు? ‘‘మీయొద్ద నుండి పరలోకమునకు చేర్చుకొనబడిన యీ యేసే, ఏ రీతిగా పరలోకమునకు వెళ్లుట మీరు చూచితిరో అదేవిధంగానే మళ్లీ తిరిగి వస్తాడు అని చెప్పిరి.’’

ఒక రోజు యేసుక్రీస్తు తిరిగి వస్తాడని దేవదూతలు ప్రకటించారు!

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## యేసు ప్రభుని విజయోత్సవం

ప్రజలు ఆయనను ఆరాధించి, ఎంతో సంతోషంతో యెరూషలేముకు తిరిగి వచ్చారు. వారు దేవుణ్ణి స్తుతించి, యేసు ప్రభువు వారితో చెప్పినట్లుగా పరిశుద్ధాత్మ కోసం వేచి ఉన్నారు. పరిశుద్ధాత్మ తనకు సాక్షులుగా ఉండేందుకు వారికి శక్తిని అనుగ్రహిస్తాడు మరియు ఇది నేటికీ మన జీవితాలకు వాస్తవం.

దీనితో యేసు ప్రభుని విజయోత్సవం అనే యుగం ముగుస్తుంది. గుర్తుంచుకోవలసిన కీలక వాక్యం: యేసు మరణించి సమాధిచేయబడి పునరుత్థానుడై పాస్క గొర్రెపిల్లకి ప్రవచన నెరవేర్పు అయ్యాడు.

నాలుగు కీలక అంశాలు:

1. ఆకరి భోజన సంస్కరణ
2. మరణం/సమాధి/పునరుత్థానం
3. పునరుత్థానం అనంతరం కనిపించిన ప్రదర్శనలు
4. ఆరోహణం

**తిరిగి చెప్పునది**

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సంఘం

సంఘానికి సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం/ప్రార్ధన:

ప్రార్థించండి

స్లయిడ్: సంఘం

స్లయిడ్: ముఖ్య వాక్యం: యేసు ప్రభువు వాగ్దానం చేసినట్లుగా, పరిశుద్ధాత్మ్డుడు తన ప్రజలకు శక్తినిచ్చి సంఘాన్ని ఐక్యపరచుటకు వచ్చెను.

నాలుగు కీలక అంశాలు:

1. పెంతెకొస్తు
2. ఆదిమ సంఘం మరియు పెరుగుదల
3. హింసలు మరియు చెదరిపోవుట
4. పేతురు పరిచర్య

ఒకసారి ఏమి జరిగిందో పునశ్చరణ చేసుకుందాము: యేసు సిలువ వేయబడి మరణించి సమాధి చేయబడి మూడు రోజుల తరువాత తిరిగి లేచి 40 రోజుల పాటు భూమిపై పదకొండు సార్లు పునరుత్థానం తర్వాత ప్రజలకు కనిపించాడు. తన తండ్రి వాగ్దానం చేసిన ఆధారణకర్త అయిన పరిశుద్ధాత్మ వరం కోసం యెరూషలేములో వేచి ఉండమని తన శిష్యులకు చెప్పాడు. వారు చూస్తుండగానే ఆయన సజీవంగా పరలోకానికి ఆరోహణమాయేను.

మొదటి అంశం - పెంతెకొస్తు

ఇప్పుడు, పది రోజుల తర్వాత (యేసు సమాధి నుండి లేచిన 50వ రోజు - అందుకే మనం దానిని పెంతెకొస్తు అని పిలుస్తాము – పెంతెకొస్తు అను గ్రీకు పదానికి "యాభై" అని అర్థం), 120 మంది విశ్వాసులు ఒకచోట కూడినప్పుడు, అకస్మాత్తుగా పరలోకం నుండి ఒక బలమైన గాలి శబ్దం వచ్చి వారు కూర్చున్న ఇంటి మొత్తం కమ్ముకుంది.

అగ్ని జ్వాలలవంటి నాలుకలు విభాగింపబడినట్టుగా వారికి కనబడి, వారిలో ఒక్కొక్కని మీద వ్రాలగ, అందరు పరిశుద్ధాత్మతో నిండినవారై ఆ ఆత్మ వారికి వాక్శక్తి అనుగ్రహించినకొలది అన్యభాషలతో మాటలాడసాగిరి.

## సంఘం

లేఖనమంతట అగ్ని తరచుగా దేవుని సన్నిధిని పరిశుద్ధతను సూచిస్తుంది. (యెషయా 10:7; నిర్గమకాండము 3:2; కీర్తన 97:3; మలాకీ 3:2)

పాత నిబంధనను చూస్తే, పరిశుద్ధాత్ముడు చురుకుగా పని చేసినట్లు చూడవచ్చు. ఒక పని నిమిత్తమో లేదా ఒక సమయంలోనో పరిశుద్ధాత్మ ఎవరినైనా నింపిన సందర్భాలను మనం చూశాము. అయితే పెంతెకొస్తు రోజున మాత్రం మనం మొదటి సారిగా విశ్వాసులలో శాశ్వతంగా నివసించడాన్ని మనం చూస్తాము. (యోహాను 14:16-17)

దేవునికి భయపడే యూదులు ప్రతి దేశం నుండి యెరూషలేము వచ్చిన వారు తమ సొంత భాషలో మాట్లాడటం విన్నందున వారు కలవరపడ్డారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – పరిశుద్ధాత్మ

యోవేలు 2:28-32 - ఆత్మ కుమ్మరింతును అని 800 సంవత్సరాల క్రితం ప్రవచించబడింది. యోవేలు ప్రవక్త ఇలా ప్రవచించాడు, "తరువాత నేను సర్వజనుల మీద నా ఆత్మను కుమ్మ రింతును ...నా సేవకులైన స్త్రీ పురుషులపై ఆ రోజుల్లో నేను నా ఆత్మను కుమ్మరిస్తాను…" ఒక వ్యక్తిలో దేవుని ఆత్మ నివసింస్తాడో అతను లేదా ఆమె మార్పు చెందుతారు.
పేతురు ఒక ఉదాహరణగా ఉన్నాడు, అతనిలో దేవుని ఆత్మ నివసించినప్పుడు ఆయన జీవితం గణనీయంగా మారింది.

ప్రభు రాత్రి బోజనాన్ని చూస్తే, యేసు ప్రభువు పేతురుతో, నేను తెలియదని మూడుసార్లు చెప్పెదవని అనెను; ఏది ఏమైనప్పటికీ, తాను యేసును మరణం వరకు ఎప్పటికీ తిరస్కరించనని పేతురు నొక్కిచెప్పాడు. అందుకే ఆ రాత్రి పేతురు ఒక చిన్న బాలిక ఎదుట మొదటిగా యేసు ప్రభువును తిరస్కరించేను - అతి చిన్న బెదిరింపు వ్యక్తిని ముందు తిరస్కరించుట చాలా ఆశ్చర్యంగా ఉంది. అతని హృదయం నమ్మకంగా ఉండలనుకున్న అతని శరీరం బలహీనం.

పెంతెకొస్తు రోజుల తరువాత, ఇదే పేతురు జనసమూహము ఎదుట, మీరు చంపిన ఈ యేసే క్రీస్తు, మెస్సీయ అని చెప్పడం చూస్తాము.

అతని వాక్యం విన్న వారి హృదయం కోయబడి పశ్చాత్తాపంతో బాప్తీస్మం పొందారు. ఆ రోజు మూడు వేల మంది చేర్చబడిరి.

యేసు తన శిష్యులతో యెరూషలేము మొదలు మీరు నాకు సాక్షులుగా ఉంటారని ముందుగా చెప్పినట్లు అపొస్తలుల కార్యములు 1:8 మనకు గుర్తుచేస్తుంది. నిజానికి, పెంతేకోస్తు సంఘ పుట్టుకను సూచిస్తుంది. ఈ సమయంలో, యేసు ప్రభుని శిష్యులతో కలిసి పేతురు నేతృత్వంలోని యెరుషలేములో సంఘ పుట్టుకను చూస్తాము. పేతురు, తన పరిచర్య గురించి ముందు మరింత తెలుసుకుందాము.

అనేక మంది బైబిల్ పండితులు పెంతెకోస్తును బాబెలు యొక్క తిరోగమనంగా సూచిస్తారు. బాబెలు గోపురం వద్ద జరిగిన దానికి విరుద్ధంగా దేవుడు చేశాడు. నోవహు మరియు అతని కుటుంబం ఓడ నుండి బయటకు వచ్చిన తర్వాత, దేవుడు వారిని ఫలించి విస్తరించమని చెప్పుట మీకు గుర్తుచేసుకోండి. ఒక భాష ఉండుటను బట్టి ఒకరికొకరు సహకరించుకుంటూ

## సంఘం

భూమియంతటా విస్తరించలేదు. దేవునికి కాక తమకే మహిమ తెచ్చే గోపురాన్ని నిర్మించడం ప్రారంభించారు. కాబట్టి దేవుడు వారి తిరుగుబాటును, ఆ నిర్మాణాన్ని ఆపడానికి వారి భాషలను గందరగోళపరిచాడు. వారు ఇక ఒకరినొకరు అర్థం చేసుకోలేకపోయారు.

దీనికి విరుద్ధంగా పెంతెకొస్తులో, వివిధ భాషలతో ఉన్న ప్రజలు ఒకరినొకరు అర్థం చేసుకోవడానికి దేవుడు అనుమతించాడు. గొప్ప ప్రాముఖ్యత కలిగిన దేవుని సంఘాన్ని నిర్మించడానికి వారు కలిసి పని చేయాలి. ఈసారి, దేవుని శక్తితోను, దేవుని మహిమ కోసం నిర్మాణం జరుగుతుంది, కానీ మనిషికి కాదు. ఇక్కడ యేసు ప్రభువును విమోచకునిగా మరియు పునరుద్ధరించే వ్యక్తిగా చూస్తాము.

3,000 మంది మార్చబడిన వెంటనే, పేతురు (పరిశుద్ధాత్మతో నిండినవాడై) మత నాయకులైన మహాసభ వారితో ధైర్యంగా మాట్లాడటం మనం చూస్తాము. వారు యేసు పేరును ఇకపై బోధించవద్దని పేతురుకు అపొస్తలులకు చెప్పిరి, అయితే దానికి వారు "మనుష్యులకు కాదు దేవునికే మేము లోబడవలెను" చెప్పారు. (అపొస్తలకార్యములు 5:29)

యేసు ప్రభుని గురించిన సత్యాన్ని ధైర్యంగా ప్రకటించడానికి పరిశుద్ధాత్మడు పేతురుకు శక్తినిచ్చాడు.

రెండవ అంశం – ఆదిమ సఘం

ఇప్పుడు ప్రతిరోజు దేవుని ప్రజలు దేవలయపు ఆవరణంలో కలుసుకునేవారు. వారు సంతోషంగా మరియు మంచి హృదయాలతో ప్రతిదీ పంచుకొని కలిసి తిన్నారు. వారు దేవుణ్ణి స్తుతించి ప్రజలందరి అనుగ్రహాన్ని పొందారు.

అపొస్తలులు వారికి బోధించి, ప్రార్థించారు ఇంకా అనేక అద్భుతాలు జరిగాయి. ప్రజలను దేవుని వైపు చూపారు. రక్షింపబడుతున్న వారిని ప్రభువు ప్రతిరోజు వారిలో చేర్చాడు.

సంఘం పెరిగేకొద్దీ, ప్రజల అవసరాలను తీర్చడంలో వారికి మరింత నాయకత్వం అవసరమైనది. కాబట్టి 12 మంది శిష్యులు (ఈ సమయంలో యూద చనిపోయాడు, కానీ మత్తీయను అతని స్థానంలోకి తీసుకొన్నారు అపొస్తలుల కార్యములు 1:26) ''ఆత్మతో, జ్ఞానంతో నిండిన'' వారిని ఎన్నుకోవాలని నిర్ణయించుకున్నారు. ఈ పురుషులు వితంతు సంరక్షణ కొరకు ఆహారం వడ్డించుటకు బాధ్యత వహించారు. ఇప్పుడు, అపొస్తలులు ప్రజల ఆధ్యాత్మిక శ్రేయస్సుపై దృష్టి పెట్టడం కొనసాగించవచ్చు. వారు ఏడుగురిని ఎన్నుకున్నారు, వారిలో స్తెఫను కూడా ఉన్నాడు.

స్తెఫను, ప్రజలలో గొప్ప అద్భుతాలు సూచక క్రియలను చేశాడు, కానీ ఆయనను వ్యతిరేకించిరి. దైవదూషణ చేశాడని ఆయనపై తప్పుడు అభియోగాలు మోపబడి, పట్టుకుని, మహాసభ ఎదుట హాజరుపరిచారు.

## సంఘం

ఈ వ్యతిరేకతపై సత్యమైన ప్రసంగంతో ఆయన స్పందించారు, అయితే వారు దాని సరిగా తీసుకోలేదు. స్తెఫను వారు అనేకమైన వాటితోపాటు "లోబడని ప్రజలని... నీతిమంతుడిని చంపారు" అని అన్నాడు. ప్రజలు దీనిని చూసి అతనిపై కోపోద్రిక్తులయి పళ్ళు కొరికారని లేఖనాలు తెలియచేస్తున్నాయి.

అయితే పరిశుద్ధాత్మతో నిండిన స్తెఫను పరలోకం వైపు చూస్తూ, "ఇదిగో! పరలోకం తెరవబడుటయు మనుష్యకుమారుడు దేవుని కుడిపార్శ్వ మందు నిలబడుటయు నేను చూస్తున్నాననేను."

దానితో వారు అతని వైపు పరుగెత్తి పట్టుకొని, పట్టణ బయటకు లాగి రాళ్లతో కొట్టి చంపిరి. స్తెఫను మొదటి హతసాక్షి.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – శ్రమలు

కీర్తనలు 119:86 – కారణం లేకుండా మనము హింసించబడతామని ముందే చెప్పబడింది.

లేఖనంలో మనకు సౌలు అనే వ్యక్తి పరిచయమవుతాడు. ఇతనే స్తెఫను మరణానికి ఆమోదించింది. సౌలు తార్సుకు చెందిన భక్తిగల యూదు కుటుంబికుడు. అతను బాగా చదువుకున్న చురుకైన పరిసయ్యుడు (చట్టబద్ధమైన మత నాయకుడు).

కొత్తగా స్థాపించబడిన సంఘాన్ని తీవ్రంగా హింసించడం తన ధర్మబద్ధమైన కర్తవ్యంగా భావించాడు.

సౌలు గురించి ముందు బాగంలో మరింత మాట్లాడతాము.

మూడవ అంశం – హింసలు మరియు చెదిరిపోవుట

స్తెఫను హత్య జరిగిన వెంటనే, ఒక గొప్ప హింస తలెత్తింది.

12 మంది శిష్యులను మినహాయించి, మిగిలిన విశ్వాసులందరూ తమ ప్రాణాల కోసం వేర్వేరు దిక్కులు, కొందరు యూదయకు, కొందరు సమరయకు, కొందరు ఇతర ప్రాంతాలకు పారిపోయారు.

స్లయిడ్: (యూదయ మరియు సమరయ)

వారు ఎక్కడికి వెళ్లితే అక్కడ సువార్త ప్రకటించిరి కనుక విశ్వాసుల సంఖ్య పెరిగింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం – సంఘ పెరుగుదల

1. అపొస్తలుల కార్యములు 1:8 - యేసు ప్రభువు తన వాక్యాన్ని యెరూషలేముకు, యూదయ మరియు సమరియాకు తీసుకువెళతారని తన శిష్యులకు చెప్పాడు.

## సంఘం

2. ఆదికాండము 50:20 - దేవుడు సువార్తను వ్యాప్తి చేయడానికి ఈ హింసలను వాడుకున్నాడు. మనుషులు నాకు కీడుచేయ నుద్దేశించితిరి గాని దేవుడు దానిని మేలుకే ఉపయోగించెను.

కానీ ఇప్పుడు, విశ్వాసుల సంఖ్య వృద్ధి చెందడానికి బదులు, ''దేవుని వాక్యము ప్రబలమై వ్యాపించుచుండెను'' అని మనం చదువుతాము. (అపొస్తలుల కార్యములు 9:3; 12:24)

నాల్గవ అంశం – పేతురు పరిచర్య : అపొస్తలుల కార్యములు 8:4

పరిశుద్ధాత్మడు పేతురును ఎలా మార్చాడు మనం ఇప్పటికే చూసాము, అయితే ఇప్పుడు మనం అతని పరిచర్య ప్రభావాన్ని చూస్తాం.

పేతురు యేసు ప్రభుని అసలు శిష్యులలో ఒకడు. అతను తరచుగా భావావేశంగల వానిగా చూస్తాము, అయితే యేసు ప్రభువు పట్ల లోతైన అంకితభావం గలవాడు. అతను మొదట సిమోను అని పిలువబడే గలిలయకి చెందిన ఒక సాధారణ, చదువులేని మత్స్యకారుడు. యేసు తన పేరును సిమోను నుండి పేతురుగా మార్చెను, దీని అర్థం ''రాయి''. పేతురు ఏమై యున్నడని పేరు పెట్టలేదు, కానీ యేసుకు తెలుసు, అతను ఏమి అవుతాడని అందుకు ఆ పేరు పెట్టెను.

యేసును బంధించిన రాత్రి, పేతురు ఇతర శిష్యులు చెదిరిపోయిరి మరియు యేసు చెప్పినట్లుగా పేతురు మూడుసార్లు యేసును ఎరగనని పల్కెను. (మత్తయి 26:34)

అయితే యేసు పునరుత్థానం తర్వాత ప్రేమతో పేతురును చేర్చుకొన్నాడు. పేతురు యేసును మూడుసార్లు ఎరగనని తిరస్కరించినట్లు, యేసు మూడుసార్లు పేతురును, నన్ను ప్రేమిస్తున్నవా అని అడిగెను. పేతురు అవును ప్రభువ అని సమాధానమిచ్చినప్పుడు, యేసు తన గొర్రెలను కాయుము - తన ప్రజలను జాగ్రత్తగా చూసుకోమని పేతురుతో చెప్పాడు.

పేతురు అన్ని తప్పులు చేసిన, ఆయనను సంఘానికి భవిష్యత్తు నాయకుడిగా యేసు ప్రభువు ఎన్నుకోబడ్డాడు.

స్లయిడ్: మత్తయి 16:18లో, యేసు ఇలా చెప్పాడు, ''మరియు నీవు పేతురువు; ఈ బండమీద నా సంఘమును కట్టుదును, పాతాళలోక ద్వారములు దాని యెదుట నిలువనేరవని నేను నీతో చెప్పుచున్నాను.''

పెంతెకోస్తులో పేతురు పరిశుద్ధాత్మను పొందుకున్న వెంటనే, ఆయన యెరుషలేము ఆదిమ సంఘాన్ని నడిపించాడు. హింసించబడుచున్న సమయంలో ప్రజలు చెదిరిపోయినప్పుడు, పేతురు సువార్త ప్రకటించడానికి యూదయ సమరియాకు వెళ్లిన వారికి నాయకునిగా కొనసాగాడు.

సువార్త కనెక్షన్ : ముఖ్య పదబంధం – సంఘం వృద్ధి కొనసాగుట

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సంఘం

అపొస్తలులకార్యములు 1:8 - శిష్యులు విధేయతతో యెరూషలేము, యూదయ మరియు సమరియాలో శిష్యులను చేయడానికి వెళ్ళుట ఇక్కడ మనం చూస్తాము.

దీనితో సంఘ యుగం ముగిసింది. జ్ఞాపకం చేసుకోవలసిన ముఖ్య వాక్యం ఏమిటంటే: యేసు ప్రభువు వాగ్దానం చేసినట్లుగా, పరిశుద్ధాత్ముడు తన ప్రజలకు శక్తినిచ్చి సంఘాన్ని ఐక్యపరచుటకు వచ్చెను.

నాలుగు కీలక అంశాలు:

1. పెంతెకొస్తు
2. ఆదిమ సంఘం మరియు పెరుగుదల
3. హింసలు మరియు చెదిరిపోవుట
4. పేతురు పరిచర్య

**తిరిగి చెప్పునది**

మీ సమూహమంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని **అడగండి.** మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

**హోంవర్కు:** ఈ వారం పాటు ఇంటికి వెళ్ళాక ఈ యుగాల గురించి మరెవరికైనా చెప్పమని సమూహాన్ని సవాలు చేయండి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

### సువార్త విస్తరించుటకు సంబంధించిన స్క్రిప్టు

స్వాగతం/ప్రార్థన:

ప్రార్థించండి

స్లయిడ్: సువార్త విస్తరించుట

స్లయిడ్: ముఖ్య వాక్యం: సంఘం ఏర్పడి భూదిగంత ప్రజలను శిష్యులను చేయాలనే యేసు ప్రభుని ఆజ్ఞ నెరవేర్చుట ప్రారంభమైనది.

నాలుగు కీలక అంశాలు:

1. పౌలు జీవితం/మార్పు
2. పౌలు పరిచర్య
3. పౌలు మొదటి/రెండవ సేవ ప్రయాణం
4. పౌలు మూడవ సేవ ప్రయాణం మరియు జైలు శిక్ష

మొదటి అంశం – పౌలు జీవితం/మార్పు

ఇప్పుడు మనం స్తెఫను మరణానికి ఆమోదం తెలిపిన, తర్వాత పౌలు అని పిలువబడిన సౌలు జీవితాన్ని మళ్లీ చూదాము. ఇతను ఇంటింటికీ వెళ్లి యేసు నందు విశ్వసముంచిన స్త్రీ పురుషులను ఈడ్చుకెళ్లి చెరసాలలో వేసి సంఘాన్ని నాశనం చేయడానికి ప్రయత్నించాడు.

సౌలు ప్రభువు శిష్యులపై హంతక బెదిరింపులను ఉతమిచ్చాడు. అతను ప్రధాన యాజకుని వద్దకు వెళ్లి, ధమస్కులో ఆ మార్గంపు (అప్పుడు సంఘంగా పిలవబడిన) ప్రజలను భంధించుటకు అనుమతి పొందాడు. అక్కడ యేసును విశ్వసించే వారు ఎవరైనా కనిపిస్తే, వారిని బందీలుగా యెరూషలేముకు తీసుకెళ్లేవాడు.

అయితే సౌలు అనుకున్నట్లుగా జరగలేదు. ఈ విషయాలు అపొస్తలకార్యములు 9వ అధ్యాయములో ఉన్నాయి. అతను ధమస్కుకు చేరుకోగానే, అకస్మాత్తుగా ఆకాశం నుండి ఒక వెలుగు అతనిపై ప్రకాశించిగా, అతను నేలపై పడి, ఒక స్వర విన్నాడు "సౌలా, సౌలా, నీవు నన్ను ఎందుకు హింసిస్తున్నావు?"

## సువార్త విస్తరించుట

సౌలు, ''ప్రభువా, నీవు ఎవరివి?'' అని అడిగాడు?''

అందుకు యేసు, ''నీవు హింసించుచున్న యేసును" అన్నాడు. ఇప్పుడు లేచి పట్టణములోనికి వెళ్లుము, అక్కడ నీవు ఏమి చేయవలెనో అది నీకు తెలుపబడునని చెప్పెను.''

అతనితో ప్రయాణము చేసిన మనుష్యులు ఆ స్వరము వినిరి గాని యెవనిని చూడక మౌనులై నిలువబడిరి. సౌలు నేలమీదనుండి లేచి కన్నులు తెరచినను ఏమియు చూడలేక పోయెను గనుక వారతని చెయ్యి పట్టుకొని దమస్కులోనికి నడిపించిరి అతడు మూడు దినములు చూపులేక అన్నపానము లేమియు పుచ్చుకొన కుండెను.

దమస్కులో అననీయ అను ఒక శిష్యుడుండెను. ప్రభువు దర్శనమందు అననీయా, ప్రభువు నీవు లేచి, తిన్ననిదనబడిన వీధికి వెళ్లి, యూదా అనువాని యింట తార్సువాడైన సౌలు అనువానికొరకు విచారించుము చెప్పెను. (అపోస్తులకార్యాలు 9:11-12)

అందుకు అననీయ ప్రభువా, ''నీ పరిశుద్ధులకు ఎంతో కీడు చేసి యున్నాడని అతని గూర్చి చాలా వింటిని అన్నాడు.''

అందుకు ప్రభువు,'' నీవు వెళ్లుము, అన్యజనుల యెదుట నా నామము భరించుటకు ఇతడు నేను ఏర్పరచుకొనిన సాధనమై యున్నాడు అనెను.''

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – వెలుగు

యెషయా 42:5-7 - యూదులు అన్యజనులకు వెలుగుగా వుందురు.

కాబట్టి అననీయ వెళ్లి ఆ యింట ప్రవేశించి, అతని మీద చేతులుంచగా, సౌలు స్వస్థత పొంది పరిశుద్ధాత్మతో నింపబడ్డాడు. అప్పుడే అతని కన్నులనుండి పొరలవంటివి రాలగా దృష్టికలిగి, లేచి బాప్తిస్మము పొందెను; తరువాత ఆహారము పుచ్చుకొని బలపడెను.

సౌలు ధమస్కులోని శిష్యులతో కొన్ని దినాలు గడిపిన తరువాత, సౌలు సమాజ మందిరాల్లో యేసే దేవుని కుమారుడని అని వెంటనే బోధించడం ప్రారంభించాడు.

ప్రజలు ఆశ్చర్యపడి, ''యేసును నమ్మినవారిని హింసించి బంధించడానికి వచ్చినవాడు ఇతడు కాదా?'' అనిరి. అయితే సౌలు మరింత శక్తివంతంగా ఎదిగి యేసే క్రీస్తు అని నిరూపించూచు ధమస్కులోని యూదులను కలవరపరిచాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

ఈ సౌలు కొత్త నిబంధనలోని అపొస్తలుడైన పౌలు అని మనకు తెలుసు. సౌలు అనేది అతని తల్లిదండ్రులు పెట్టిన హెబ్రీ పేరు. అయితే, అతని తండ్రి రోమ పౌరుడు; అందువలన, అతను రోమ పౌరసత్వాన్ని వారసత్వంగా పొందాడు. సౌలుకు పౌలు అనే లాటిన్ పేరు కూడా ఉంది. తన మారు మనస్సు తర్వాత, సౌలు అన్యజనులలో సువార్తను ప్రకటించాలని రోమ పేరు అయిన పౌలు అని ఉపయోగించాడు. అన్యజనులు ఈ పేరుకు అలవాటు పడ్డారు. (అపోస్తులకార్యాలు 16:37, 22:25-28)

పౌలు అంధుడుగా ఉండి అకస్మాత్తుగా చూడగలిగాడు, మనమందరం కూడా ఒకప్పుడు ఆధ్యాత్మిక సత్యానికి అంధులం, అయితే మనం యేసును స్వీకరించాక ఆధ్యాత్మిక సత్యాన్ని చూడగలిగాము. భూదిగంతము వరకు యేసు సువార్తను తీసుకెళ్లిన కొత్త నిబంధన వ్రాసిన వారిలో ¾ బాగం ఈ గొప్ప అనుభవాన్ని పొందారు.

రెండవ అంశం – పౌలు పరిచర్య

అప్పటి వరకు, విశ్వాసులు యెరుషలేము, యూదయ, సమరియాలోని యూదులకు మాత్రమే సువార్త బోధించారు. వీటిలో ఎక్కువ భాగం పేతురే నడిపించెను.

అప్పటి వరకు, విశ్వాసులు యెరుషలేము, యూదయ, సమరియాలోని యూదులకు మాత్రమే సువార్త బోధించారు.
(వీటిలో ఎక్కువ భాగం పేతురే నడిపించెను).

వీటిలో ఎక్కువ భాగం పేతురే నడిపించెను

అపొస్తలకార్యములు 1:8 - పౌలు ప్రపంచ పరిచర్యకు నాయకత్వం వహించాడు.

అతను సంఘాన్ని ప్రారంభించేటపుడు ఒక సాధారణ నమూనాను కలిగి ఉన్నాడు.

ఆయన మొదటగా ఒక పెద్ద పట్టణానికి వెళ్ళి, అక్కడి ప్రజలతో మమేకమై యేసుక్రీస్తు సువార్తను బోధించేవాడు. అతను చేస్తూవుండగా అనేక మంది ప్రజలు యేసుక్రీస్తును విశ్వసించారు.

అప్పుడు, వారిని ఇంటిలో జరిగే సంఘాలకి చేర్చేవాడు. పరిశుద్ధాత్మకు లోబడి, ప్రార్థనకు అంకితమవ్వాలని, లేఖనాల బోధనను అనుసరించాలని వారికి బోధించి వారిని విశ్వాసంలో శిష్యత్వం చేసేవాడు.

తరువాత, శిక్షణను, బాధ్యతలను ఇవ్వడానికి నాయకులను జాగ్రత్తగా ఎంపిక చేసి, సంఘాన్ని బలపరచుటకు వారిని దేవునికి అప్పగించేవాడు. అప్పుడు అతను ఆ సంఘాన్ని విడిచి ముందుకు వెళ్ళేవాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

తర్వాత, పౌలు వారి కోసం ప్రార్థించడం ద్వారా, వారికి పత్రికలు రాయడం ద్వారా, మళ్లీ సందర్శించడం ద్వారా వారితో సంబంధాన్ని కొనసాగించాడు. ఈ సంభాషణల ద్వారా వారికి బోధించి, క్రమపరచి, ప్రోత్సహించి వారిని బలపరిచేవాడు.

ఆపై, సంఘంలోని వారు కూడా అదే చేసారు - వారు సంఘంలో నాయకులను ఎంపిక చేసి, శిక్షణనిచ్చి, నియమించి, వారిని పరిచర్యకు బయటకు పంపారు.

మూడవ అంశం – పౌలు మొదటి మరియు రెండవ సువార్త ప్రయాణం: అపొస్తలకార్యములు 13-14

గమనిక: పౌలు జీవితంలోని సంఘటనల కాలక్రమం, ఎప్పుడు రాశాడు అనే వాటిపై ఇప్పటికీ పండితుల మధ్య వివాదాస్పదంగా ఉన్నాయి. మీరు వీటితో వైవిధ్యాన్ని కనుగొనవచ్చు.

**మ్యాప్‌లో ట్రేస్ చేయండి:** చుక్కల రేఖ పౌలు ముందుకు వెళ్ళేది మరియు వెలిసిపోయిన గీత ఆయన తిరిగి వస్తున్నట్లు సూచించేది.

**స్లయిడ్ (లు):** (పట్టణాల పేర్లను వింటున్నపుడు వాటిని తెలుసుకొని ముందుకు వెళ్ళండి. మనము ప్రతి స్టాప్‌ను తెలియపరచక పోవచ్చు, కాని మెజారిటీని ప్రస్తావిస్తాము.)

పౌలు, బర్నబాలు అంతియొకయ నుండి బయలుదేరారు.

అంతియొకయ, సలమీ,పాపి, పెర్గే, పిసిడియ (పా-సి-డెన్) అంతియొకయ, ఈకొనియ, లుస్త్ర , దెర్బే , ఆపై తిరిగి - లుస్త్ర, ఈకొనియ, పిసిడియ, అంతియొకయ, సలమీ, అంతియొకయ

(ఇక్కడ మీరు మీ స్వంత ఉదాహరణను ఉపయోగించవచ్చు):
ఇది మనం కొన్నిసార్లు ఎలా ప్రయాణిస్తామో ఆలోచించేలా చేసింది. అట్లాంటా, జార్జియా మరియు నార్త్ కరోలినాలోని ఆషెవిల్లేలో మాకు బంధువులు వున్నారు. మేము వారిని చూడటానికి వెళ్ళినప్పుడు, మొదటగా అట్లాంటాలో ఆగి అక్కడ కొంత సమయం వారితో గడుపి, ఆషెవిల్లేకు వెళ్లి అక్కడ బంధువులతో సమయం వుండి. తిరిగి ఇంటికి వచ్చేటప్పుడు, మరోసారి చూసేందుకు పిల్లలు అట్లాంటాలో ఆగుదాము అంటారు. మాకు వారిని ప్రేమిస్తున్నామని ఒకరినొకరు ప్రోత్సహించుకోవడానికి వారికి మరో అవకాశం.

పౌలు రాసిన పత్రికలు రోమ పత్రిక నుండి ఫిలేమోనువరకు వ్రాసిన పత్రికలు (Fi-LEE-mon) పొడవైన వాటి నుండి చిన్నవి వరకు బైబిల్‌లో అమర్చబడ్డాయి - అయితే మనం, అవి చారిత్రాత్మకంగా అతని జీవితానికి మరియు పరిచర్యకు ఎలా సరిపోతాయో చూద్దాం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

**స్లయిడ్:** మొదటి పర్యటన తర్వాత, పౌలు గలతీయులకు పత్రిక రాశాడు. (పార్టిసిపెంట్ పుస్తకంలో పౌలు మొదటి సువార్త ప్రయాణం, మ్యాప్‌లో ఈ ఖాళీ ఉంది.) చిట్కా: పౌలు మొదటి సువార్త ప్రయాణం తర్వాత ఒకే పత్రిక రాశాడు.)

రెండవ సువార్త ప్రయాణం: అపోస్తులకార్యాలు 15-17

**స్లయిడ్ (లు):** (పట్టణాల పేర్లను వింటున్నపుడు వాటిని తెలుసుకొని ముందుకు వెళ్ళండి)

పౌలు, సీలలు యెరూషలేము నుండి అంతియోకకు వెళ్ళి అక్కడ నుండి మొదటి పరిచర్య పర్యటన ప్రజలను కలవడానికి బయలుదేరారు. ఆయన ఆలోచన మారి గ్రీస్‌కు (కొరింతు ప్రాంతం) చేరుకొన్నారు.

పౌలు ప్రయాణించినవి: యెరూషలేము, అంతియోకయ, దెర్బే, లుస్త్ర, ఈకొనియ, పిసిదియ, అంతియోకయ, త్రోయ, ఫిలిప్పీ, థెస్సలొనిక, ఏథెన్సు, కొరింథు, ఎఫెసు మరియు యెరూషలేము.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – అనుకరించుట

1 కొరింథీయులకు 11:1 – నేను క్రీస్తును పోలి నడుచుకొనుచున్న ప్రకారము మీరును నన్ను పోలి నడుచుకొనుడని ప్రోత్సహించెను.

**స్లయిడ్:** 2వ సువార్త ప్రయాణంలో పౌలు 1 మరియు 2 థెస్సలొనీకయులకు వ్రాసాడు. చిట్కా: ఈ రెండవ ప్రయాణంలో, రెండే పత్రికలు రాశాడు.

నాల్గవ అంశం- పౌలు మూడవ ప్రయాణం మరియు చెరసాల జీవితం (కొన్నిసార్లు 4వ ప్రయాణంగా సూచిస్తారు)

మూడవ పరిచర్య ప్రయాణం: అపోస్తులకార్యాలు 18-21

**స్లయిడ్ (లు):** (పట్టణాల పేర్లను వింటున్నపుడు వాటిని తెలుసుకొని ముందుకు వెళ్ళండి) పౌలు తన ప్రాథమిక పరిచర్య భాగస్వామి అయిన తిమోతితో కలిసి ఆసియాకు వెళ్లాడు.

ఆయన అంతియోకయ, దెర్బే, లుస్త్ర, ఈకొనియ, పిసిదియ, అంతియోకయ, ఎఫెసు, త్రోయ, ఫిలిప్పీ , థెస్సలొనిక, ఏథెన్సు, కొరింథు, థెస్సలొనిక, ఫిలిప్పీ, త్రోయ మరియు యెరూషలేముకు వెళ్ళాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

స్లయిడ్: తన మూడవ పరిచర్య ప్రయాణంలో 1 కొరింథియులకు, 2 కొరింథియులకు మరియు రోమీయులకు రాసిన పత్రిక వ్రాసెను. (ఈ ఖాళీ పార్టిసిపెంట్ పుస్తకంలో పౌలు మూడవ పరిచర్య ప్రయాణంపు మ్యాప్‌లో ఉంది.) చిట్కా: మూడవ ప్రయాణంలో మూడే లేఖలు రాశాడు.

మూడవ ప్రయాణం ముగించుకొని తిరిగి వచ్చిన తర్వాత, అతనిపై తప్పుడు ఆరోపణల మోపడం వలన అరెస్టు చేయబడి, జైలు శిక్ష క్రమమును చూస్తాం, అపోస్తులకార్యాలు 22-28.

అతను అరెస్టు చేయబడిన తరువాత, ఆయన రోమ పౌరుడు గనుక రోమ కైసరుకు విజ్ఞప్తి చేశాడు.

స్లయిడ్: (పట్టణాల పేర్లను వింటున్నపుడు వాటిని తెలుసుకొని ముందుకు వెళ్ళండి)
పౌలు యెరుషలేములో ప్రారంభమై, దారిలో కొన్ని ప్రదేశాలలో ఆగి, చివరకు రోమ చేరుకొన్నాడు. అక్కడ అతను రెండు సంవత్సరాలు గృహనిర్బంధంలో గడిపాడు.

స్లయిడ్: ఈ సమయంలో, అతను నాలుగు పత్రికలు రాశాడు: ఎఫెసియులకు, కొలొస్సియులకు, ఫిలేమోనుకు మరియు ఫిలిప్పీయులకు. (పార్టిసిపెంట్ పుస్తకంలో పౌలు నాల్గవ ప్రయాణం మ్యాప్‌లో ఈ ఖాళీ ఉంది.)
పౌలు గృహ నిర్బంధంమై రోమలో ఉండగా అపొస్తలుల కార్యములు ముగుస్తుంది. కానీ అతని పత్రికల మిగిలిన జీవితం ఒకదానితో ఒకటి కలపవచ్చు. చాలా మంది పండితులు పౌలు రోమ గృహనిర్బంధం నుండి విడుదలయి, పరిచారకునిగా కొనసాగాడని నమ్ముతారు.

స్లయిడ్: గృహ నిర్బంధం నుండి విడుదలైన తర్వాత, 1 తిమోతి మరియు తీతుకు పత్రికలు రాశాడు. (పార్టిసిపెంట్ పుస్తకంలో పౌలు నాల్గవ ప్రయాణం యొక్క మ్యాప్‌లో ఈ ఖాళీ ఉంది.) పౌలు మళ్లీ అరెస్టు చేయబడి రోమలో అనేకమైన కఠినమైన జైలు శిక్షలను ఎదుర్కొన్నాడు.

స్లయిడ్: ఈ జైలు జీవితంలో పౌలు తన చివరి పత్రిక రాశాడు: 2 తిమోతి.

ఆయన మరణానికి ముందు తన వ్యక్తిగత శిష్యులకు రాసిన చివరి మూడు పత్రికలను గమనించండి.

పౌలు ఎలా మరణించాడో బైబిల్లో లేనప్పటికి, నీరో పరిపాలన క్రింద రోమ పట్టణంలో శిరచ్ఛేదం చేయబడెనని అనేక మంది క్రైస్తవులు నమ్ముతారు.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – హింసించబడుట

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## సువార్త విస్తరించుట

మత్తయి 24:9 - "అప్పుడు జనులు మిమ్మును శ్రమల పాలుచేసి చంపెదరు; మీరు నా నామము నిమిత్తము సకల జనములచేత ద్వేషింపబడుదురు."

ఈ బాగమును అపొస్తలుల కార్యములు 1:8తో ముగిద్దాం. యెరూషలేము, యూదయ మరియు సమరియ ప్రాంతాలకు సువార్తను తీసుకెళ్లడంలో పేతురు ప్రధాన నాయకుడు. పౌలు దేవుని వాక్యాన్ని తనకు తెలిసిన భూదిగంతములకు తీసుకెళ్లడంలో ప్రధాన నాయకుడు. సంఘాలు స్థాపించబడిన తర్వాత, యేసు సువార్తను వ్యాప్తిని కొనసాగించడం ఈ సంఘాలలోని వ్యక్తుల బాధ్యత.

దీనితో సువార్త వ్యాప్తి అనే యుగం ముగిసింది. జ్ఞాపకం చేసికోవాల్సిన  ముఖ్య వాక్యం: సంఘం ఏర్పడి భూదిగంత ప్రజలను శిష్యులను చేయాలనే యేసు ప్రభుని ఆజ్ఞ నెరవేర్చుట ప్రారంభమైనది.

నాలుగు కీలక అంశాలు:

1. పౌలు జీవితం/మార్పు
2. పౌలు పరిచర్య
3. పౌలు మొదటి/రెండవ పరిచర్య ప్రయాణం
4. పౌలు మూడవ పరిచర్య ప్రయాణం మరియు జైలు శిక్ష

### తిరిగి చెప్పునది

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

### ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలకు సంబంధించి స్క్రిప్టు

**స్వాగతం/ప్రార్థన:**

ప్రార్థించండి

**స్లయిడ్:** ఇప్పుడు మరియు రాబోవునవి

**స్లయిడ్:** ముఖ్య వాక్యం: వాగ్దానం చేసినట్లుగా, యేసు ప్రభువు అర్హుడైన జయించే రాజుగా తిరిగి వాబోవుచున్నడు.

నాలుగు కీలక అంశాలు:

1. దేవుని కృప
2. మన పరిచర్య
3. ఓర్పు
4. రెండవ రాకడ రాజు కొరకు ఎదురుచూచుట

ఈ యుగంలోని మొదటి మూడు కీలక అంశాలలో, మనము లేఖన కథాంశం కాక, "ఇప్పుడు" అనే టైటల్ బాగంపై మూడు చిన్న పాఠాలను ప్రస్తావిస్తాము. ఇది మన జీవితకాలంలో దేవుని కథాంశం మొత్తంలో మనం అనుభవించే లేదా మనకు దోహదపడే విషయాలను సూచిస్తుంది. నాల్గవ కీలక అంశంలో, "రాబోయే" అనే టైటల్ భాగాన్ని ప్రస్తావిస్తాము. ఇక లేఖన కథాంశాన్ని మరియు యేసు తిరిగి రావడాన్ని తెలుసుకుందాం.

మొదటి అంశం - దేవుని కృప: ఎఫెసీయులు 2:4-10

దేవుని కృప అంటే యోగ్యత లేని, అనర్హమైన వారిపై చూపించే దయ లేదా ఆశీర్వాదం.

ఈ అద్భుతమైన కృపను మొదటిగా ఏదేను వనంలోనే చూస్తాము. ఆదాము, అవ్వలు స్వయం సమృద్ధిగా ఉండాలనే కోరిక గలవారై దేవునికి అవిధేయులై, పాపాన్ని లోకంలోనికి తెచ్చారు. పాపం యొక్క పర్యవసానమే ఆధ్యాత్మిక మరణం మరియు భౌతికమైన మరణం. ఈ పాపం దేవుని నుండి మనిషికి మధ్య ఉన్న సంబంధాన్ని వేరు చేయడానికి కారణమైయింది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ఇది దేవునికి దుఃఖం కలిగించింది ఎందుకంటే మానవాళిని ప్రేమించి తన ప్రజలతో నివసించాలని కోరుకున్నాడు. ఇది ఒక విషాద సమయం. ఇంకా ఆదాము, అవ్వలు జంతు చర్మాన్ని ధరించి తోటను విడిచిపెట్టినప్పుడు, వారి పాపాన్ని తాత్కాలికంగా కప్పడానికి ఒక అమాయక జంతువు యొక్క రక్తం చిందినట్లుగా, పాపాన్ని శాశ్వతంగా కడగడానికి రాబోయే విమోచకునిపై నిరీక్షణను తెలియచేస్తుంది అని మనకు తెలుసు.

పాపపు పర్యవసానాలు మిగిలి ఉన్నాయి. ఆదాము, అవ్వల యొక్క వారసులందరు మరియు వారి తర్వాత పుట్టిన ప్రతి వ్యక్తి, ఆదాము సంతానం నుండి ఈ పాప స్వభావాన్ని వారసత్వంగా పొందారు. కాబట్టి పరిశుద్ధుడైన దేవుని నుండి వేరు చేయబడ్డారు.

అయినప్పటికి, పాపం యొక్క తప్పును ఆకరికి సరిదిద్దే రాబోయే విమోచకుడి కోసం నిరీక్షణ ఉంది.

ఈ విమోచకుడు ఒక ప్రత్యేకమైన వ్యక్తి అయి ఉండాలి. అతను ఇలా ఉండాలి:

1. పాపం లేని (కళంకము లేని గొర్రెపిల్ల)
2. మన పాపానికి బదులుగా అతని పరిపూర్ణతను మనకు ఇవ్వడానికి ఇష్టపడాలి
3. మన అర్హమైన శిక్షను పొందటానికి సిద్ధంగా ఉండాలి

చరిత్రలో మనం ఎక్కడ నిలబడినప్పటికి, ఈ విమోచకుడు యేసుక్రీస్తు అని మనకు తెలుసు.

ఎఫెసీయులు 2:8-9 "మీరు విశ్వాసము ద్వారా కృప చేతనే (అనవసరమైన అనుగ్రహం, ఆశీర్వాదం) రక్షింపబడియున్నారు; ఇది మీవలన కలిగినది కాదు (దీన్ని మీరు చేయలేరు), దేవుని వరమే. అది క్రియల వలన కలిగినది కాదు గనుక ఎవడును అతిశయపడ వీలులేదు" (నైతికంగా లేదా మంచి వ్యక్తిగా).

దేవుని సన్నిధిలోకి ప్రవేశించడానికి ఒక మంచి, నైతిక వ్యక్తిగా ఉండటమే ప్రమాణం అని చాలామంది నమ్ముతారు; లేదా, మీ చెడు విషయాలను అధిగమించడానికి తగినంత మంచి పనులు చేయడమే ప్రమాణం అని చాలామంది అనుకొంటున్నారు. నిజమే, మంచి పనులు క్రైస్తవ జీవితంలో ముఖ్యమైన భాగం. అయితే మీరు దేవుని కృప ద్వారా రక్షించబడిన తర్వాత, మంచి పనులు ఆయన పట్ల ప్రేమ మరియు కృతజ్ఞత యొక్క సహజ ప్రవాహమై యుండాలి. కానీ - పనులు దేవునితో సమాదన పడటానికి ప్రమాణాలు కావు.

ఈ క్రింది వచనం బైబిల్‌లోని అత్యంత గంభీరమైన లేఖనాలలో ఒకటి అని నా అభిప్రాయం:

మత్తయి 7:21-23: ''ప్రభువా, ప్రభువా, అని నన్ను పిలుచు ప్రతివాడును పరలోక రాజ్యములో ప్రవేశింపడుగాని పరలోకమందున్న నా తండ్రి చిత్తప్రకారము చేయువాడే ప్రవేశించును. ఆ దినమందు అనేకులు నన్ను చూచి 'ప్రభువా, ప్రభువా, మేము నీ నామమున

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ప్రవచింపలేదా? నీ నామమున దయ్యములను వెళ్ళగొట్టలేదా? నీ నామమున అనేకమైన అద్భుతములు  చేయలేదా?  అని చెప్పుదురు. అప్పుడు నేను మిమ్మును ఎన్నడును ఎరుగను…'''

పనులు ప్రమాణాలు కాకపోతే, మరి ప్రమాణం ఏమిటి?

యోహాను 3:16:  ''దేవుడు లోకమును ఎంతో ప్రేమించెను. కాగా ఆయన తన అద్వితీయకుమారునిగా పుట్టిన వానియందు విశ్వాసముంచు ప్రతివాడును నశింపక నిత్యజీవము పొందునట్లు ఆయనను అనుగ్రహించెను.''

మీరు ఎంత కష్టపడి ప్రయత్నించిన ఈ గందరగోళం నుండి బయటపడటానికి మీకు ఎలాంటి మార్గం లేదు. దేవున్ని చేరుకోడానికి ఒకే ఒక మార్గం అది యేసు ప్రభువు మాత్రమే అని, ఆయన వాక్యమే సత్యమని, నిత్యజీవితం ఆయనలో మాత్రమే ఉందని వినయంతో విశ్వాసించాలి.

ఆయన నిత్య జీవితం పొందడానికి ప్రమాణం ఏమిటంటే, నేను పాపి అని, నా పాప పర్యవసానం దేవుని నుండి శాశ్వతమైన యడబాటు అని విశ్వసముంచాలి.

రోమా 10:9 తెలియచేస్తుంది, ''అదేమనగా యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలోనుండి ఆయనను లేపెనని నీ హృదయ మందు విశ్వసించినయెడల, నీవు రక్షింపబడుదువు.''

**ఈ విధంగా దేవుడు మన మధ్య తన ప్రేమను చూపించాడు: మన పాపాలకు ప్రాయశ్చిత్త బలిగా... మనము ఆయన ద్వారా జీవించు నట్లు, దేవుడు తన అద్వితీయ కుమారుని లోకములోనికి పంపెను. 1యోహాను 4:9-10.**

సువార్త కనెక్షన్: ముఖ్య పదబంధం - మార్గం

యోహాను 14:6 – యేసు ప్రభువే పాత నిబంధనలోని బలులన్నిటి నెరవేర్పు. ''నేనే మార్గమును, సత్యమును, జీవమును, నా ద్వారా తప్ప ఎవడును తండ్రియొద్దకు రాడు" అని యేసు స్వయంగా చెప్పాడు.

మీరు ఆయన కృపను పొందిన తర్వాత, యోహాను 5:24 ఇలా చెబుతోంది, ''నా మాట విని నన్ను పంపినవాని యందు విశ్వాసముంచువాడు నిత్య జీవము గలవాడు; వాడు తీర్పులోనికి రాక మరణములో నుండి జీవములోనికి దాటియున్నాడని మీతో నిశ్చ యముగా చెప్పుచున్నాను.''

ఇది దేవుని అద్భుతమైన కృప యొక్క చిత్రం. విశ్వసించే వరాన్ని ఇచ్చేది కూడా ఆయనే. రోజురోజుకు ఆయన కృప మిమ్మల్ని శక్తివంతులను చేయుచు, బలపరచూచు ఉండగా మీరు దేవునితో వ్యక్తిగత మరియు సన్నిహిత సంబంధాన్ని కలిగి ఉండగలరు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

తన ప్రజలను రక్షించడానికి యేసు ప్రభువు మాత్రమే మార్గం మరియు మనం ఆయనను స్వచ్ఛందంగా అంగీకరించవచ్చు. అయితే మనం భౌతికంగా మరణించిన లేదా యేసు తిరిగి వచ్చిన - ఏ రోజు లేదా గడియా ఇవి జరుగునో మనకు తెలియదు – అయితే మనకు ఇచ్చిన సమయం అయిపోతుంది. ఆయన చాలా ఓపికతో మనలను ప్రేమిస్తున్నాడు.

రెండవ అంశం- మన పరిచర్య: మత్తయి 28:18-20

దేవుడు ఒక ఉద్దేశం కొరకు కృపతో రక్షించుకొన్నాడు. దేవుని బిడ్డగా ఉండే ధన్యతతో పాటు క్రీస్తు గురించి ఇతరులతో చెప్పడం మన బాధ్యత.

యేసు హృదయం సువార్త లోకమంత ప్రకటించబడాలని.

దీన్ని ఎలా ఉత్తమంగా చెయ్యాలో నిర్ణయించడానికి అధికారం అంత ఆయనకు ఇవ్వబడింది.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - అధికారం

దానియేలు 7: 13-14 – మనుష్యకుమారునిగా యేసు ప్రభువు సమస్త అధికారాలను కలిగి ఉన్నాడు.

సువార్త ద్వారా లోకమంతటిని చేరుకోవడానికి చేసిన ఆయన ప్రణాళిక మనకు ఆశ్చర్యం కలిగిస్తుంది - యేసు తన జీవితాన్ని 12 మందితో గడిపి, వారితో తన సత్యాన్ని పంచుకొని పరిచర్య ప్రారంభించి, ఆ తర్వాత అదే పని చేయమని వారికి కూడా ఆజ్ఞాపించాడు. ఇప్పుడు, అనగా 2,000 సంవత్సరాల తరువాత, ఆయన పరిచర్య మన ద్వారా లోకమంతటికి ప్రకటించబడుతూవుంది.

మత్తయి 28:18-20లో యేసు ప్రభువు, "పరలోకమందును భూమిమీదను నాకు సర్వాధి కారము ఇయ్యబడియున్నది. కాబట్టి మీరు వెళ్లి, సమస్త జనులను శిష్యులనుగా చేయుడి; తండ్రియొక్కయు కుమారునియొక్కయు పరిశుద్ధాత్మ యొక్కయు నామములోనికి వారికి బాప్తిస్మమిచ్చుచు, నేను మీకు ఏ యే సంగతులను ఆజ్ఞాపించితినో వాటినన్నిటిని గైకొనవలెనని వారికి బోధించుడి. ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను."
నాలుగు పదాలు: వెళ్ళండి, శిష్యులుగా చేయండి, బాప్తిస్మమియండి మరియు బోధించుడి.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ఈ నాలుగు పదాలలో ఒకటి క్రియ, అది ఆజ్ఞారూపకం – చేయుడి – చుట్టూ గుండ్రంగా సర్కల్ గీయండి. మనం ఏమి చేయాలి? శిష్యులను చేయాలి!

శిష్యుడు అంటే ఏమిటి? నేర్చుకునే యేసు అనుచరుడు, ఆయన వలె ఉండుటను నేర్చుకునే వ్యక్తి. శిష్యుడు అంటే యేసుక్రీస్తును ఆరాధించేవాడు, సేవ చేసేవాడు మరియు సాక్ష్యమిచ్చేవాడు. కాబట్టి, శిష్యులను చేయడమే ఈ వచనంలోని ఆజ్ఞ.

మిగిలిన మూడు పదాలు పదబంధ క్రియలు (పార్టిసిపల్స్): మీరు వెళ్ళేటప్పుడు - శిష్యులను ఎలా తయారు చేస్తారు? మీరు రోజును గడుపుతున్నప్పుడు, మీరు పనికో, పాఠశాలకో, క్రీడలకో, దుకాణానికో, లేదా మీ పొరుగువారి ఇంటికి వెళ్లినప్పుడు. మీ చుట్టూ ఉన్న వ్యక్తులతో సువార్త చెప్పడానికి అవకాశాల కోసం ప్రయత్నించాలి.

బాప్తీస్మం: ఇది సువార్తీకుల యొక్క గొప్ప ఆజ్ఞ. యేసు గురించి ప్రజలకు చెప్పి, వారిని విశ్వాసుల కుటుంబంలోకి ఆహ్వానించి, వారికి మన దేవుణ్ణి మరియు ఆయన బిడ్డలను ఇవ్వండి.

చివరగా, యేసు ప్రభువు గురించి వారందరికీ బోధించండి. తరగతి గదిలో, బోజన బల్ల వద్ద, లేదా మీ పిల్లలతో నడిచేటప్పుడు, సాధారణ అందరు కూర్చున్నప్పుడు, యేసు ప్రభువు గురించి బోధించే అవకాశాల కోసం ఎల్లప్పుడూ వెతుకుతూ ఉండండి. మీ పిల్లలు మీ ప్రాథమిక శిష్యులు! యేసు ప్రభువు యొక్క కృపాను మరియు ఆయన మాధుర్యాన్ని ఒకరికొకరు బోధించడానికి మార్గాలను చూడండి.

యేసు ప్రభువుని గొప్ప ఆజ్ఞ ముగింపులో, ఆయన తన శిష్యులతో ఇలా చెప్పాడు, ‘‘ఇదిగో నేను యుగసమాప్తి వరకు సదాకాలము మీతో కూడ ఉన్నానని వారితో చెప్పెను.’’ (మత్తయి 28:20) సువార్తను ప్రకటించుటకు మన శక్తి ఏమిటంటే దేవుడు మనతో ఉన్నాడు , మనం ఒంటరిమి కాము. ఆయన సంపూర్ణమైన సన్నిధి మరియు శక్తి మనకు దొరుకుతున్నాయి.

ముగింపు:  తరతరాలుగా, విశ్వాసులు ఈ గొప్ప ఆజ్ఞాకు విధేయులై యేసుక్రీస్తు సువార్తను ప్రకటించుచూనేయున్నారు. అందుకే నీవు, నేను యేసు ప్రభువుని కలిగియున్నము! ఎవరో మనకు చెప్పారు - కానీ అది మనతో ఆగదు. మన ‘‘యెరుషలేము’’ నుండి ప్రారంభించి - మన ఇల్లు, పరిసర ప్రాంతాలు, పట్టణాలు, యూదయ, సమరయలో ఉన్నవారు మరియు భూదిగంతముల వరకు శుభవార్త ప్రకటించుట కొనసాగించమని యేసు మనకు ఆజ్ఞాపించాడు. ఇది మీకు ఎక్కువ అనిపిస్తే, ‘‘భూదిగంతముల వరకు’’ అనేది ప్రతి వ్యక్తికి భిన్నంగా ఉంటుంది; భౌతికంగా వెళ్లడం ద్వారా, ప్రార్థించడం ద్వారా, ఆర్థికంగా సహాయం చేయడం ద్వారా ఇంకా అనేక ఇతర మార్గాల ద్వారా చేరుకోగలమ్. సృజనాత్మకంగా ఉండటానికి సంకోచించకండి! దేవుడు తన తన పరిచర్య చేయడాయికి మనకు కావలసినంత సహాయం చేస్తాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

మూడవ అంశం – ఓర్పు: యాకోబు 1

మనము కృప ద్వారా రక్షింపబడ్డాము మరియు యేసు ప్రభువు మనకు ఒక పరిచర్య, ఈ జీవితానికి ఒక ఉద్దేశ్యాన్ని ఇచ్చాడు, అది గొప్ప వార్త ప్రకటించుట! కానీ, ఈ పాడైన లోకంలో మనం కష్టాలు, శ్రమలు, అడ్డంకులను ఎదుర్కొవాలని మనం గుర్తుంచుకోండి.

యోహాను 16:33లో యేసు ఈ విషయాన్ని మనకు స్పష్టంగా చెప్పాడు. ''లోకములో మీకు శ్రమ కలుగును; అయినను ధైర్యము తెచ్చుకొనుడి, నేను లోకమును జయించి యున్నాననెను.''

విశ్వాసులకు కూడా జీవితం కష్టంగానే ఉంటుంది.

జీవిత పరీక్షలను లోకం చూసే విధంగా మనం చూడకూడదని యాకోబు చెప్పాడు.

చాలా మంది కష్ట సమయాలను తాత్కాలిక దృష్టితో చూస్తారు. ఇక్కడ, ఇప్పుడు అనేవి ప్రధాన దృష్టి అయితే మన మనస్సు మన అనుభవంపై కేంద్రీకరిస్తుంది.

అయితే దేవుడు కష్టాలను వేరే కోణంలో చూస్తాడు.

మన తాత్కాలిక సౌకర్యాల పట్ల ఆయనకున్న ఆసక్తి కంటే మన శాశ్వతమైన లక్షణాన్ని పెంచుకోవడంలో ఆయన ఎక్కువ ఆసక్తి కలిగియున్నాడు. కాబట్టి, దేవుడు మన లక్షణాన్ని వృద్ధి చేయడానికి పరీక్షలను ఉపయోగిస్తాడు.

''నా సహోదరులారా, మీ విశ్వాసమునకు కలుగు పరీక్ష ఓర్పును పుట్టించునని యెరిగి, మీరు నానా విధములైన శోధనలలో పడునప్పుడు, అది మహానందమని యెంచుకొనుడి. మీరు సంపూర్ణులును, అనూ నాంగులును, ఏ విషయములోనైనను కొదువలేనివారునై యుండునట్లు ఓర్పు తన క్రియను కొనసాగింపనీయుడి. మీకు జ్ఞానము కొదువగా ఉంటే వాడు విశ్వాసంతో దేవుని అడుగితే, అప్పుడది అతనికి దయచేయునని,'' యాకోబు 1:2-6లో తెలియచేయబడింది.

మనలో ఓర్పు, జ్ఞానం మరియు విశ్వాసాన్ని కలుగచేయడానికి, దేవుడు మన జీవితంలో పోరాటాలను అనుమతిస్తాడు. ఇవి నిత్య లక్షణాలు.

భూమిపై ఈ జీవితం చాలా చిన్నది, కాబట్టి ఈ భూసంబంధమైన జీవితాన్ని ఆయన కోసం, ఆయన మహిమ కోసం జీవించాలని దేవుడు కోరుకుంటున్నాడు. మనం ప్రతిరోజు నిత్య లక్షణాలలో వృద్ధి చెందుతూనే ఉండాలి.

ఈ రోజు మనం చేసేది నిత్యత్వానికి సంభందించి ఉంటుందని విశ్వసించే ఈ దృక్పధాన్ని నిత్యత్వ దృష్టి అంటారు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

సువార్త కనెక్షన్: ముఖ్య పదం – పోల్చలేనిది

1 పేతురు 2:21 - యేసు ఇలా జీవించాడు: అతని మరణం మరియు పునరుత్థానం తాత్కాలిక బాధలను నిత్యత్వంతో పోల్చలేదు.

మనము కూడా అలాగే బాధపడుతున్నాము; కానీ, దేవుడు మన కష్టాలు కూడా మన మంచి కోసంమే అనుమతిస్తున్నాడని నిరీక్షణతో అనుభవిస్తున్నాము.

ఇప్పుడు మన ప్రపంచంలో జరుగుతున్న సంఘటనలను చూడండి. చాలా మంది క్రైస్తవులు యేసు నందు వున్న విశ్వాసాన్ని బట్టి హింసించబడి, చంపబడుతున్నారు. పేతురు ఈనాటికీ మనల్ని ప్రోత్సహిస్తున్నాడు: ''మీరొకవేళ నీతినిమిత్తము శ్రమ పడినను మీరు ధన్యులు'' 1 పేతురు 3:13. కష్టాలు వచ్చినా ఓర్పుతో నమ్మకంగా ఉండేందుకు పిలువబడ్డాము - మనకు జీవ కిరీటం అనుగ్రహించబడును. (మీరు ఇక్కడ మీ స్వంత ఉదాహరణను ఉపయోగించవచ్చు) ఎంత వేల చేలించాల్సి వచ్చిన, మా కుటుంబంలో యేసుకు ప్రాతినిధ్యం వహించడాన్ని గౌరవంగా భావిస్తున్నాము. ''ప్రతిరోజూ మీ కోసం జీవిస్తాము, అవసరమైతే మీ కోసం చనిపోవడానికి సిద్ధంగా ఉంటామని,'' మేము తరచుగా మా ఇంట్లో ప్రార్థిస్తాము.

నాల్గవ అంశం - రాజు రాక కోసం ఎదురుచూడండి: ప్రకటన 20:1-6, 22:12-17

మనము దేవుని కృపాను, మన పరిచర్య గురించి మరియు ఓర్పు కలిగియుండటం కోసం పిలువపడ్డామని మాట్లాడుకున్నము. ఇప్పుడు మనం లేఖన కథాంశానికి తిరిగి వద్దాము.

ఈ కథ, బైబిలులోని ఆ కధాశం ఎల్లప్పుడూ ఇంకా ఎప్పటికీ అన్నీ విషయాలు యేసు ప్రభుని గురించి తెలియచేస్తున్నాయి. ప్రారంభంలో, అబ్రాహాముతో వాగ్దానం చేయబడిన సంతానం (యేసు) దేవునితో కోల్పోయిన సంబంధాన్ని సమాధాన పరచడానికి మనవునికి మార్గాన్ని వేశాడు. ఈ కథ, బైబిలులోని ఆ కధాశం ఎల్లప్పుడూ ఇంకా ఎప్పటికీ అన్నీ విషయాలు యేసు ప్రభుని గురించి తెలియచేస్తున్నాయి.

మన రక్షకుని రాకతో కొత్త నిబంధన ప్రారంభమౌతుంది, ఇది యేసు భూమిపైకి వచ్చిన మొదటి రాకడ. ఇప్పుడు మనం ఆయన భూమికి వచ్చే, రెండవ రాకడ కోసం ఎదురు చూస్తున్నాము. బైబిలులోని ఆకరి పుస్తకం మరియు కొత్త నిబంధనలోని ఏకైక ప్రవచనాత్మక పుస్తకం అయిన ప్రకటన గ్రంధంలో ఈ భవిష్యత్ సంఘటన గురించి మనం చదువుతాము.

ఆ సమయంలో పత్మోసు ద్వీపంలో ప్రవాసంలో ఉన్న అపొస్తలుడైన యోహాను చేత ప్రకటన గ్రంథం వ్రాయబడింది.

ప్రకటన గ్రంథం అనేది యేసుక్రీస్తు యొక్క మరింత ప్రత్యేక్షత. ప్రకటన గ్రంథంలో కొంచెం ప్రతీకవాదం (చిహ్నాలు) మరియు దీనిని ఎలా అన్వయించాలనే దానిపై చాలా చర్చ ఉంది.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ఈ రోజు, యేసు భూమిపైకి రాబోయే రెండవ రాకడ గురించి తెలియచేసే ప్రకటన గ్రంథంలోని ప్రవచనాలను ప్రత్యేకంగా చూడబోతున్నాం. అంతేకాక, ఇది యేసు శిశువుగా భూమిపైకి వచ్చిన మొదటి రాకతో ఎలా పోల్చబడుతుందో చూడబోతున్నాం.

యేసు ప్రభువు మొదటి రాకడ గురించి మరియు రెండవ రాకడ గురించి చెప్పబడిన వాటిలో విభిన్నమైన మరియు ముఖ్యమైన తేడాలు ఉన్నాయి.

యేసు మొదటి రాకడ అనేది చారిత్రక వాస్తవం మరియు ఇది ఇప్పటికే జరిగింది. యేసు రెండవ రాకడ ప్రవచనానికి సంబంధించినది మరియు ఇంకా జరగవలసి ఉంది.

మొదటి వారంలో క్రొత్త నిబంధన పఠనం చేసినప్పుడు, యేసు మొదటిసారిగా, ఎటువంటి ఆర్భాటాలు లేకుండా అతి నిరాడంబరమైన పరిస్థితులలో ఒక చిన్న శిశువుగా వచ్చాడని మనం సూచం. ఆయన లోకం దృష్టిని ఆకర్షించలేదు. అయితే, యేసు రెండవసారి వచ్చినప్పుడు, రాజులకు రాజుగా మరియు ప్రభువులకు ప్రభువుగా వస్తాడు. మరియు "ప్రతి నేత్రము ఆయనను చూచును." (ప్రకటన 1:7)

అతని మరణానికి ముందు, అతను గాడిదపై పస్కా పండుగకు యెరుషలేము వెళ్లాడు. ఇది ఆయన వినయాన్ని సూచిస్తుంది.

ఈసారి, ఆయన ఒక యోధుడుగా/విజేతగా - మానవజాతిని తీర్పు తీర్చడానికి తెల్ల గుర్రంపై వస్తాడు.

భూమిపై ఆయన జీవించిన కాలంలో, ప్రభుత్వం మనుషులచే నిర్వహించబడింది. అయితే ఆయన తిరిగి వచ్చినప్పుడు, లోకమంతటిని మరియు ప్రభుత్వమంతటిని ఆయనే పాలిస్తాడు!

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - సింహాసనం

యెషయా 9:6-7 - ... మితిలేకుండ సింహాసనానికి వృద్ధియు క్షేమమును కలుగునట్లు, సర్వకాలము దావీదు సింహాసనమును రాజ్యమును నియమించును, న్యాయమువలనను నీతివలనను రాజ్యమును స్థిరపరచుటకు, అతడు సింహాసనాసీనుడై, రాజ్యపరిపాలన చేయును.

తన మొదటి రాకడలో, యేసు దేవుని గొర్రెపిల్లగా వినయంతో మానవ హృదయానికి శాంతిని కలిగించడానికి, మనలను దేవునితో సమాధానపరచడానికి వచ్చాడు. యేసు రెండవ రాకడలో యూదా గోత్రపు సింహం వలె తిరిగి వస్తాడు. మనుషులచే తిరస్కరించబడిన ఈ యేసు మహా శక్తితో కీర్తితో తిరిగి వస్తాడు. ప్రకటన గ్రంధంలో, భూమ్మీద ప్రజలకు తీర్పు తీర్చి, నిత్య శాంతిని తెచ్చే మన యోధుడైన రాజుగా యేసు తిరిగి రావడం యొక్క అద్భుతమైన చిత్రాన్ని మనం చూస్తాము.

సువార్త కనెక్షన్: ముఖ్య పదం - రాజు

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

1. యెషయా 33:17, 22 - అలంకరింపబడిన రాజును నీవు కన్నులార చూచె దవు ...యెహోవా మన రాజు.

2. యిర్మీయా 23:5 - రాజు పరిపాలిస్తాడు మరియు సమృద్ధి కలుగును...

3. దానియేలు 7:14 - ఆయన ప్రభుత్వము శాశ్వతమైనది అదెన్నటికిని తొలగిపోదు; ఆయన రాజ్యము ఎప్పుడును లయముకాదు.

4. ఫిలిప్పీయులకు 2:9-11 – లోకమంత యేసు ప్రభువును నిజముగా చూసే రోజు రాబోతోంది. అది జరిగినప్పుడు, ప్రతివాని మోకాలును యేసునామమున వంగును, ప్రతివాని నాలుకయు తండ్రియైన దేవుని మహిమార్థమై యేసుక్రీస్తు ప్రభువని ఒప్పుకొనును. ఇది అవిశ్వాసులకు భయంకరమైన రోజు అయితే, దేవుని పిల్లలకు అద్భుతమైన రోజు.

ప్రకటన 19లో, యోహాను తెలియచేసాడు, పరలోకం తెరుచుకోవడం చూశానని, అతని ముందు తెల్లని గుఱ్ఱమొకటి కనబడెను. దానిమీద కూర్చుండియున్నవాడు నమ్మకమైనవాడును సత్యవంతు డును అను నామము గలవాడు. ఆయన నీతినిబట్టి విమర్శ చేయుచు యుద్ధము జరిగించుచున్నాడు. ఆయన నేత్రములు అగ్నిజ్వాల వంటివి, ఆయన శిరస్సుమీద అనేక కిరీటములుండెను. రక్తములో ముంచబడిన వస్త్రము ఆయన ధరించుకొని యుండెను. మరియు దేవుని వాక్యము అను నామము ఆయనకు పెట్టబడియున్నది. (యోహాను 1:1)

పరలోకమందున్న సేనలు శుభ్రమైన తెల్లని నారబట్టలు ధరించుకొని తెల్లని గుఱ్ఱము లెక్కి ఆయనను వెంబడించుచుండిరి. జనములను కొట్టుటకై ఆయన నోటనుండి వాడిగల ఖడ్గము బయలు వెడలు చున్నది. ఆయన యినుపదండముతో వారిని ఏలును; ఆయనే సర్వాధికారియగు దేవుని తీక్షణమైన ఉగ్రత అను మద్యపుతొట్టి త్రొక్కును. రాజులకు రాజును ప్రభువులకు ప్రభువును అను నామము ఆయన వస్త్రముమీదను తొడమీదను వ్రాయబడియున్నది. (ప్రకటన 19:11-16)

ఆయన రెండవ రాకడ సంఘటన, దేవుని రాజ్యం యొక్క అంతిమ సమయానికి నాంది పలకుతుంది – అది మన ఆశ. ఇక మరణం, దుఃఖం, ఏడుపు, బాధ లేని రాజ్యం, ఎందుకంటే పాతవి గతించును. దేవుని నివాసం మనుష్యులతో ఉంది, ఆయన వారితో జీవిస్తాడు. మనం ఆయన ప్రజలమై ఉంటాము మరియు ఆయన మన దేవుడై ఉంటాడు.

ఇక్కడ ఏమి జరుగుతుందో మీరు చూస్తున్నారా?

ఆదియందు దేవుడు భూమ్యాకాశలను సృష్టించాడు మరియు ప్రతిదీ ఎలా ఉండాలో అలా ఉంది. ఆదాము, హవ్వ పాపం చేసినప్పుడు ఆ పరిపూర్ణత ఏదేను వనంలో పోయింది. మరియు దేవుడు తన ప్రజలను ఒకరోజు సంపూర్ణంగా విమోచించడానికి వారిని వెంబడించడం ప్రారంభించాడు.

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ఇప్పుడు మనం ఈ పునరుద్ధరణను చూస్తాము - దేవుడు తన ప్రజలను పునరుద్ధరించే ప్రయత్నాన్ని ప్రారంభించాడు. ఇప్పుడు అది ఫలించడాన్ని మనం చూస్తున్నాము.

అంతిమంగా, నూతన యెరుషలేము, పరలోకం అనేది ఏదేను పునరుద్ధరించబడుట.

స్లయిడ్: బైబిల్ ప్రకటన 22:1-7; 12,14,16-17, 20-21 చదవండి.

జీవవృక్ష ఫలం తినే వారు నిత్య జీవిస్తారు. పాపం కారణంగా, మనము ఏదేను వనం నుండి, జీవవృక్షం నుండి బలవంతంగా గెంటివేయబడితిమి.అయితే ఇప్పుడు, క్రీస్తు యొక్క నీతిని బట్టి, నిత్య జీవితానికి స్వీకరించపడ్డాము. మనము మళ్ళీ జీవవృక్షం తింటాము!

యేసుక్రీస్తు జననం, ఆయన జీవితం తెలిపే పాత నిబంధన ప్రవచనాలు 100% ఖచ్చితత్వంతో నెరవేరాయని మనం చూశాము. అదేవిధంగా, యేసు ప్రభువు రెండవ రాకడను గూర్చిన ప్రవచనం వ్రాయబడినట్లుగానే నెరవేరుతుంది. ఆయన రాజ్యం శాశ్వత రాజ్యాంగ ఉంటుంది.

ఆహా, ఇది ఏ రోజు అవుతుంది! ప్రభువైన యేసూ, రమ్ము, త్వరగా రమ్ము! ఆమెన్, ఆమెన్. (ప్రకటన 22:20)

దీనితో ఇప్పుడు మరియు రాబోయే సంఘటనల యుగం మరియు బైబిలు మొత్తం అవలోకనాన్ని ముగించబడింది! జ్ఞాపకం చేసికోవలసిన, ముఖ్య వాక్యం ఏమిటంటే: వాగ్దానం చేసినట్లుగా, యేసు ప్రభువు అర్హుడైన జయించే రాజుగా తిరిగి వాబోవుచున్నడు.

నాలుగు కీలక అంశాలు:

1. దేవుని కృప
2. మన పరిచర్య
3. ఓర్పు
4. రెండవ రాకడలో రాజు కోసం ఎదురుచూచుట

**తిరిగి చెప్పునది**

మీ సమూహామంత ఇద్దరు లేక ముగ్గురు వ్యక్తులతో చిన్న గ్రూపులుగా విడిపోయి, నేర్చుకున్న విషయాలను ఒకరితో ఒకరు తిరిగి చెప్పమని అడగండి. మీ సమూహంలో ఉన్న వ్యక్తుల సంఖ్యను బట్టి ఈ విభాగం కొరకు

# ఉపాధ్యాయుని స్క్రిప్టు

## ఇప్పుడు మరియు రాబోయే సంఘటనలు

ఎనిమిది నిమిషాలు వెచ్చించండి. ఉపాధ్యాయునిగా మీ సమూహంతో నేరుగా సంభాషించుటకు ఇదే మంచి సమయం.

యేసుతో వ్యక్తిగత సంబంధం వృద్ధి కొరకు ఇతరులతో పంచుకోవడానికి దేవుడు దీనిని వాడుకొనునట్లు **ప్రార్థించండి.**

**హోంవర్కు**: ఇతరులతో పంచుకోండి! మీ స్వంత ఇంటిలో ప్రారంభించి, అక్కడ నుండి మిగిలిన వారికి తీసుకువెళ్ళండి.